Pubilshed from Kadapa

PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com






కడప KADAPA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 83 Issue No :83 | మంగళవారం Tuesday | జనవరి 20, 2026 20 JANUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు

- పోలండ్ విదేశాంగ మంత్రితో భేటీలో జైశంకర్
- ఉగ్రవాద నిర్మలనకు కలసి పనిచేస్తామని పోలండ్ హామీ


**న్యూఢిల్లీ :** ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ భారత్ సమర్థించదని, ప్రపంచ దేశాలను కూడా ఇదే కోరుతోందని విదేశాంగ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన రాడోస్లావ్ సికోర్స్కి బజీలి తో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ దిల్లీలో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చలు జరిపారు.

- మిగతా 2లో..

# మీ సహకారాన్ని అందించండి

## నైపుణ్యం ఉన్న మానవ వనరులను సిద్ధం చేస్తున్నాం

- స్విట్జర్లాండ్ లో భారత రాయబారి మృదుల్ కుమార్ తో భేటీలో సీఎం చంద్రబాబు
- గత ఏడాది సీఎం దావోస్ పర్యటన విజయవంతమైందని వెల్లడించిన భారత రాయబారి వెల్లడి
- జ్యూరిచ్ విమానాశ్రయంలో సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం



**జ్యూరిచ్ స్విట్జర్లాండ్ :** స్విట్జర్లాండ్ లోని ప్రముఖ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేలా సహకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశంలోని భారత రాయబారి మృదుల్ కుమార్ ను కోరారు. పెట్టుబడుల సాధన కోసం ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు నాలుగు రోజుల దావోస్ పర్యటన చేపట్టారు. పర్యటనలో భాగంగా జ్యూరిచ్ చేరుకున్న సీఎం చంద్రబాబును స్విట్జర్లాండ్ లోని భారత రాయబారి మృదుల్ కుమార్ సమావేశమయ్యారు. వీరి భేటీలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ పాల్గొన్నారు.

- మిగతా 2లో..



## గ్రీన్ లాండ్ స్వాధీనంపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

- ఇరవై ఏళ్లుగా చెబుతున్నాం.. ఇప్పుడు టైమొచ్చిందన్న ట్రంప్
- తమ సూచనలను డెన్మార్క్ పెడచెవిన పెట్టిందని విమర్శ
- ఇన్నాళ్లుగా వేచి చూశాం..ఇక తమ నియంత్రణలోకి తీసుకుంటామని వ్యాఖ్య

**బ్రస్సెల్స్ :** గ్రీన్ లాండ్ విషయంలో గడిచిన ఇరవై సంవత్సరాలుగా డెన్మార్క్ ను నాటో హెచ్చరిస్తూనే ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని చెబుతున్నా డెన్మార్క్ పట్టించుకోలేదని ఆరోపించారు. ఇరవై ఏళ్లుగా తాము వేచి చూస్తూనే ఉన్నామని చెబుతూ.. ఇప్పుడు తగిన చర్యలు చేపట్టాల్సిన సమయం వచ్చిందని అన్నారు.గ్రీన్ లాండ్ స్వాధీనం విషయంలో తన వైఖరిని సమర్థించుకుంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు.

2 పేజీలో..



## ఏపీకి రండి.. అన్ని సౌకర్యాలు అందిస్తాం..

- ఏఐ క్రియేటివ్ టెక్ హబ్‌కు అపార అవకాశాలు
- 'ఈరోస్ ఇన్నోవేషన్స్'ను ఏపీకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- 'దావోస్ మ్యాన్'గా సీఎంను కీర్తించిన ఈరోస్ సంస్థ ఫౌండర్ కిషోర్ లుల్లా

- మిగతా 2లో..

## పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశుగణ రంగానికి పునర్వైభవం



- పశుగణ రంగమే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారం
- లింగ నిర్ధారిత వీర్యనాళికలతో పెయ్య దూడల ఉత్పత్తి పెంపు
- గుడ్లు, పాలు, మాంస ఉత్పత్తుల్లో దేశంలోనే ఏపీ అగ్రస్థానం దిశగా అడుగులు
- జన్మభూమి తరహాలో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు, పశుపోషకులకు భరోసా
- ఈ నెల 19 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శిబిరాల ఏర్పాటు
- నిడమానూరులో కార్యక్రమాన్ని ప్రారంభించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పశుగణ రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని వ్యవసాయ, పశుసంవర్ధక శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ, ఉత్పాదకత పెంపు, వ్యాధుల నియంత్రణ మరియు పశుపోషణ ఖర్చుల తగ్గింపే లక్ష్యంగా జన్మభూమి తరహాలో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ నెల 19 నుంచి 31వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఈ శిబిరాల కార్యక్రమాన్ని విజయవాడ రూరల్ మండలంలోని నిడమానూరు గ్రామంలో సోమవారం ఉదయం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, పశుపోషణ రైతులకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్న నేపథ్యంలో పశువుల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

2 లో

## మేడారంలో గద్దెల పునఃప్రారంభం

కటుఉంబంతో కలసి పాల్గొన్న సిఎం రేవంత్



2 పేజీలో..

## అన్ని టీటీడీ ఆలయాల్లో అన్నప్రసాదం



### మార్చి నెలాఖరు నుండి శ్రీకారం

- భక్తుల నుండి వస్తున్న ఈ మెయిల్స్
- వాటి విశ్లేషణ, పరిష్కారానికి చర్యలు
- ఈవో అనిల్ కుమార్ సింఘాల్

**ప్రజాభూమిప్రతినిధి - తిరుమల :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టిటిడి ఆలయాలలో మార్చి నెలాఖరు నుండి అన్నప్రసాద వితరణ చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని టిటిడి కార్యనిర్వహణాధికారి అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్‌లో టిటిడి అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ప్రస్తుతం టిటిడిలోని 56 ఆలయాలలో అన్నప్రసాద వితరణ కొనసాగుతోందని, మార్చి నెలాఖరునాటికి అన్ని ఆలయాలలో రెండు పూటలా అన్నప్రసాద వితరణ జరిగేలా ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు.

- మిగతా 2లో..



## న్యాయ సంస్కరణల కోసం దాఖలైన పిల్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ :** న్యాయవ్యవస్థలో విస్తృత సంస్కరణలు కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్)ను సుప్రీంకోర్టు సోమవారం కొట్టివేసింది. ఈ పిల్‌ను 'ప్రచార ప్రయోజన వ్యాజ్యం'గా అభివర్ణించింది. కోర్టును ప్రచారానికి వేదికగా వినియోగించకూడదని అసంతృప్తి వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు అన్ని కేసులను ఒక ఏడాదిలోపు పరిష్కరించాలని ఎలా ఆదేశాలు జారీ చేయగలదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా,



## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

- మరణించిన ఆరుగురు మావోయిస్టుల గుర్తింపు
- ఈ నెల 17 ఉదయం నుంచి 18 సాయంత్రం వరకు కాల్పులు
- మృతుల్లో నలుగురు మహిళా మావోయిస్టులు

- మిగతా 2లో..

**బీజాపూర్ :** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా ఉత్తర-పశ్చిమ ప్రాంతంలో భద్రతా బలగాలు మరో కీలక విజయాన్ని సాధించాయి. భోపాలపట్నం-ఫర్సేగఢ్ సరిహద్దుల్లోని అటవీ, కొండ ప్రాంతంలో జరిగిన ఎన్?కౌంటర్?లో నేషనల్ పార్క్ ఏరియా కమిటీ ఇంచార్జ్ డీవీసీఎం దిలీప్ బెండ్జా సహా మొత్తం ఆరు మంది మావోయిస్టులు హతమయ్యారు. మృతుల్లో నలుగురు మహిళా మావోయిస్టులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మావోయిస్టుల కదలికలపై అందిన నమ్మకమైన సమాచారంతో డీఆర్‌జీ బీజాపూర్, డీఆర్‌జీ దంతేవాడ, ఎస్‌టీఎఫ్, కోబ్రా బలగాలు (202, 206, 210 బెటాలియన్లు), సీఆర్‌పీఎఫ్ 214 బెటాలియన్?కు చెందిన సంయుక్త బృందాలు ఈనెల 17న ప్రత్యేక సర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ ఆపరేషన్?లో జనవరి 17 ఉదయం నుంచి 18 సాయంత్రం వరకు మధ్య తీవ్ర కాల్పులు చోటుచేసుకున్నాయి. మృతులను దిలీప్ బెంజా (రివార్డు రూ.8 లక్షలు), మాధవి కోసా (రూ.5 లక్షలు), పాలో పోడియం (రూ.5 లక్షలు), లఖీ మద్కం (రూ.5 లక్షలు), జుగ్లో బంజం (రూ.2 లక్షలు), రాధా మెట్ట (రూ.2 లక్షలు)గా గుర్తించారు. వీరిపై మొత్తం రూ.27 లక్షల రివార్డు ఉందని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్

- మిగతా 2లో..

ప్రజాభూమి



# మీ సహకారాన్ని అందించండి

స్విట్జర్లాండ్ లోని వివిధ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపై ఇరువురూ చర్చించారు. ఫార్మా, వైద్య పరికరాలు, యంత్ర పరికరాలు, భారీ మెషినరీ తయారీ, హార్డ్ వేర్–ఎలక్ట్రానిక్స్, రైల్ కాంపొనెంట్స్, టెక్నికల్ టెక్స్ టైల్స్, పరిశోధనా కేంద్రాల వంటి అంశాల్లో స్విట్జర్లాండ్ ముందంజలో ఉందని భారత రాయబారి సీఎం బృందానికి వివరించారు. ఈ మేరకు ఫార్మా రంగంతో పాటు.. మెడికల్ ఎక్విప్‌మెంట్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఏపీలో మెరుగైన అవకాశాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలంగా పారిశ్రామికాభివృద్ధి కోసం మొత్తంగా 25 పాలసీలు తెచ్చామని ముఖ్యమంత్రి వివరించారు. విశాఖ పెట్టుబడుల సదస్సు వివరాలను కూడా సీఎం చంద్రబాబు మృదుల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. గత ఏడాది సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతమైందని 2025 లో చేసిన చర్చలు సంప్రదింపుల కారణంగా ఏపీకి సుమారు రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడులు సాకారమయ్యాని మృదుల్ కుమార్ వెల్లడించారు. ఇక స్విట్జర్లాండ్ దేశంలో భారతీయులు, తెలుగు వారు చెప్పుకోదగ్గ స్థాయిలో ఉన్నారని...వారి అభివృద్ధికి సహకరించాలని సీఎం భారత రాయబారిని కోరారు. ఏపీ నుంచి కూడా ఎన్నార్టీల భాగస్వామ్యంతో రాష్ట్రాభివృద్ధి కోసం ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ఏఐ, క్వాంటం వంటి ఆధునిక టెక్నాలజీ రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం వివరించారు. యూరోప్ లోని ఈ అతి చిన్న దేశం లిచైన్ స్టైన్ ఏఐను వినియోగించుకుని అభివృద్ధి చెందుతోందని స్విస్ భారత రాయబారి మృదుల్ కుమార్ చెప్పారు. వచ్చే నెలలో భారత దేశంలో జరిగే ఏఐ సదస్సుకు లిచ్టెన్ స్టైన్ దేశ ప్రతినిధులు హాజరు కానున్నట్టు మృదుల్ తెలిపారు. దీనిపై సీఎం స్పందిస్తూ... ఫిబ్రవరిలో జరగనున్న ఏఐ సదస్సులో ఆంధ్రప్రదేశ్ కూడా భాగస్వామి అవుతుందని చెప్పారు. ఆ సదస్సులో తాను లిచ్టెన్ స్టైన్ దేశ ప్రతినిధులతో భేటీ అవుతానని సీఎం వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."నేడు ఏ దేశంలోకి వెళ్లినా భారతీయుల విజయాలు గర్వకారణంగా ఉంటున్నాయి. నేడు ప్రపంచంలో అనేక దేశాలు మానవ వనరుల కొరతతో ఉన్నాయి. భారత్ యువ శక్తితో సిద్ధంగా ఉంది. ప్రపంచంలోని మానవ వనరుల కొరతకు సమాధానం భారతదేశంలోనే లభిస్తుంది. లిచ్టెన్ స్టైన్ వంటి దేశంలో ఏఐ పురోగతి ఆసక్తిగా ఉంది. ప్రకృతి సేద్యంలో ఏపీ దేశంలో అగ్ర స్థానంలో ఉంది."అని చెప్పారు.

**యువతలో నైపుణ్యాలు పెంచుతున్నాం. – మంత్రి నారా లోకేష్**

ఈ భేటీలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ వివిధ అంశాలను ఈ సమావేశంలో ప్రస్తావించారు. నైపుణ్యాభివృద్ధి విషయంలో ఏపీ తీసుకుంటున్న చర్యలను భారత రాయబారికి మంత్రి నారా లోకేష్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ..."స్విట్జర్లాండ్ దేశంలోని ఫార్మా కంపెనీలు, యూనివర్సిటీలు ఏపీకి రావడానికి భారత రాయబారి సహకారం అవసరం. వివిధ కంపెనీలతో ఏపీని కనెక్ట్ చేసేందుకు భారత రాయబారి సహకరించాలి. వివిధ రంగాలకు చెందిన కంపెనీలకు అవసరమైన మ్యాన్ పవర్ సిద్ధం చేసేందుకు ఏపీ సన్నద్ధంగా ఉంది. యువతకు నైపుణ్యంలో శిక్షణను కల్పిస్తున్నాం. 100 కేజీల బరువు మోసే డ్రోన్లు తయారు చేసే కంపెనీలు ఉన్నాయి.



ఈ రంగంలో బిజినెస్ టు బిజినెస్ పెట్టుబడులను సాకారం చేసేలా సహకరించాలి."అని చెప్పారు. అంతకు ముందు జ్యూరిచ్ చేరుకున్న ముఖ్యమంత్రికి తెలుగు వారి నుంచి ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబుకు జ్యూరిచ్ విమానాశ్రయంలో స్విట్జర్లాండ్ లో భారత రాయబారి మృదుల్ కుమార్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. యూరప్ లోని దాదాపు 20 దేశాల నుంచి తరలి వచ్చిన తెలుగు ప్రజలు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు.
ఎనచవతీతీచరచవతీతీచలు, టీడీపీ కార్యకర్తలు వరుసలో నిల్చుని, అభివాదాలు చేస్తూ స్వాగతం తెలియచేశారు. తన కోసం వచ్చిన తెలుగు ప్రజలను ఆప్యాయంగా పలకరించిన ముఖ్యమంత్రి వారితో ఫోటోలు దిగారు. అంతకుముందు జ్యూరిచ్ విమానాశ్రయంలో సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్మగ రత్నం, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ, వరల్డ్ బ్యాంక్ గ్రూప్ ప్రెసిడెంట్ అజయ్ బంగా ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో
# సహించేది లేదు

కాగా గతేడాది అక్టోబర్‌లో పాక్ పర్యటనకు వెళ్లిన సమయంలో పోలండ్ విదేశాంగ మంత్రి జమ్మూకశ్మీర్‌పై చేసిన సూచనలపై జైశంకర్ ఆయనకు చురకలు అంటించారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటుందని.. భారత్‌తో స్నేహాన్ని కోరుకునే దేశాలు కూడా ఉగ్రవాదంపై మెతక వైఖరి వీడాలన్నారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదం వల్ల భారత్ ఎన్ని సమస్యలు ఎదుర్కొంటుందో రాడోస్లావ్‌కు తెలుసని జైశంకర్ అన్నారు. దానిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలే గానీ సరిహద్దుల్లో ఉగ్రవాదానికి ఆజ్యం పోయకూడదని చురకలు అంటించారు. ప్రపంచం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రత్యేకంగా భారత్‌ను మాత్రమే లక్ష్యం చేసుకోవడం అన్యాయమన్నారు. భారత్–పోలండ్ ద్వైపాక్షిక సంబంధాలపై మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయన్నారు. అయినప్పటికీ వాటిని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. జైశంకర్ వ్యాఖ్యలపై రాడోస్లావ్ సికోర్స్కీ స్పందిస్తూ.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌తో కలిసి పని చేస్తామన్నారు. పోలండ్ కూడా ఉగ్ర సమస్యలను ఎదుర్కొంటుందని తెలిపారు. కాగా గతేడాది పోలండ్ విదేశాంగ మంత్రి రాడోస్లావ్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సమయంలో అక్కడ మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని ఆ దేశ నేతలతో కలిసి ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు.

# ఏపీకి రండి..అన్ని సౌకర్యాలు అందిస్తాం..

**జ్యూరిచ్:** ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ ఆధారిత సృజనాత్మక సంస్థలకు కేంద్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దావోస్ పర్యటనలో భాగంగా జ్యూరిచ్ లో ఈరోస్ ఇన్నోవేషన్స్ సంస్థ ఫౌండర్ చైర్మన్ కిషోర్ లుల్లా తో సమావేశమైన ముఖ్యమంత్రి...ఏఐ క్రియేటివ్ టెక్ హబ్, జనరేటివ్ ఏఐ, డీప్ టెక్, డిజిటల్ కంటెంట్ ఎకానమీ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా డిజిటల్ మీడియా, వర్చువల్ ప్రొడక్షన్, గేమింగ్, యానిమేషన్, ఫిల్మ్ టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నట్టు సీఎం తెలిపారు.



ముఖ్యమంత్రితో జరిగిన భేటీలో ఈరోస్ ఇన్నవోషన్ కో–ఫౌండర్, కో–ప్రెసిడెంట్ రిధిమా లుల్లా, కో–ప్రెసిడెంట్ స్వనీత్ సింగ్ లు పాల్గొన్నారు. ఈరోస్ జెన్ ఏఐ, ఎరోస్ యూనివర్స్ సూపర్ యాప్, ఏఐ ఆధారిత ఫిల్మ్ సిటీ, వర్చువల్ ప్రొడక్షన్ స్టూడియోలు తదితర అంశాలను ఈరోస్ ప్రతినిధులు వివరించారు. 'డిస్కవర్ ఆంధ్రప్రదేశ్ 360' పేరుతో వర్చువల్ రియాలిటీ పర్యాటక ప్రచార కార్యక్రమాలను కూడా రూపొందిస్తున్నట్టు ఈరోస్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రిని తన సహచరులకు పరిచయం చేసిన ఈరోస్ ఇన్నోవేషన్ ఫౌండర్ చైర్మన్ కిషోర్ లుల్లా 'దావోస్ మ్యాన్ చంద్రబాబు' అంటూ ప్రశంసలు కురిపించారు.

## పశు ఆరోగ్య శిబిరాల ద్వారా
# పశుగణ రంగానికి పునర్వైభవం

గ్రామీణ ప్రాంతాల్లోని పశుపాలకులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తు చికిత్సలు చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. పశువులకు ఉచిత వైద్య సేవలు, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందుల పంపిణీతో పాటు శాస్త్రీయ పశు యాజమాన్యంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పశుగణ రంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారంగా నిలుస్తోందని, ముఖ్యంగా మహిళల జీవనోపాధికి ఈ రంగం కీలకమని పేర్కొంటూ, పశుపోషకులకు పూర్తి భరోసా కల్పించేలా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.



**దేశవ్యాప్తంగా ఏపీ పశు సంపదకు గుర్తింపు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు, పుంగనూరు ఆవులు, గోదావరి గేదెలు, నెల్లూరు, మాచెర్ల గొర్రెలు, అశీల్ కోళ్లకు దేశవ్యాప్తంగా విశేష గుర్తింపు ఉందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 108.19 లక్షల ఆవులు, గేదెలు, 231.49 లక్షల గొర్రెలు, మేకలు (దేశంలో రెండవ స్థానం), 1078.63 లక్షల కోళ్లు ఉండగా, సుమారు 25 లక్షల రైతు కుటుంబాలు పశుపోషణపై ఆధారపడి జీవిస్తున్నాయని పేర్కొన్నారు. పశుగణ రంగం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.1,67,000 కోట్ల ఆదాయం లభిస్తోందని, ఇది 2024--25 ఆర్థిక సంవత్సరంలో జీవీఏలో 10.26 శాతంగా ఉన్నట్లు మంత్రి వివరించారు. పశుగణ ఉత్పత్తుల్లో రాష్ట్రం 2739 కోట్ల గుడ్ల ఉత్పత్తితో దేశంలో మొదటి స్థానం, 11.30 లక్షల మెట్రిక్ టన్నుల మాంస ఉత్పత్తితో నాలుగవ స్థానం, 139.40 లక్షల మెట్రిక్ టన్నుల పాల ఉత్పత్తితో ఏడవ స్థానంలో నిలిచిందని తెలిపారు.

**గ్రామగ్రామాన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2025లో పశువుల ఆరోగ్య రక్షణ, ఉత్పాదకత పెంపు, వ్యాధి నియంత్రణ, పశుపోషణ ఖర్చుల తగ్గింపు లక్ష్యంగా రాష్ట్రంలోని 13,257 గ్రామాలలో జన్మభూమి తరహాలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించామని మంత్రి తెలిపారు. ఈ శిబిరాల ద్వారా 10,48,980 పశువులకు వైద్య సేవలు అందించడంతో పాటు 5,36,387 మంది పశుపోషకులు లబ్ది పొందారని చెప్పారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది జనవరి 19 నుంచి 31 వరకు రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ శిబిరాలలో పశువైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, నట్టల నివారణ మందుల పంపిణీ, వ్యాధి నిరోధక టీకాలు, పశు వ్యాధి నిర్ధారణ పరీక్షలు మరియు శాస్త్రీయ పశు యాజమాన్యంపై అవగాహనా సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. పశుసంవర్ధక శాఖ అమలు చేస్తున్న పథకాలలో భాగంగా రూ.52 కోట్ల వ్యయంతో 1,29,800 మంది పశు పోషకులకు 23,302 మెట్రిక్ టన్నుల బలపాల పశుదాణాను 50 శాతం రాయితీపై పంపిణీ చేశామని, అలాగే రూ.28.32 కోట్లతో 4,111 టన్నుల పశుగ్రాస విత్తనాలను 75 శాతం రాయితీపై 1,22,833 మందికి అందించామని మంత్రి వివరించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి పశుగ్రాసానికి కూడా ఈ క్రాప్ చేసే విధంగా చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు.

**గోకులాల షెడ్లు, పశు బీమా, లింగ నిర్ధారిత వీర్యనాళికలు**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో అనుసంధానంగా 70--90 శాతం రాయితీతో ఇప్పటి వరకు 58,440 గోకులాల షెడ్లు నిర్మించామని, 2026--27లో మరో 50,000 షెడ్లు నిర్మించాలనే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. పశుపోషకులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు 85 శాతం రాయితీతో పశు బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. పెయ్య దూడల ఉత్పత్తి పెంపుకోసం 50 శాతం రాయితీతో లింగ నిర్ధారిత వీర్యనాళికలను రూ.150కే అందిస్తూ ఈ ఆర్థిక సంవత్సరానికి 10 లక్షల వినియోగ లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో మరణించిన పశువులకు కూటమి ప్రభుత్వం 150 కోట్ల నష్ట పరిహారం చెల్లించిదని, ప్రస్తుతం 3 సంవత్సరాలకు గాను 1920 రూపాయల భీమాలో రైతు కేవ?లం 288 రూ మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మచిలీపట్నం పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు వీరంకి గురుమూర్తి, గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, టిడిపి నాయకులు గొడ్డళ్ల చిన్న రామారావు, బండి వెంకట్రావు (నాని), దయాల రాజేశ్వరరావు, గూడపాటి తులసి మోహన్, కోనేరు నాగేంద్ర కుమార్, బిజెపి నాయకులు కురుమద్దాలి ఫణి కుమార్, కానూరి శేషు మాధవి, నాదెండ్ల మోహన్, ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి, జనసేన పార్టీ నాయకులు పొదిలి దుర్గారావు, మేకల స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అవినీతి బురదలో పాలకులు !



ప్రత్యేక తెలంగాణతో దగాపడ్డది ఇరు రాష్ట్రాల ప్రజలే అని నిత్యం చెప్పకోవాల్సిందే. ఇక్కడ తెలంగాణ ప్రజలు, అక్కడ ఆంధ్రా ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. రాజకీయ నేతలు బాగుపడ్డారు. ఇంకా బాగుడడానికి కావాల్సిన ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రత్యేకించిం తెలంగాణలో పదేళ్ల పాలనా కాలంలో బిఆర్ఎస్ చేయని అవినీతి లేదు. చివరకు అప్పలు చేసి కుప్పగా మార్చారు. ఎదురుదాడి విమర్శలతో రాజకీయాలు నెరుపుతున్నారు. ఎపిలో కూడా జగన్ అరాచకీయం తారాస్థాయికి చేరింది. ఐదేళ్లలోనే ఎపి గందరగోళంలోకి నెట్టబ డింది. ఇప్పుడు చేసిన అప్పలను తీర్చే బదులు ఇరు రాష్ట్రాల్లో మళ్లీ అప్పలు చేస్తున్నారే తప్ప ఆర్థిక క్రమశిక్షణ పాటించడం లేదు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు రెండేళ్లలోనే బిఆర్ఎస్ ను మించి సాగుతున్నాయి. మంత్రులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఎవరికి వారు సొంత ఖాతాలు తెరిచారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. తాజాగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కపై వచ్చిన ఆరోపణలు కంపు లేపాయి. దీంతో సింగరేణి నైనీ బొగ్గు టెండర్ల ప్రక్రియ రద్దయ్యింది. ఇక్కడే మరిన్ని అనుమానాలు కలుగుతున్నాయి. అవినీతి లేకుంటే టెండర్లు ఎందుకు రద్దు చేశారో చెప్పాలి. తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు నానాటికీ తీసికట్టు అన్నట్లుగా తయారయ్యాయి. నిత్యం బిఆర్ఎస్‌ను తిట్టిపోస్తూ వారు చేస్తున్నది కూడా అదే. నేటి వరకు ఒక్క విప్లవాత్మక నిర్ణం తీసుకోలేదు. రేషన్ కార్డులు ఇవ్వడం, సన్నబియ్యం పంపిణీ చేయడం, పెన్షన్లు ఇవ్వడం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ఇదే అభివృద్ధిగా చూపుతున్నారు. ఇవి చూపి తప్పించుకుం దామని అనుకున్నా..దందాల బాగోతం మం త్రుల మధ్య చిచ్చు రేపుతోంది. తమ శాఖల్లో ఏం జరుగుతుందో పరిలీలించి పర్యవేక్షించే బాధ్యతను మంత్రులు మరిచిపోయారు. కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్కల తీరు రాజకీయంగా చిచ్చు రేపు తోంది. అవినీతి చుట్టూ వీరి పాలన సాగుతోంది. మంత్రులపై బురదచల్లడాలు, అనుకూల మీడియాతో అవినీతి ఆరోప ణలు, అధికారులపై వ్యక్తిత్వ హననాలు ప్రస్తుతం చర్చగా మారాయి. ముఖ్యనేత అనే గౌరవం లేకుండా కొండా సురేఖ కూతురు దారుణంగా దూషించారు. ఆమెకు దేవా దాయ శాఖలో ఏం జరుగుతుందో తెలుసు కునే వీలు పడడం లేదు. అలవీశాఖలో ఏం జరుగుతుందో తెలియదు. ఎన్ని దేవాల యాల భూములు అన్యాక్రాంతం అయ్యాయో, వాటిని ఎలా వెనక్కి తీసుకోవాలో కూడా తెలియడం లేదు. ఆమె మంత్రిగా ఉండడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. ఆమె ముందూ వెనకా ఆలోచించకుండా నాగార్జునపై నోరు పారేసు కున్నారు. తరవాత నాలిక కరుచుకున్నారు. ఒకవైపు కుమ్ములాటలు, కీచులాటల తో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అధికారం వస్తే కాంగ్రెస్‌కు పట్టాపగ్గాలు ఉండవన్న పాత నానుడిని నిజం చేస్తున్నారు. గోతులు తవ్వకునే సంస్కృతి ఆ పార్టీలో ఎప్పటి నుంచో ఉన్నది. కాంగ్రెస్‌లో ఒకరు ఎక్కువ కాదు..ఒకరు తక్కువా కాదు. ఆధిపత్య కుమ్ములాటలో అందరూ అందరే అనే భావన ప్రజల్లో ఉన్నది. నీచ, నికృష్టపు, దిగజారుడు రాజకీయాల కోసం అల్లే కట్టుకథలు నన్నేం చేయలేవు అంటున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎందుకు సింగరేణి టెండర్లు రద్దు చేశారో చెప్పడం లేదు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీద ఓ మీడియా సంస్థ ప్రసారం చేసిన అనైతిక కథనం వెనుక నిగ్గు లేఆల్సి ఉంది. సింగరేణి టెండరల్ వ్యవహారంలోనూ నిగ్గులేల్చాలి. పలువురు మంత్రులు అవినీతికి పాల్పడుతున్నారంటూ ఫిర్యాదులు వస్తున్నా ..ఎవరు పట్టించుకుం టారో..వారిని ఎవరు కంట్రోల్ చేస్తారనో కూడా తెలియని దుస్థితి నెలకొంది. మేడారం అభివృద్ధి పనుల టెండర్లకు సంబంధించి రూ.100 కోట్ల విలువైన కాంట్రాక్ట్ పనుల విషయంలో మంత్రులు పొంగులేటి, సురేఖ మధ్య విభేదాలు బట్టబయలయ్యాయి. మేడారం జాతర దేవాదాయ శాఖ పరిధిలోనిదని, పైగా తన జిల్లాకు చెందినదని, ఇందులో పొంగులేటి చొరబడి కాంట్రాక్టులు తన అనుచరులకు ఇప్పించుకున్నారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు, సీఎంకు సురేఖ ఫిర్యాదు చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ యజమాని కణతకు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ గన్ను గురిపెట్టిన వ్యవహారం రాష్ట్రంలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బొగ్గుగని కోసం ఇద్దరు మంత్రులు కొట్లాడుకుం టున్నారని విమర్శలు చెలరేగాయి. కోట్ల విలువైన కాంట్రాక్టు పనులు దక్కించుకోవడానికి కోమటిరెడ్డి, భట్టి ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుం టున్నారని చివరకు తేలింది. లాభదాయ కమైన వ్యాపారం కోసం ఇద్దరు మంత్రులు తగువు పడుతున్నది ముమ్మాటికీ నిజం. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీద ప్రసారమైన అనైతిక కథనం ఇందులో భాగమేనని తేలింది. దీంతో ఇద్దరి మధ్యన లొల్లితో అవినీతి మరింత బట్టబయలు అయ్యింది. ఏతావాతా కాంగ్రెస్ గత పాత వాసనలను వదులుకోవడం లేదు. అవినీతికి దూరంగా ఉండలేక పోతున్నది. బిఆర్ఎస్ పదేళ్ల అవినీతిపై విరుచుకు పడుతున్నవారు తమ చేస్తున్నది గుర్తించడం లేదు. కళ్లు మూసుకుని పిల్లి పాలు తాగిందన్న చందంగా కాంగ్రెస్ మంత్రుల వ్యవహారం నడుస్తోంది. పరిస్థితి ఇలాగే ఉంటే తెలంగాణ మరింత భ్రష్టు పోవడం ఖాయం. అభివృద్ధి పక్కకు పోయి, అప్పల్లో మరింత కూరుకు పోవడం ఖాయం. పాలకుల దుర్మార్గాలకు బలవడం ఎంతో దూరం లేదు. అవినీతి బురద నుంచి బయటపడక పోతే ప్రజల చేతిలో పరాభవం తప్పదు.

## అన్ని టీటీడీ ఆలయాల్లో
# అన్నప్రసాదం

అదేవిధంగా, దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలలో టిటిడి ఆలయాల నిర్మాణాలకు చర్యలు చేపట్టాలన్నారు. అస్సాం రాష్ట్రంలోని గౌహతి, బీహార్‌లోని పాట్నా, తమిళనాడులోని కోయంబత్తూరు, కర్ణాటకలోని బెల్గాం ప్రాంతాలలో టిటిడి ఆలయాల నిర్మాణానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించి నిర్మాణాలకు స్థలాలను కూడా కేటాయించినట్లు పేర్కొన్నారు. సంబంధిత రాష్ట్రాల అధికారులతో టిటిడి అధికారులు చర్చించి, కేటాయించిన స్థలాలను స్వాధీనం చేసుకునే అంశాన్ని రాబోయే పాలక మండలి సమావేశం దృష్టికి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా చెన్నైలో కేటాయించిన స్థలంలో ఆలయ నిర్మాణానికి అవసరమైన డిజైన్‌లు, పరిపాలనా అనుమతుల అంశాలను టిటిడి బోర్డు ఆమోదానికి తీసుకురావాలని ఆదేశించారు. రుషికేష్‌లోని పీఏసీ ( పిల్‌గ్రిమ్ అమెంటీస్ కాంప్లెక్స్) కూలిపోయే స్థితిలో ఉందని పేర్కొంటూ, టిటిడి ఇంజనీరింగ్ అధికారులు పరిశీలన చేపట్టి వచ్చే ఫిబ్రవరి నెలలోపు నూతన పీఏసీ నిర్మాణానికి కార్యాచరణ రూపొందించాలని సూచించారు. టిటిడిలోని ఇంజనీరింగ్ విభాగంలో ఖాళీగా ఉన్న ఏఈ పోస్టుల భర్తీ కోసం వచ్చే ఏప్రిల్ మాసంలో పరీక్షలు నిర్వహించేందుకు తేదీలను ఖరారు చేయాలని ఆదేశించారు. వేద పారాయణదారులుగా ఎంపికైన వారిలో 164 మందిని టిటిడి ఆలయాలలో నియమించగా, మిగిలిన 536 మందిని ఇతర ఆలయాలలో నియమించేందుకు వీలుగా ఫిబ్రవరి మాసంలో ఉత్తర్వులు జారీ చేయాలని సూచించారు. టిటిడి ప్రమాణాలకు అనుగుణంగా 150 మంది అర్చకులకు, 68 మంది పోటు వర్కర్లకు ఫిబ్రవరి నెలలో మూడు విడతలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం మరింత మెరుగైన సదుపాయాలు, టిటిడి సేవలు, సమాచారం తదితర అంశాలపై భక్తుల నుండి వస్తున్న ఈ – మెయిల్స్‌ను విశ్లేషించి, పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు పంపాలని ఆదేశించారు. అలాగే భక్తులు కోరుతున్న తాజా సమాచారాన్ని టిటిడి వెబ్‌సైట్‌లో నిరంతరం అప్‌డేట్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, ఎఫ్ఏ అండ్ సీఏవో ఓ. బాలాజీ, సీఈ టి.వి. సత్యనారాయణతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## గ్రీన్ లాండ్ స్వాధీనంపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

గ్రీన్ లాండ్ ను తమ నియంత్రణలోకి తెచ్చుకోవడం ఖాయమని ఆయన తేల్చిచెప్పారు. రష్యాను ఎదుర్కోవడంలో డెన్మార్క్ విఫలం కావడంతో భద్రతా కారణాల దృష్ట్యా తాము ఇప్పుడు చర్యలు తీసుకోవాల్సి వచ్చింద న్నారు. సమయం వచ్చింది కాబట్టే ఈ విష యంలో తాము కల్పించుకున్నామన్నారు. ఎలాగైనా గ్రీన్‌లాండ్ ను స్వాధీనం చేసుకుం టామంటూ ఆదివారం ట్రూత్ సోషల్ లో పోస్ట్ పెట్టారు. కాగా, ఈ విషయంలో తమ వైఖరిని వ్యతిరేకించే దేశాలపై టారిఫ్ లు విధిస్తామని హెచ్చరించిన ట్రంప్.. అన్నట్లుగానే ఈయూ కూటమిలోని 8 దేశాలపై 10 శాతం టారిఫ్ లు విధించారు. ఫిబ్రవరి 1 నుంచి ఈ టారిఫ్ లు అమలులోకి వస్తాయని ట్రంప్ స్పష్టం చేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్...

పత్తిలింగం తెలిపారు. కీలక నేత దిలీప్ బెంజాపై బీజాపూర్ జిల్లాలో 135 క్రిమినల్ కేసులు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఘటనాస్థలంలో నుంచి రెండు ఏకే–47లు, ఒక ఇన్సాస్, రెండు 0.303 రైఫిళ్లు, ఒక కార్బైన్?తో పాటు పేలుడు పదార్థాలు, వైర్?లెస్ సెట్లు, మావోయిస్టు సాహిత్యం స్వాధీనం చేసుకున్నారు. దిలీప్ బెండ్జాపై 135కు పైగా కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు పేర్కొన్నారు.

## న్యాయ సంస్కరణల కోసం దాఖలైన పిల్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

జస్టిస్ జోమాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది.దేశంలోని ప్రతి కోర్టు ఒక ఏడాదిలోపు ఒక కేసును పరిష్కరించేలా ఆదేశించాలని పిటిషనర్ కోరారు. న్యాయవాది కమలేష్ త్రిపాఠి ఈ పిటిషన్‌ను దాఖలు చేయడంతో పాటు స్వయంగా వాదనలు వినిపించారు. వాదనల సమయంలో త్రిపాఠి తన కేసును హిందీలో వాదించేందుకు అనుమతి కోరారు. దేశంలో మార్పు తీసుకురావాలని కోరుకుంటున్నట్లు పిల్‌లో పేర్కొన్నారు. దేశంలో మార్పు తీసుకురావాలని కోరుకుంటున్నట్లయితే.. అందుకు మీరు ఇటువంటి పిటిషన్ దాఖలు చేయాల్సిన అవసరం లేదని, తనకు ఒక లేఖ రాసి, పంపవచ్చని చీఫ్ జస్టిస్‌సూర్యకాంత్ పేర్కొన్నారు. "ప్రతి కోర్టు ఒక ఏడాదిలోపు నిర్ణయం తీసుకోవాలని మీరు కోరుకుంటు న్నారని, మీకు అటువంటి కోర్టులు ఎన్ని కావాలి" అని ప్రశ్నించారు. న్యాయసంస్కరణల కోసం సూచనలు ఉంటే, సిజెఐకి ఒక లేఖను పంపవచ్చని, ఎటువంటి సూచనలనైనా స్వాగతిస్తామని ధర్మాసనం పేర్కొంది.

## మేడారంలో గద్దెల పునఃప్రారంభం

**ములుగు :** మేడారంలో గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పునఃప్రారంభించారు. అనంతరం తన కుటుంబంతో కలిసి వనదేవతలు సమ్మక్క, సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మనవడితో కలిసి నిలువెత్తు బంగారాన్ని సీఎం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గద్దెల ప్రాంగణంలో పైలాన్‌ను రేవంత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు కోమటిరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ మేయర్ సుధారాణి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సిఎం మేడారం రాక సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రోడ్డు ప్రమాద బాధితులను రక్షిద్దాం

**రోడ్డు ప్రమాద క్షతగాత్రుల వైద్యానికి మొదటి గంట - గోల్డెన్ అవర్**
**జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
రోడ్డు ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులకు సకాలంలో వైద్యం అందకపోవడం వల్లన అనేక మరణిస్తున్నారని ప్రమాదం జరిగిన మొదటి గంట ఎంతో అమూల్య మైందని ఆసమయం లో సరైన చికిత్స అందించ గా లూ గలిగితే దాదాపు గా మరణాలను నివారించవచ్చని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అన్నారు. విజయ వాడ బందర్ రోడ్డులోని జిల్లా కలెక్టరేట్ గల జిల్లా జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా రవాణా శాఖ అధికారులు రూపొందించిన గుడ్ సమరిటన్ పోస్టర్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి ఎస్. ఇలక్కియ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి ఎస్. ఇలక్కియ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి మొదటి గంట చాలా కీలకమైన సమయమని, దీనినే గోల్డెన్ అవర్ గా పరిగణించాలన్నారు .ఈ మొదటి గంటలో సరైన వైద్యం అందించినట్లయితే, ప్రాణాలు కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని బాధితులు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. ప్రమాదాలకు గురైన వారిని ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు చాలా మంది భయపడుతున్నారని, కేసుల్లో ఇరుక్కుంటామేమోనని ఆందోళన చెందుతున్నారని, కానీ అలాంటి భయం అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం రహవీర్ చట్టం తీసుకు వచ్చిందని, మోటారు వాహనాల చట్టం సెక్షన్ 134 (A) ప్రకారం రహవీర్ (గుడ్ సమరిటన్) లకు రక్షణ కల్పించబడుతుందని తెలిపారు.రోడ్డు ప్రమాద సమాచారాన్ని ఫోన్ ద్వారా పోలీసులకు లేదా అత్యవసర సర్వీసులకు తెలియజేసిన వారు, క్షతగాత్రులను ఆసుపత్రిలో చేర్పించిన వారు, తమ పేరు లేదా వ్యక్తిగత సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదని, ఎవరూ వత్తిడి చేయరని ఆమె చెప్పారు. ప్రమాద బాధితులను ఆసుపత్రిలో చేర్పించి వెళ్లిపోవచ్చని తెలిపారు. గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రిలో చేర్పించిన రహవీర్ (గుడ్ సమరిటన్) లకు ప్రభుత్వం ప్రోత్సాహక బహుమతిగా రూ. 25,000/- అందజేస్తుందని అన్నారు. ప్రమాద బాధితులకు తమ వంతు బాధ్యతగా సహాయం అందించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో కె. బాలకృష్ణ, ఆర్డీఓ నందిగామ, కె. మాధురి ఆర్డీఓ తిరువూరు, ఆర్టీఓ కె. వెంకటేశ్వరరావు, మోటార్ వెహికల్ తనిఖీ అధికారులు ఎ. ఉదయ శివ ప్రసాద్, డివి రమణ, మహమ్మద్ అలీ పాల్గొన్నారు.

# వారి పాలనంతా దోపిడే.. వైసీపీపై మంత్రి ఫరూక్ ఫైర్

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



సోమవారం అమరావతి వేదికగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మీడియాతో మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో జగన్ రెడ్డి చేపట్టిన దుశ్చర్యలు, అక్రమాల వల్ల పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జగన్ హయాంలో అంతా కూడా దోపిడి చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శలు చేశారు. సమస్య అంటూ తెలుగుదేశం పార్టీ గుమ్మం తొక్కిన వాటిల్లో 90 శాతం పిటిషన్లు జగన్ రెడ్డికి వ్యతిరేకంగా వస్తున్నాయని వెల్లడించారు. జగన్ రెడ్డి దానికి కూడా క్రెడిట్ కావాలంటాడేమో మరి అని ఎద్దేవా చేశారు. ఆయన ఫొటోలు పెట్టుకుంటే అది క్రెడిట్ ఎలా అవుతుందని సెటైర్లు గుప్పించారు. వైసీపీ పాలనలో ఒక్కటి కూడా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని విమర్శలు చేశారు.కూటమి ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిన దానికి జగన్ రెడ్డిదే క్రెడిట్ అంటూ ప్రచారం చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. భోగాపురం ఎయిర్ పోర్టును వ్యతిరేకించిన జగన్ రెడ్డి.. ఇటీవల ట్రైయిల్ రన్ నేపథ్యంలో క్రెడిట్ నాదే అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. అధికారంలోకి రావడంతోనే ప్రజావేదికను కూల్చివేశారని మండిపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి హంద్రీనీవా నదికి చేసిందేంటి..? అని మంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. ఏమి చేసినందుకు జగన్ రెడ్డి క్రెడిట్ ఇవ్వాలో చెప్పాలని ఆయన నిలదీశారు. ప్రజల తరపున పోరాటాలు చేసినందుకు టీడీపీ నాయకుల మీద జగన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టించారని ఫైర్ అయ్యారు. దానికి సంబంధించిన క్రెడిట్ మాత్రం జగన్ రెడ్డికే ఇవ్వాలని ఎద్దేవా చేశారు.వారానికి ఒకసారి తాడేపల్లి ఫ్యాలెస్‌కి వస్తారని.. తన అనుకూల మీడియా ముందు నాలుగు గోడల మధ్య ఏదో గంటల తరబడి ప్రెస్ మీట్లు పెడతారని సెటైర్లు గుప్పించారు. మీడియా సమావేశం కాగానే వెంటనే బెంగళూరు వెళ్లిపోతారని.. అందుకే జగన్ రెడ్డిని కేరాఫ్ బెంగళూరు అనేదని దెప్పిపొడిచారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజధాని అమరావతిని కనీసం 33 వేల ఎకరాల్లో నిర్మించాలని అనలేదా అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చేసరికి అదే అమరావతిపై ఇష్టానుసారంగా మాట్లాడి మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు.

## విజయవాడ - హైదరాబాద్ హైవేపై భారీ రద్దీ..

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
సంక్రాంతి సెలవులు ముగిశాయి. పండగ కోసం సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యారు. దీంతో విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారి(NH-65) వాహనాలతో రద్దీగా మారింది. ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం వద్ద వాహన రద్దీ నెలకొనడంతో.. వాహనాలు క్యూ కట్టాయి. ఈ మేరకు పోలీసులు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు. భారీ వాహనాలను హనుమాన్ జంక్షన్ వద్ద నూజివీడు, మైలవరం మార్గం ద్వారా హైదరాబాద్ వైపు మళ్లిస్తున్నారు. దీని వల్ల మెయిన్ హైవేలో రద్దీ కొంత మేర తగ్గింది.

# చెరువులే టార్గెట్... లేఔట్లే లక్ష్యం

**-సూగూరు చెరువుకు గండి వెనుక కూటమి కుట్ర**

**-వైకాపా నేత గుడ్డంపల్లి వేణురెడ్డి**



ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం పట్టణంలో చెరువులు కూటమి నాయకుల దోపిడీకి బలవుతున్నాయని, అక్రమ లేఔట్లకు అడ్డుగా ఉన్నందుకే సూగూరు చెరువుకు గండి కొట్టి ఘోరానికి పాల్పడ్డారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత గుడ్డంపల్లి వేణురెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హిందూపురం వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమా వే శంలో ఆయన అధికార పార్టీపై తీవ్ర రాజకీయ దాడి చేశారు. సూగూరు చెరువు బ్యాక్‌వాటర్ ప్రాంతంలో కూటమి నేతలు వేసిన అక్రమ లేఔట్లకు నీళ్లు చేరితే మొత్తం బండారం బయటపడుతుందన్న భయంతోనే చెరువును ఛిద్రం చేశారని ఆయన ఆరోపించారు. ఇది అభివృద్ధి కాదు, భూముల వ్యాపారానికి ప్రభుత్వం అండగా నిలిచే దోపిడీ పాలనకు నిదర్శనమన్నారు. చెరువులను నాశనం చేస్తూ ప్రజల భవిష్యత్తుతో ఆటలాడుతున్న టిడిపి నాయకులపై ప్రజలు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.ఈ అక్రమ వ్యవహారాల్లో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు సంబంధించిన పీఏలు కూడా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాత్ర పోషిస్తున్నారన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయని చెప్పారు. అధికార పార్టీకి చెందిన వ్యక్తులే చెరువుల విధ్వంసానికి నాయకత్వం వహిస్తే, ఇక అధికార యంత్రాంగం నోరు మెదపకుండా ఉండటం ఆశ్చర్యం కాదన్నారు. ఇదే తరహాలో సడ్లపల్లి చెరువును కూడా రాత్రివేళల్లో జెసిబిలు, టిప్పర్లతో ఖాళీ చేస్తున్నారని, చెరువు మట్టిని ఎక్కడికి తరలిస్తున్నారో చెప్పేందుకు అధికారులు సిద్ధంగా లేరని విమర్శించారు. ఇరిగేషన్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు టిడిపి కార్యాలయాల్లా మారిపోయాయా అని ప్రశ్నించారు. చెరువులు ప్రజలవని, కూటమి భూకబ్జాదారుల వారసత్వ ఆస్తులు కాదని గుడ్డంపల్లి వేణురెడ్డి హెచ్చరించారు. ఈ అక్రమాలపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, రాజకీయ భేదాలు లేకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వేణురెడ్డి స్పష్టం చేశారు.




# చెరువు నిండితే వైసీపీకి కడుపు మంట

**-హిందూపురం అభివృద్ధి చూడలేక విష ప్రచారం:టిడిపి నేతలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురంలో చెరువులు నిండుతూ అభివృద్ధి పరుగులు తీస్తుంటే వైసీపీ నేతలకు కంటి నిండా నిద్ర రావడం లేదని టీడీపీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. ప్రజలకు మేలు జరుగుతుంటే ఓర్వలేకే వైసీపీ నేతలు కడుపుమంటతో ప్రెస్ మీట్ లు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. వైసీపీ నిర్వహించిన ప్రెస్ మీట్ కు ప్రతిగా సోమవారం టీడీపీ నేతలు కౌంటర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గ్రీన్ పార్క్ గ్రీన్ పార్క్ నాగరాజు, మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, న్యాయవాది శివ శంకర్, కౌన్సిలర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, అభివృద్ధి అంటే వైసీపీకి ఎప్పుడూ అలర్జీనే అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చెరువులు నిండితే రైతులకు నీరు, పట్టణానికి నీటి భద్రత వస్తుందని తెలిసినా, ప్రజల అనందం వైసీపీకి భరించలేనిదిగా మారిందన్నారు. అంతే కాక వైసీపీ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని గతంలో పెన్నా నదిని లూటీ చేశారని ఘాటు ఆరోపణలు చేశారు. అక్రమ ఇసుక తవ్వకాలతో నదిని నాశనం చేసి, అప్పట్లో ప్రజల స్వరాన్ని అణిచేశారని విమర్శించారు. తమ పాలనలో జరిగిన ఈ దోపిడీపై ఒక్క మాట చెప్పలేని వైసీపీ నేతలు, ఇప్పుడు అభివృద్ధిపై మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఏదో ఒక విమర్శ చేయాల న్న తాపత్రయంతో వాస్తవాలను వక్రీకరిస్తున్న వైసీపీ నేతలు ముందుగా ఆత్మవిమర్శ చేసుకుంటే, తమ పాలనలో చేసిన అక్రమాలు, అస్తవ్యస్తాలు గుర్తొచ్చి తలదించుకోవాల్సి వస్తుంద న్నారు. అభివృద్ధి శూన్యతే వైసీపీ రాజకీయ అజెండాగా మారిందని ఆరోపించారు. హిందూపురంలో జరుగుతు న్న అభివృద్ధి పనులు ప్రజల కళ్ల ముందే సాక్ష్యంగా నిలుస్తున్నాయని, వాటిని కాదనలేకే వైసీపీ నేతలు అసత్య ప్రచారానికి దిగుతున్నారని టీడీపీ నేతలు స్పష్టం చేశారు. హిందూపురం అభివృద్ధిని ఎవ్వరూ అడ్డుకోలేరని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ రాఘవేంద్ర, టిడిపి నాయకులు శివ, అమర్నాథ్, డైమాండ్ బాబా, అన్వర్ తదితరులు పాల్గొన్నారు..

# పద్యాలతో సమాజాన్ని మేల్కొల్పిన ఆధునిక కవి వేమన





**-యోగి వేమన జయంతి వేడుకల్లో రెడ్డి సంఘం నాయకులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్
ఆధునిక సమాజంలో విలువలతో కూడిన సమాజం నిర్మించడానికి, తన రచనలతో మూఢనమ్మకాలను రూపు మాపడానికి యోగి వేమన కృషి అభినందనీయమని రెడ్డి సంఘం నాయకులు పేర్కొన్నారు. సోమవారం యోగి వేమన జయంతిని పురస్కరించుకుని రెడ్డి జెఏసి, త్రైత సిద్ధాంతం స్వామి ప్రభోదనంద స్వామి శిష్యులు, రూరల్ మండల రెడ్డి సంఘం అధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. రెడ్డి సంఘం అద్వర్యంలో బెంగళూరు రోడ్డు లో ఉన్న వేమన విగ్రహానికి పులమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో కొండూరు వేణు గోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి. ఈశ్వర్ రెడ్డితో రెడ్డి సోదరులు పెద్ద ఎత్తున త్తున పాల్గొన్నారు. రూరల్ మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రాచపల్లి, చలివెందుల గ్రామాలలో ఘనంగా వేమన జయంతి వేడులకను నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు వేణురెడ్డి పాల్గొ న్నారు. కే.ఎస్.ఆర్. మున్సిపల్ ఓరియంటల్ పాఠశాలలో వేమన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు వేమనకు ఘన నివాళులర్పించారు. ఇందులో భాగంగా అభ్యుదయ రచయితల సంఘం సత్య సా యి జిల్లా అధ్యక్షులు సిద్ధగిరి శ్రీనివాస్, అదే విధంగా రెడ్డి సంఘం నాయకులు మాట్లాడుతూ, ప్రజాకవి యోగి వేమన సరళమైన పద్య రూపంలో సమాజంలోని సాంఘిక అసమానతలు, ఆర్థిక వ్యత్యాసాలు, విగ్రహారాధన, మూఢ విశ్వాసాలు, సామాన్యులకు అర్థమయ్యే విధంగా అందించి సమాజ మార్పుకు తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు.పతనమవుతున్న విలువలు కళ్ళకు కట్టినట్లు చెప్పారన్నారు. వాటి విలువలు కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సమాజంలోని కుళ్ళు సాధారణ భావజాలంతో అందించి సామాజిక మార్పు కోరిన ప్రజాకవి విశ్వకవి యోగివేమన అందరికి ఆదర్శమన్నారు. పండిత, పామరులకు అర్థమయ్యే రీతిలో ఆటవెలది చందస్సులో పద్యాలను శతకంగా రాసిన ప్రజాకవి. సామాజిక చైతన్యం, స్ఫూర్తి నింపిన విశ్వకవి వేమన అన్నారు. ఈ కార్యక్రమాల్లో వైసిపి నాయకులు వేణురెడ్డి, మాజీ కౌన్సిలర్ నాగభూషణ రెడ్డి, శివశంకర్ రెడ్డి, రమేష్ రెడ్డి. శ్రీ ప్రబోధానంద యోగేశ్వర స్వాముల శిష్యులు ముద్దిరెడ్డిపల్లిలో వేమన విగ్రహంతో ఊరేగింపు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వేణుగోపాల్ రెడ్డి, చలివెందుల సర్పంచ్ ఉపేంద్ర రెడ్డి, బాలంపల్లి సర్పంచ్ అశ్వర్థనారాయణ రెడ్డి, లేపాక్షి జెడ్పిటిసి బాణాల శ్రీనివాస రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు వెంకటరామి రెడ్డి, కొండూరు బ్రహ్మానంద రెడ్డి. చైతన్య గంగిరెడ్డి, ఉపాధ్యాయులు ఈశ్వర రెడ్డి, కొటిపి బసిరెడ్డి, కొటిపి హనుమంత రెడ్డి, గ్రామ పెద్దలు శ్రీనివాస రెడ్డి, చిన్నా రెడ్డితో పాటు పెద్ద ఎత్తున రెడ్డి సోదరులు పాల్గొన్నారు.

# వేమన పద్యాలు.. సామాజిక చైతన్య దీపికలు

**- జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ**



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
ప్రజాకవి, సంఘ సంస్కర్త యోగి వేమన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని.. ఆయన పద్యాలు సామాజిక చైతన్యానికి ప్రతీకలు అని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ అన్నారు.సోమవారం యోగి వేమన జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులతో కలిసి యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సామాజిక చైతన్యంతో కూడిన వేమన పద్యాల సాహిత్య ఔన్నత్యాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జేసీ ఇలక్కియ మాట్లాడుతూ సమాజంలోని వివిధ సమస్యలను భిన్న కోణాల్లో స్పృశించి.. వేమన తన పద్యాల్లో విలువలను చొప్పించారని పేర్కొన్నారు. నేటి తరానికి యోగి వేమన జీవితం, శతక సాహిత్యం గురించి అవగాహన పెంపొందించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సరళ భాషలో, ఉదాహరణలతో వేమన పద్యాలు ప్రతి ఒక్కరి హృదయాలను స్పందింపజేస్తాయని జేసీ ఇలక్కియ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సంతృప్తే పనితీరుకు గీటురాయి



**- ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి**
**- జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 133 అర్జీలు**
**- జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిబద్ధతతో, నాణ్యతతో పరిష్కరించాలని.. అర్జీదారుల సంతృప్తే అధికారుల పనితీరుకు గీటురాయని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు.సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రెవెన్యూ క్లినిక్, శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో నాన్ రెవెన్యూ పీజీఆర్ఎస్ అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తదితరులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. 62 రెవెన్యూ అర్జీలు, 71 రెవెన్యూ యేతర అర్జీలు కలిపి మొత్తం 133 అర్జీలు వచ్చాయి. రెవెన్యూ యేతర అర్జీల్లో పురపాలక శాఖకు 18, పంచాయతీరాజ్ శాఖకు 16, పోలీసు శాఖకు 16, డీఆర్‌డీఏకు 4, పౌర సరఫరాల శాఖకు మూడు అర్జీలు వచ్చాయి. విద్య, ఆరోగ్యం, గృహ నిర్మాణం, రహదారులు-భవనాల శాఖలకు రెండు చొప్పున అర్జీలు రాగా డ్వామా, ఇరిగేషన్, విభిన్న ప్రతిభావంతులు, లేబర్, ఖజనా, పర్యాటకం, రవాణా శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టిపెట్టి క్షేత్రస్థాయి అధికారులతో పటిష్ట సమన్వయంతో జాప్యానికి తావులేకుండా పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి, క్షేత్రస్థాయి అధికారుల సహకారంతో నిర్దేశ గడువులోగా అర్జీలు పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ సూచించారు.నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# షేక్ హిమావలి ఆధ్వర్యంలో 200ల మంది పేదలకు చలి కిట్లు వితరణ



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
విజయవాడ రూరల్ వైఎస్ఆర్ కాలనీలో పదవ సెగ్మెంట్ ఎంపీటీసీ (వైఎస్సార్ సీపీ) షేక్ హిమావలి ఆధ్వర్యంలో 200 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ ఆదివారం చేయడం జరిగింది. దాతలు దనీష్ ముస్లాం ఏఐడి, జకాత్ ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారి సహకారంతో కాలనీలో నివాసం ఉంటున్న 200మంది పేదలకు కులమతాలకు అతీతంగా పంపిణీ చేయడం జరిగింది.. గత కొన్ని రోజులుగా యువకులను సైతం చలి వణికిస్తున్న నేపథ్యంలో చలి నివారణ కిట్లు... రగ్గు, గ్లౌజులు, తలకు నూలు టోపీ, చలికోటు సుమారు ఒకొక్క కిట్టు రూ.3వేలు విలువ చేసే కిట్లను పంపిణీ చేశారు.చలికి కనీసం రూ.500లు పెట్టి సరైన దుప్పటి కొనుగోలు చేసుకులేని నిరుపేద స్థితిలో ఉన్న ప్రజలకు ఈ బృహత్తర కార్యక్రమం చేప ట్టిన హిమావలి కి, దనీష్ ము స్లాం ట్రస్ట్ యాజమాన్యానికి ప్రజలందరూ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.



ప్రజాభూమి
ఏలూరు, పశ్చిమగోదావరి 4
మంగళవారం 20, జనవరి 2026

## నేడు జీలుగుమిల్లిలో
# 'జనవాణి' - ప్రజా సమస్యల పరిష్కార వేదిక.

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండల కేంద్రంలో నేడు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న గ్రౌండ్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జనవాణి' కార్యక్రమం నిర్వహించనున్నట్లు పోలవరం శాసనసభ్యులు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలు తమ వ్యక్తిగత, గ్రామ స్థాయి సమస్యలు, అభివృద్ధి సంబంధిత అంశాలపై నేరుగా అర్జీలు సమర్పించే అవకాశం కల్పించబడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, సంబంధిత అధికారులతో సమన్వ యం చేసుకుంటూ త్వరిత పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే 'జనవాణి' ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలను అధి కారుల దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే మండలంలోని కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలకు పరిష్కారం – ప్రజలతోనే పాలన అనే దిశగా 'జనవాణి' కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు.

# నిబద్ధత కలిగిన నాయకుడు కోటేశ్వరరావు
## - మంత్రి కొలుసు పార్థసారథి



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు స్వర్గీయ మల్లవల్లి కోటేశ్వరరావు దశదినకర్మ కార్యక్రమానికి రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కోటేశ్వరరావు పార్టీ బలోపేతానికి, పేద ప్రజల సేవకు అంకితభావంతో పనిచేసిన నిబద్ధత కలిగిన నాయకుడని కొనియాడుతూ, ఆయన మరణం పార్టీకి మరియు మండల ప్రజలకు తీరని లోటని పేర్కొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో ఆగిరిపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నక్కన బోయిన వేణు, చిట్టినేని శివ రామకృష్ణ, ఆరేపల్లి శ్రీనివాసరావు, కొవ్వలి బాబురావు కూటమి నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించం
## -ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ఒకపక్క అభివృద్ధి, మరోపక్క సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఇదేలక్ష్యంతో ప్రజాసమస్యల పరిష్కారంపై కూడా ప్రత్యేక దృష్టిసారించినట్లు ఆయన స్పష్టం చేశారు. ఏలూరులోని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజలకు అందుబాటులో ఉన్న ఆయన తనను కలిసేందుకు విచ్చేసిన వారి నుండి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. అనంతరం ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇదేసమయంలో ఒక విభిన్న ప్రతిభావంతునికి ట్రైసైకిల్‌ను ఎమ్మెల్యే చంటి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలకు మేలు చేయాలనే సదాలోచనతోనే ముందుకెళ్తున్నట్లు స్పష్టం చేశారు. ఈక్రమంలో ప్రజలందరి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ వస్తున్నానన్న ఆయన రానున్న రోజుల్లో మరిన్ని ప్రజాసమస్యలకు చెల్లుచీటి ఇవ్వనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం,టిడిపి జిల్లా మీడియా కో - ఆర్డినేటర్ చల్లా వెంకట సత్యవరప్రసాదరావు, పార్టీ నాయకులు బెల్లపుకొండ కిషోర్ పాల్గొన్నారు.

# దళితులు, క్రైస్తవులకు నిరంతరం సేవ చేయాలన్నదే నా తపన

- మంత్రి రామానాయుడు.
- పాలకొల్లులో కోటి 80 లక్షలతో క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



దళితులు, క్రైస్తవులు, మైనార్టీ వర్గాలకు సేవ చేయాలనే కోరిక నిరంతరం ఉంటుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో 27వ వార్డులో కోటి 80 లక్షలతో క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ముందుగా 27వ వార్డు బద్దేవారి పేటలో పూలపల్లి ఛానల్ పై రూ 30 లక్షలతో కల్వర్టు నిర్మాణ పనులకు, మరో కోటి 50 లక్షలతో క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ సుందరీకరణ, అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో పుట్టుక, చనిపోవడం వంటివి ఎంతో పవిత్రమైనవి అన్నారు. పుట్టినరోజును ఏ విధంగా వేడుక చేసుకుంటున్నామో, ఆఖరి మజిలీ స్మశానానికి వెళ్లేటప్పుడు కూడా అదే విధంగా ఉండాలనే ఉద్దేశంతోనే క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ ను సుందర వనం గాను, అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చానన్నారు. 2014 లో ఎమ్మెల్యేగా పాలకొల్లులో హిందూ స్మశాన వాటికను ఎంతో సుందరీ కరణగా తీర్చిదిద్దానని, ఆ తరువాత క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ చేద్దామనుకున్నా ప్రభుత్వం మారడంతో నిధులు తీసుకురాలేకపోయాను అన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేసేందుకు అవకాశం వచ్చింది అన్నారు. పాలకొల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందంజలోకి తీసుకెళ్లాలని అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. టిడిపి ప్రభుత్వంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 180 కోట్లతో పాలకొల్లు నియోజకవర్గంలో ఎస్సీ ప్రాంతాల అభివృద్ధికి వెచ్చించగా గత వైసిపి ప్రభుత్వంలో నిధులను పక్కదారికి మళ్ళించారన్నారు. పాలకొల్లులో ముస్లిం షాది ఖానా, మూడు కోట్లతో గౌడ శెట్టిబలిజ కళ్యాణ మండపం, 75 లక్షలతో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లలో అబద్ధ పనులు జరుగుతున్నాయి అన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని, నాయకుడిని ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు.పాస్టర్ సనమండ ఎబినేజర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా అభివృద్ధికి నోచుకోలేని క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ ను ఏ నాయకుడు పట్టించుకోలేదని, తొలిసారిగా మంత్రి రామానాయుడు మా పట్ల ఉన్న అభిమానంతో, ప్రేమతో కోటి 80 లక్షల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నందుకు అందరి తరపున కృతజ్ఞతలు వ్యక్తం చేస్తున్నానన్నారు.కమీషనర్ విజయసారధి, నాయకులు పెచెట్టి బాబు, బోనం చిన బాబు, తులారామ లింగేశ్వర్రావు,తదితరులు పాల్గొన్నారు.

## 2026 మార్చి 13, 14, 15 తేదీలలో
# పాలకొల్లులో 17వ జాతీయస్థాయి నాటికల పోటీలు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు కళాపరిషత్ ఆధ్వర్యంలో 2026 మార్చి 13, 14, 15 తేదీలలో పాలకొల్లు లో 17వ జాతీయస్థాయి నాటికల పోటీలు నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షులు కేవీ కృష్ణ వర్మ, కార్యదర్శి జక్కంపూడి కుమార్ తెలిపారు. ఈ పోటీల్లో మొత్తం 8 నాటికలు ప్రదర్శించబడనున్నాయని వారు పేర్కొన్నారు.

13-3-2026 - శుక్రవారం

1. అరవింద ఆర్ట్స్, తాడేపల్లి
" దేవుణ్ణి చూశా
రచన: వై. భాస్కరరావు
దర్శకత్వం: గంగోత్రి సాయి
2. ఉషోదయ కళానికేతన్, కట్రపాడు -
" మంచి మనసులు
రచన, దర్శకత్వం: చెరుకూరు సాంబశివరావు

14-3-2026 - శనివారం

3. సాంస్కృతిక సమితి, విజయవాడ - " మమ్మల్ని బతకనివ్వండి
రచన, దర్శకత్వం: సుఖమంచి కోటేశ్వరరావు
4. చైతన్య కళాభారతి, కరీంనగర్ --
" ఖరీదైన జైళ్ళు"
రచన: పరమాత్ముని శివరాం
దర్శకత్వం: మంచాల రమేష్
5. పరమాత్ముని ఆర్ట్స్, హైదరాబాద్ --
" ఎ క్క డో ఏదో "
రచన, దర్శకత్వం: పరమాత్ముని శివరాం

15-3-2026 - ఆదివారం

6. అభినయ ఆర్ట్స్, గుంటూరు-' స హా న"
రచన: స్నిగ్ధ
దర్శకత్వం: ఎన్. రవీందర్ రెడ్డి
7. గోవాడ క్రియేషన్స్, హైదరాబాద్ -
" అమ్మ చెక్కిన బొమ్మ"
రచన: జ్యోతిరాజ్ బీశెట్టి
దర్శకత్వం: డాక్టర్ గోవాడ వెంకట్
8. హర్ష క్రియేషన్స్, విజయవాడ -
" భువి కోరని భ్రమణం"
(ప్రత్యేక ప్రదర్శన)
రచన: తాళాబత్తుల వెంకటేశ్వరరావు
దర్శకత్వం: కత్తి శ్యాం ప్రసాద్

ఈ నాటికలన్నీ ప్రేక్షకులను ఆలోచింపజేసే విధంగా ప్రదర్శించబడతాయని గౌరవ అధ్యక్షులు మేడికొండ శ్రీనివాస్ చౌదరి , వ్యవస్థాపక కార్యదర్శి మానాపురం సత్యనారాయణ తెలిపారు.

# ఈ-పంట నమోదు తప్పనిసరి



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

వడ్లమాను గ్రామంలో సోమవారం ఈ-పంట నమోదు ప్రక్రియను మండల వ్యవసాయాధికారి జె.భవాని పరిశీలించారు. రబీ సీజన్‌లో సాగు చేస్తున్న ప్రతి రైతు తమ పంటలను తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాల ద్వారా నమోదు చేయించుకోవాలని ఆమె సూచించారు. నమోదు అనంతరం పంట వివరాలు మీ ద్వారా రైతులకు చేరుతాయని, వాటిని పరిశీలించి ధృవీకరించాలని కోరారు. ఈ-పంట నమోదు ఆధారంగానే ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, పరిహారాలు అందుతాయని భవాని తెలిపారు.

# చంద్రప్రభ వాహనారూఢుడై శోభనాచల శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దివ్య విహారం


ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామస్థిత శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహ స్వామివారి మాఘ మాస రథసప్తమి మహోత్సవాలు సోమవారము మంగళప్రదముగా ఆరంభమయ్యినవి. ప్రాతఃకాలమున సుప్రభాతసేవ అనంతరం నవకలశ సమేత పంచామృతాభిషేకము, అష్టోత్తర శతనామ తులసీదళార్చన, మహా మంగళహారతులు శాస్త్రోక్తముగా నిర్వహింపబడ్డవి. రాజ్యలక్ష్మీ అమ్మవారికి రజత పుష్పార్చన సమర్పింపగా అర్చకులు వేదాంతం శేషబాబు, గుడిపూ డి అనంతకృష్ణులు వేదఘోషల నడుమ తీర్థప్రసాద వినియోగమును భక్తులకు కల్పించారు. ఈ విషయములను ఆలయ కార్యనిర్వహణాధికారి సిహెచ్ సాయి తెలియజేశారు.సాయంత్ర వేళ స్వామివారిని మహామంగళవాయిద్య ఘోషల మధ్య పెద్దకొతాయిలోని కళ్యాణ మండపమునకు ఆహ్వానించి పెండ్లికుమారోత్సవము భక్తిశ్రద్ధలతో వైభవోపేతముగా నిర్వహించిరి. అనంతరం చంద్రప్రభ వాహనారూఢుడై దివ్య అలంకార భూషితుడై స్వామివారు గ్రామ మాడవీధులలో విహరించగా భక్తజన సమూహము హర్షనినాదములతో దర్శన భాగ్యమును పొందిరి. వేదపారాయణ, మంగళవాయిద్య, హారతుల నడుమ జరిగిన ఈ గ్రామోత్సవము ఆధ్యాత్మిక రసానుభూతిని పంచెను.ఆలయ వంశపారంపర్య ధర్మకర్త, మాజీ ఎమ్మెల్యే మేక ప్రతాప్ అప్పారావు స్వామిసేవలో భాగమై పట్టు వస్త్ర సమర్పణ చేయిరి. ఈఓ సిహెచ్ సాయి పర్యవేక్షణలో జరిగిన ఈ మహోత్సవమునకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీ నరసింహుని కృపాకటాక్షమును పొందిరి.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీలను సత్కరించిన జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి

మర్యాదపూర్వకంగా కలిసిన కర్రి గోవింద కృష్ణారెడ్డి, బొక్కా నందిని శివ కళ్యాణి.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గానికి చెందిన కర్రి వెంకట గోవింద కృష్ణారెడ్డి, బొక్కా నందిని శివ కళ్యాణి లు రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీలుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు రావులపాలెం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జగ్గిరెడ్డి నూతనంగా నియమితులైన లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీలకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి లీగల్ సెల్ కీలక పాత్ర పోషిస్తుందని, రాష్ట్ర స్థాయిలో పార్టీకి న్యాయపరమైన బలం చేకూర్చే బాధ్యతను నూతన జాయింట్ సెక్రెటరీలు సమర్థవంతంగా నిర్వహిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 21 ఫిర్యాదుల స్వీకరణ
## సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆదేశాలు.

ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ



కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ మొత్తం 21 ఫిర్యాదులను సోమవారం స్వీకరించారు.వాటిలో భూ తగాదాలు- 6, కుటుంబ కలహాలు- 6, ఇతర విభాగాలకు చెందినవి-9గా గుర్తించబడ్డాయి.ఈ సందర్భంగా ఎస్పీ జి. బిందు మాధవ్ సంబంధిత అధికారులను ఆదేశిస్తూ, "ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని, 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలి అని, చేపట్టిన చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలి"అని సూచించారు.

ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యల ను శ్రద్ధగా విన్న ఎస్పీ "ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యం. ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో కాకినాడ జిల్లా పోలీసులు పూర్తి శ్రద్ధ తో పని చేస్తున్నారని తెలిపారు.

## పాలకొల్లు శృంగేరి శంకర మఠం,
# వెంకటేశ్వర ఆలయ సముదాయం పునరుద్ధరణకు కళా మండపం నిర్మాణానికి అనుమతి

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



శృంగేరి శంకర మఠం కంటేశ్వర, వెంకటేశ్వర దేవాలయాల సముదాయం, నూతనంగా ఏర్పడిన కార్యనిర్వాహక కమిటీ సమావేశం సోమవారం, 2026 జనవరి 19వ తేదీన దేవాలయ సముదాయంలో జరిగింది. ఈ కమిటీకి గౌరవ అధ్యకులుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి సి.వై. సోమయాజులు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. సమావేశాన్ని నిర్వహించారు. ధర్మాధికారి కలగ గున్నేశ్వరరావు పాలకొల్లులోని శృంగేరి శంకర మఠం ధర్మాధికారి కలగ వి.ఎస్. ఎస్.ఎస్. గున్నేశ్వరరావు గారు ఇటీవ శృంగేరిని సందర్శించి, శృంగేరి సంస్థానం యొక్క సీఈఓ మరియు నిర్వాహకులు పి. ఎ. మురళి తోను శ్రీ శృంగేరి మహాసన్నిధానం మరియు శ్రీ సన్నిధానం స్వామిజీల తోను పాలకొల్లులోని శ్రీ శృంగా శంకర మఠం గురించి వివరంగా చర్చించారు. శ్రీ శృంగేరి మహాసన్నిధానం మరియు శ్రీ శశ్రీ సన్నిధానం స్వామిజీలు పాలకొల్లు ఆలయ సముదాయం పునరుద్ధరణకు దయతో ఆమోదం తెలిపి, కళా మండపం నిర్మాణానికి అనుమతి ఇచ్చారు. ఈ పనులన్నింటికి సుమారు రూ.10 కోట్లు ఖం అవుతుందని ప్రాథమిక అంచనా వేశారు. శ్రీ శృంగేరి మహాసన్నిధానం మరియు శ్రీ సన్నిధా స్వామిజీలు ఈ బృహత్తరమైన మరియు విశిష్టమైన ప్రాజెక్టుకు తమ ఆశీస్సులు మరియు మద్దతు తెలియజేశారు. ఈ సమావేశంలో, ప్రజల నుండి మరియు భక్తుల నుండి సాధ్యమైనంత విరాట సేకరించడానికి కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఇలాంటి విరాళాల కోసం దక్షిణామ్నాయ శ సంస్థానం, శృంగేరి పూర్తి పన్ను మినహాయింపు 80+ సర్టిఫికేట్ను ఏర్పాటు చేస్తారు.పాలకొల్లులోని శ్రీ శృంగేరి శంకర మఠం, అడ్మినిస్ట్రేటివ్ కమిటీ సభ్యులు చావలి యజ్ఞేశ్వర సోమయా (న్యాయమూర్తి, హైకోర్టు), వెంకట సూర్య సత్య సుబ్రహ్మణ్య గున్నేశ్వర రావు (ధర్మాధికారి), రంగరాజు, తటవర్తి కృష్ణ మూర్తి, భూపతిరాజు వెంకటపతి రాజు, డా. గణేశ్వర సూర్యనారాయణ మూ భద్ర అచ్చయ్య శాస్త్రి, సమావేశంలో ప్రాజెక్టులోని వివిధ అంశాలను విధి విధానాలు చర్చించారు.

## మీడియాకు కృతజ్ఞతలు తెలిపిన
# రంగంపేట పోలీస్ కానిస్టేబుల్ జయ శాంతి

ప్రజా భూమి ప్రతినిధి-సామర్లకోట



విధి నిర్వహణలో ఏ పరిధి అడ్డంకి కాదని నిరూపిస్తూ చంటి బిడ్డను చంకన ఎత్తుకొని ట్రాఫిక్కును క్లియర్ చేసే విషయంలో రంగంపేట పోలీస్ స్టేషన్ కు చెందిన మహిళా ఏ జయ శాంతి జిల్లా ఎస్పీ నుంచి రివార్డు పొందున విషయం తెలిసిందే. అయితే ఈ రివార్డు రావడానికి కారణమైన జర్నలిస్ట్ "బ్రేకింగ్ న్యూస్ అధినేత నూతాటి అశోక్ ను సోమవారం సామర్లకోటలో ఉన్న ఆయన కార్యాలయంలో కానిస్టేబుల్ జయ శాంతి కృతజ్ఞత పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ జయ శాంతిని బ్రేకింగ్ న్యూస్ అశోక్ సాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ జయ శాంతి మాట్లాడుతూ వాస్తవానికి ట్రాఫిక్ క్లియర్ చేసే విషయంలో తన వీడియోలు తీస్తూ సహకరించిన వ్యక్తి జర్నలిస్ట్ అని తనకు అసలు తెలియదు అన్నారు. ఆయనతోపాటు సామర్లకోట పట్టణంలోని మీడియా అంతా తనకు సపోర్టుగా వార్తా కథనాలు ప్రచురించడంతో ఊహించని విధంగా జిల్లా ఎస్పీ తనకు రివార్డు ప్రకటించడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. పేరు కోసం తాను సేవలు అందించలేదని కాకినాడ సామర్లకోట కెనాల్ రోడ్ లో నిలిచిపోయిన ట్రాఫిక్ లో 108 అంబులెన్స్ చిక్కుకుపోవడంతో దానిలో ఉన్న పేషెంట్ ను రక్షించాలని ఉద్దేశంతోనే తనది సామర్లకోట పరిధి కాకపోయినా, ఉద్యోగ విధులు ముగించుకుని వెళుతున్నా కొద్దిపాటి సేవలను అందించినటి ఆమె తెలిపారు. మీడియా సహకారంతో ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ తన ఇన్స్టాగ్రామ్ లో ట్వీట్ చేయడం అలాగే పార్లమెంటు సభ్యులు సానా సతీష్ బాబు స్వయంగా ఫోన్ చేసి అభినందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నా విషయంలో పూర్తి సహకారం అందించి ప్రోత్సహించిన మీడియా మిత్రులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్టు మహిళ కానిస్టేబుల్ జయశాంతి తెలిపారు.

ప్రజాభూమి



# ఆరోగ్యాంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలు క్యాంపు కార్యాలయంలో 35 మంది బాధితులకు రూ.22.07 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాలు పంపిణీ చేసిన మంత్రి దుర్గేష్
- ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి క్రింద 591 మందికి రూ.4.31 కోట్ల లబ్ధి చేకూర్చామని మంత్రి దుర్గేష్ వెల్లడి
- ఆపత్కాలంలో నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఆపన్న హస్తం అందిస్తోందని తెలిపిన మంత్రి దుర్గేష్



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

పేదల సంక్షేమమే ధ్యేయంగా, ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం నిడదవోలు క్యాంపు కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా నిడదవోలు నియోజకవర్గంలో అనారోగ్యం బారిన పడిన 35 మంది బాధితులకు రూ.22,07,999 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాలు పంపిణీ పంపిణీ చేశారు. అందులో 33 మందికి రూ.14,07,471 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పున ఇద్దరికి రూ. 8 లక్షల విలువైన ఎల్ వోసీ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సీఎం ఆర్ఎఫ్ పేదలకు వరం అని, ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద 591 మందికి 4 కోట్ల 31 లక్షల 25 వేల 824 రూపాయల లబ్ధి చేకూర్చామని వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు, కూటమి ప్రభుత్వానికి మంత్రి కందుల దుర్గేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంత్రి దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందన్నారు. హెల్దీ, వెల్దీ, హ్యాపీ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ఉండాలని సీఎం చంద్రబాబునాయుడు ఆలోచన అని, ఈ క్రమంలోనే ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ ఆరోగ్యాంధ్రప్రదేశ్ కు బాటలు వేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ పాలన నడుస్తోందని, అద్భుత ప్రగతి దిశగా ఏపీ అడుగులు వేస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, స్త్రీశక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్, తల్లికి వందనం, మెగా డీఎస్సీ తదితర సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చామన్నారు. తద్వారా కోట్లాది మంది ప్రజలకు లబ్ధి చేకూర్చామన్నారు. పర్యాటకం, ఐటీ తదితర రంగాల్లో విశేష పెట్టబడులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. పేద ప్రజలకు ఆరోగ్యవంతమైన జీవితం కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇప్పటికే రూపొందించుకున్న చక్కటి ప్రణాళికతో నిడదవోలు నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఏడాదిన్నర కాలంలో అన్ని వర్గాలకు ఉపయోగపడేలా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజానీకాన్ని కోరారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు చేస్తున్న ప్రయత్నాలకు అందరూ సహకరించాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

# ప్రతీ అర్జీని సకాలంలో నిబద్ధతతో పరిష్కరించాలి

## కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్.

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ప్రజా సంతృప్తే సేవల్లో నాణ్యతకు గీటురాయని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అన్నారు. సోమ వారం స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో అర్జీలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ ప్రసంగి స్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన ప్రతి ఆర్జీని సకాలంలో నిబద్ధతతో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజాస్వామ్య పాలనకు నిద ర్శనంగా అర్జీల పరిష్కార సరళి ఉండాలన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను ప్రతి సమస్యకు పరిష్కారం నిబంధనల మేరకు చూపేలా అధికారులు సిబ్బంది బాధ్యతతో వ్యవహరించాలన్నారు. అర్జీదారులకు నాణ్యత తో కూడిన సేవలు అందించి ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజలలో విశ్వసనీయతను పెంపొందించాలన్నారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించరాదని ఆయన స్పష్టం చేశారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికకు హాజరైన అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారం లభించేలా కృషి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. అర్జీదారులతో సంబంధిత అధికారులు నేరుగా మాట్లా డాలని తెలిపారు. సరైన విధంగా ఎండార్స్మెంట్లు ఇవ్వాలని, అర్జీదారులతో మర్యాదపూర్వక ప్రవర్తనతో వ్యవహరిస్తూ మంచి ఫీడ్బ్యాక్ వచ్చేలా చిత్తశుద్ధి, క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. ఫిర్యాదుల ఆడిటింగ్ సక్రమంగా పూర్తి చేయాలని, సమస్య పరిష్కార అధికారి స్వయంగా ఎండార్స్మెంట్ ఇవ్వాలని తెలిపారు. అర్జీదారుల నుంచి వచ్చిన ప్రతి ఫీడ్ బ్యాక్ ను నిశితంగా పరిశీలించి సంబంధిత అధికారికి సూచనలు జారీ చేశారు. సోమవారం నిర్వహించిన ప్రజా



సమస్యల పరిష్కార వేదికలో మొత్తం 160 అర్జీలు అందాయన్నారు. ఐగాట్ కర్మయోగి శిక్షణను పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలలో నిర్దేశిత లక్ష్యాలను చేరు కోవాలని వినతుల పరిష్కార సరళిని వేగవంతం చేయాలన్నారు ఆర్ టి జి ఎస్ పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ ఆఫీస్ ద్వారానే ఇకపై ఫైళ్లను సమర్పించాల న్నారు. కేపిఐ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. జిల్లా జాయింట్ కలె క్టర్ టి.నిశాంతి ప్రసంగిస్తూ రెవెన్యూ సమ స్యల వేగ వంత పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్లు దోహద పడతాయన్నారు. ఫిర్యాదులను వేగంగా నాణ్య తతో పరిష్కరించేందుకు వీలుగా క్లినిక్లు ఉపకరిస్తాయన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగు ణంగా రెవెన్యూ ఫిర్యాదులను వేగంగా, నాణ్యతతో పరిష్కరించేందుకు రెవెన్యూ క్లినిక్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి సోమవారం రిజిస్ట్రేషన్ కౌంటర్లో సరైన విదంగా అర్జీల నమోదు, రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. అర్జీదారులు సమర్పించిన ధ్రువపత్రాలను పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవ సరమైన పత్రాలను ఇవ్వాల్సిందిగా పిటిషనరు మార్గ నిర్దేశం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డిఆంకే మాధవి, డ్వామా పిడి ఎస్ మధుసూదన్ సమగ్ర శిక్ష ఏపీసి జి మమ్మీ, డి ఎల్ డి ఓ లు రాజేశ్వరరావు వేణుగోపాల్ జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

### నవగ్రహ పూజలకు తోట పృధ్వీరాజ్ కలస్థాపన

ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం మండలం విలసవిల్లి గ్రామంలో ప్రధాన అర్చకులు మున్నంగి రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో నేటినుండి నెల రోజుల పాటు నక్షత్ర నవగ్రహపూర్వక మహాసౌర యాగం 9వ వార్షికోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమాన్ని ప్రతియెట ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కుటుంబీకులు ప్రారంభించడం ఆనవాయితీ కావడంతో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తనయుడు తోట పృధ్వీరాజ్ సోమవారం కలస్థాపన చేశారు. దీనితోపాటు రాజ్యశ్యామల యాగం, చండీ హోమాలు కూడా ప్రతిరోజు జరగను న్నాయనీ నిర్వాహ కులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్, ర్యాలీ బుజ్జి, కోలా యేసు, బల్ల సతీష్, కడియం సత్యనారా యణ, నందుల సత్య, ఆశపు వీరభద్రరావు, ఆకుల సుబ్రహ్మణ్యం, నందుల ఆదినారాయ ణ, నందుల మల్లేష్, ఉంగరాల నాగే శ్వరరావు, ఆకుల సురేంద్ర, పేరాబత్తుల రామారావు, గిరీష్, ముఖేష్, శివ, గణపతి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి నాయకులకు దోపిడీకి అడ్డాగా వాడపల్లి దేవస్థానం

- నకిలీ టికెట్ల స్కాంపై సమగ్ర విచారణ జరపాలి.
- కూటమి ప్రభుత్వంపై వైసీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి తీవ్ర విమర్శలు.

ప్రజాభూమి ప్రతినిధి-ఆత్రేయపురం

ఆత్రేయపురం - వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కూటమి ప్రభుత్వ దోపిడీకి అడ్డాగా మారిందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. రావులపాలెం వైసీపీ క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వాడపల్లి ఆలయ ప్రతిష్ఠను కూటమి ప్రభుత్వం కావాలనే దెబ్బతీస్తోందని ఆరోపించారు. నకిలీ టికెట్ల వివాదంలో కేవలం ఒకరిపై మాత్రమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, మిగతా బాధ్యులను కాపాడటం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో ప్రభుత్వం



ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వాడపల్లిలో ఎమ్మెల్యే కి కావల్సిన వ్యక్తులకు పని చేసినా, చెయ్యక పోయినా నెల నెలా జీతాలు ఇవ్వడమేంటని ప్రశ్నించారు. కొంతమంది దొంగలను దొడ్డిదారిలో గుడిలోకి తీసుకొచ్చి శ్రీవారి ఆదాయాన్ని దోచేస్తున్నారన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా చర్యలు జరుగుతున్నప్పటికీ సనాతన ధర్మ పరిరక్షకులమని చెప్పుకునే నేతలు, ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే వైసీపీ తరఫున నిరంతరం ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా ఈనెల 11,12,13 తేదీల్లో ఆత్రేయపురం సంక్రాంతి సంబరాల పేరుతో జరిగిన ఆర్థిక దోపిడీపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిధుల నుంచి ఎంత వచ్చింది? చందాల రూపంలో ఎంత వసూలు చేశారు? అన్న పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. ప్రభుత్వం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో అధికారులు ప్రోటోకాల్ను పాటించలేదని ఆరోపించారు. స్థానికంగా ఉన్న ఎంపీపీ, జడ్పీటీసీ వంటి ప్రజాప్రతినిధులకు ఇవ్వాల్సిన గౌరవం ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఈ సమావేశంలో పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ జాతీయ అధ్యక్షునిగా నితిన్ నబిన్ ఏకగ్రీవ ఎన్నిక

## హర్షం వ్యక్తం చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట - భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షునిగా నితిన్ నబిన్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం నితిన్ నబిన్కు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుని ఎంపికకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రక్రియలో నితిన్ నబిన్ తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ నాయకులు జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ తదితర ప్రముఖ నేతలు హాజరయ్యారు. నితిన్ నబిన్ అభ్యర్థిత్వానికి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి విస్తృత మద్దతు లభించింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు నామినేషన్లు దాఖలు చేస్తూ మద్దతు ప్రకటించారు. ఇతర అభ్యర్థులు



ఎవరూ నామినేషన్ వేయకపోవడంతో, జాతీయ రిటర్నింగ్ అధికారి కే. లక్ష్మణ్ నితిన్ నబిన్ను ఏకగ్రీవంగా బీజేపీ జాతీయ అధ్యక్షునిగా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా పాలూరి సత్యానందం మాట్లాడుతూ, నితిన్ నబిన్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం అవుతుందని, దేశవ్యాప్తంగా పార్టీని కొత్త శిఖరాలకు తీసుకెళ్లే సామర్థ్యం ఆయనకు ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. నూతన అధ్యక్షుడి నాయకత్వంలో పార్టీ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

### అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్నిఆపన్నహస్తంతో ఆదుకున్న జే.కే.సి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్.

ప్రజాభూమి ప్రతినిధి-ఏటపాక



నల్లకుంట పంచాయతీ పరిధిలోని రాఘవాపురం గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన కుటుం బం కొర్రి బాబు ఇల్లు ప్రమాదవశాత్తు శనివారం నాడు అగ్ని ప్రమాదానికి గురై కాలిపోయింది. బాధిత కుటుంబానికి ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జే.కే.సి. ట్రస్టు చైర్మన్ తెలుగు దేశం పార్టీ చింతూరు మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ సోమవారం బాధిత కుటుంబాన్ని సం దర్శించి వారి ఇంటి నిర్మాణానికి కావలసిన ఇనుప పైపులు సిమెంట్ రేకులు వితరణ చేసారు . అంతే కాకుండా 2 రగ్గులు,30 కేజీల బియ్యం కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో మం డల తెదేపా నాయకులు కణితి మధు, స్థానిక గ్రామ పెద్దలు కొమరం నాగేశ్వరరావు , సొందే దుర్గారావు, ఉయిక నాగేశ్వరరావు ,తెల్లం అనంతబాబు , పోడియం శ్రీను , పంద్రం కాంతమ్మ , మడకం సత్యం,శీలం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# జొన్నాడలో ఘనంగా వేమన జయంతి వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆలమూరు - భాషలో, భావంలో ప్రజలకు సాహిత్యాన్ని చేరువ చేసిన ఘనత యోగి వేమనదని జొన్నాడ రెడ్డి వేమన సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు మేడపాటి రామారెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు కొనియాడారు. వారి ఆధ్వర్యంలో ఆలమూరు మండలంలోని జొన్నాడలో సోమవారం వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా యోగి



వేమన నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ వేమన పద్యం ఒక టైనా రాని తెలుగువారు ఉండరని, తెలుగు జాతి ఉన్నంతకాలం వేమన పద్యాలు ప్రజల నాలుకలపై నిలిచే ఉంటాయన్నారు. అలాగే తెలుగు నేలపై నడయాడిన వేమన తెలుగు సాహిత్యానికి ఒక కొండగుర్తుగా నిలుస్తారని సమాజంలోని అన్ని అసమానతలు పోయి మనుషులు మానవీయంగా ఎదగాలని వేమన కోరారని అన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారంపూడి అప్పారెడ్డి, ద్వారంపూడి నాగేంద్ర సత్యనారయణ రెడ్డి (దొరబాబు), తాడి శ్రీనివాస రెడ్డి, సర్పంచ్ కట్ట శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాంద్ర నాగమోహన్ రెడ్డి, నల్లమిల్లి రామారెడ్డి, తాడి వెంకన్నబాబు, కర్రి గంగిరెడ్డి, ద్వారంపూడి సతీష్ రెడ్డి, మల్లిడి సూర్రెడ్డి, వెలగల మౌళి ప్రకాష్ రెడ్డి, నల్లమిల్లి జ్యోతిరెడ్డి, గొలుగూరి బుచ్చిరెడ్డి, తమనంపూడి ఈశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారి ఆలయంలో ముమ్మిడివరం ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల ప్రత్యేక పూజలు



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

ఆత్రేయపురం - ముమ్మిడివరం నియోజకవర్గ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) కుటుంబ సభ్యులు సోమవారం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అష్టోత్తరనామార్చన పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం వారు శ్రీ స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు స్వామి వారి ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం భక్తులతో ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.

## సామాజిక విప్లవకారుడు, ప్రజాకవి యోగి వేమన అందరికీ ఆదర్శప్రాయుడు

-జిల్లా ఎస్పీ రాహుల్ మీనా



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ కార్యాలయంలో యోగి వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి, దీప ప్రజ్వలన చేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. తెలుగు సాహిత్యంలో వేమన ఒక ధ్రువతార అని, తన పద్యాల ద్వారా సమాజంలోని అజ్ఞానాన్ని, మూఢనమ్మకాలను ఎండగట్టిన గొప్ప సంస్కర్త అని కొనియాడారు. అతి సామాన్యమైన భాషలో గూఢార్థాలను బోధించి, సమాజ హితాన్ని కోరిన ఏకైక కవి వేమన అని ఎస్పీ పేర్కొన్నారు. "విశ్వదాభిరామ వినుర వేమ" అనే మకుటంతో ఆయన రాసిన ప్రతి పద్యం ఒక నీతి శాస్త్రమని, మానవ సంబంధాల గురించి ఆయన చెప్పిన విషయాలు నేటికీ, ఏనాటికీ వర్తిస్తాయని తెలిపారు. సత్యం, నిష్కపటత్వం మరియు సామాజిక బాధ్యత అనే వేమన సిద్ధాంతాలను పోలీస్ సిబ్బంది తమ విధుల్లోనూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో జిల్లా ఎస్పీ తో పాటు ఏ వి ఆర్ పి బి ప్రసాద్, అడిషనల్ ఎస్పీ, సుబ్బరాజు, ఏఆర్ డి.ఎస్.పి పుల్లారావు, ఎస్ బి సి ఐతమ్మినాయుడు , సోషల్ మీడియా సి ఐ బ్రహ్మానందం, ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ పరిపాలనా విభాగం సిబ్బంది, ఏఆర్ పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి భరోసాగా సీఎం రిలీఫ్ ఫండ్

సీఎం రిలీఫ్ ఫండ్ తో పేద, మధ్యతరగతి వర్గాలకు ఆర్థిక చేయూత.
కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట - ప్రజారోగ్యానికి భరోసాగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని, సీఎం రిలీఫ్ ఫండ్ తో పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన రోగులకు ఆర్థికంగా చేయూత లభిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ అనేది పేదలకు అందని ద్రాక్షగా ఉండేదన్నారు. తమకు కావలసినవారికి మాత్రమే రిలీఫ్ ఫండ్ అందజేసేవారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలందరికీ మేలు జరుగుతుందన్నారు. అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, ఇటు ఇన్సూరెన్స్ కవర్ కాని రోగులకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన ముగ్గురికి (రెండు చెక్కులు, ఒక ఎల్వోసీ) రూ.97,339లు, రావులపాలెం మండలానికి చెందిన ఇద్దరికి రూ.2,21,845లు, కొత్తపేట మండలానికి చెందిన 4గురికి రూ.2,73,168లు, ఆలమూరు మండలానికి చెందిన 8మందికి (6 చెక్కులు, 2 ఎల్వోసీలు) రూ.12,25,559లు, మొత్తం 17 మందికి రూ.18,17,911లు విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం 20 జనవరి 2025


## ఎనిమిది గ్రామ పంచాయతీలకు ఈ-ఆటోలు అందజేత

- : ఈ-ఆటోల ద్వారా పారిశుధ్య నిర్వహణ పక్కాగా చేపట్టాలి

- : ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ..




ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా 8 ఎలక్ట్రికల్ శానిటేషన్ ఆటోలు జిల్లాకు రాగా, అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం వద్ద సోమవారం జిల్లా పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ శానిటేషన్ ఆటోలను ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా అందజేసిన ఎలక్ట్రికల్ శానిటేషన్ ఆటోలను ఉపయోగించుకుని ఆయా గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా చేపట్టాలన్నారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించాలన్నారు. జిల్లాలోని బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామ పంచాయతీకి, డి.హీరేహాల్ మండలం మురడి, అనంతపురం రూరల్ మండలం ప్రసన్నాయనపల్లి, కుందుర్పి, పుట్లూరు పంచాయతీలకు, నార్పల మండలం బొందలవాడ, శెట్టూరు మండలం ములకలేడు, కూడేరు మండలం కొర్రకోడు గ్రామ పంచాయతీలకు ఈ-ఆటోలు అందజేయడం జరిగిందని డిపిఓ తెలిపారు. త్వరలో జిల్లాకు మరో 100 ఈ-ఆటోలు రావడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు కలెక్టరేట్ లోని ఎనచవతీతీచసి భవనం వద్ద క్యాంటీన్ ని ఇంచార్జి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ శివశంకర్, ఆర్డబ్ల్యుఎస్ సురేష్, పంచాయతీ సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## బలవంతపు భూసేకరణను వెంటనే ఆపాలి

### రైతులు తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన



ప్రజా భూమి, లేపాక్షి:

రాష్ట్ర ప్రభుత్వం కొండూరు పంచాయతీ పరిధిలో పరిశ్రమల స్థాపన కోసం బలవంతంగా చేపట్టిన భూసేకరణను వెంటనే ఆపాలని కొండూరు గ్రామ రైతులు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. కొండూరు గ్రామ రైతు సోమశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, సిద్ధారెడ్డి, దళిత సంఘం నాయకులు గోపాలకృష్ణ, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతుల భూములను ప్రభుత్వం సేకరించాలన్నప్పుడు రైతులకు వ్యక్తిగత నోటీసులు ఇవ్వాలన్నారు. ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజా సేకరణ చేయాలన్నారు. 70 శాతం మంది రైతులు అంగీకరిస్తేనే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూములను సేకరించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలా కాకుండా పెనుకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి, తహసిల్దార్ పేరుతో ఈనెల ఆరవ తేదీన కొండూరు గ్రామ సచివాలయంలో నోటీసులు ప్రదర్శించడాన్ని ఖండించారు. దీనికి తోడు భూ యజమానులు డి పట్టా ఫారం, పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ నెంబరు 30 రోజులకు తహసిల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని ఆజ్ఞాపించడం మంచిది కాదన్నారు. రైతుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకోకుండా నోటీసులు జారీ చేయడం ఏంటని ప్రశ్నించారు. ప్రజాభిప్రాయ సేకరణ తర్వాతే భూసేకరణ ప్రక్రియ ప్రారంభించాలని పేర్కొన్నారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ కుమారస్వామి రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో రైతులు రాజగోపాల్ రెడ్డి, ఆదిరెడ్డి, గోపాల్ రెడ్డి, ఈశ్వరయ్య, రామచంద్ర, మహిళా రై తులు రూప, సుజాత,పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా వేమన జయంతి



ప్రజా భూమి, లేపాక్షి:

మండల కేంద్రమైన లేపాక్షి లోని రెడ్డి సంఘం కార్యాలయంలో రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షులు అంజన రెడ్డి ఆధ్వర్యంలో వేమన జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ సందర్భంగా రెడ్డి జేఏసీ నాయకులు మాట్లాడుతూ, యోగివేమన సమాజంలోని మూఢనమ్మకాలను నిర్మూలించేందుకు సంఘసంస్కర్తగా వాస్తవాలను ప్రజలకు తెలియపారన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖంగా జీవనం కొనసాగించేందుకు అవసరమైన పలు విషయాలను తెలియపరచాలన్నారు. నేటి యువత వేమన అడుగుజాడల్లో నడిచి సమాజానికి సేవ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలోహొరెడ్డి జేఏసీ సభ్యులుహొ భాస్కర్ రెడ్డి, గంగిరెడ్డి,శ్యాంప్రసాద్ రెడ్డి, తిప్పారెడ్డి,ప్రభాకర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, నంజి రెడ్డి, చరణ్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, ఆదినారాయణ రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీరామ రెడ్డి, అశ్వర్థ రెడ్డి, ఈశ్వర రెడ్డి, వెంకట రెడ్డి, మురళి రెడ్డి,నాగరాజు రెడ్డి, రామ లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లి 37వ వార్డులో రూ.92 కోట్ల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా సోమవారం సిమెంట్ రహదారి నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మె ల్యే నందమూరి బాలకృష్ణ పీఏ వీరయ్య, నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, పీఏ బాలాజీ, టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ టీడీపీ సీనియర్ నాయకులు నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తోందన్నారు. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ రహదారి పనులు పూర్తయితే స్థానిక ప్రజలకు రవాణా సమస్యలు తీరనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు మాజీ కౌన్సిలర్ బండారు బాలాజీ, 37వ వార్డు కౌన్సిలర్ మహాలక్ష్మి నాగేంద్ర, 18వ వార్డు కౌన్సిలర్ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యోగి వేమన జయంతి వేడుకలు..

- : యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఆరచవతీతీచ ఏ.మలోల, ఆర్డీఓలు, ఆయా శాఖల జిల్లా అధికారులు..





ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో యోగి వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యోగి వేమన చిత్రపటానికి ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఆరచవతీతీచ ఏ.మలోల, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, ఆర్డీఓలు కేశవనాయుడు, ఏబీవీఎస్బి శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, మల్లికార్జున, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, హౌసింగ్ పిడి శైలజ, డిఆర్డీఏ పిడి శైలజ, డిసిఓ అరుణకుమారి, ఆన్ సెట్ మేనేజర్ శ్రీనివాసులు, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, పర్యాటక శాఖ అధికారులు దీపక్, అయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగి వేమన తెలుగు సాహిత్యంలో అత్యంత ప్రసిద్ధమైన తత్త్వకవి అని అన్నారు. ఆయన 17వ శతాబ్దానికి చెందినవాడిగా భావిస్తారని, సామాన్య ప్రజలకు అర్థమయ్యే సరళమైన తెలుగు భాషలో లోతైన తాత్విక భావాలను చెప్పిన గొప్ప కవి యోగి వేమన అని పేర్కొన్నారు. మొదట ఆయన సాధారణ జీవితాన్ని గడిపినా, ఆధ్యాత్మిక మార్గాన్ని ఆశ్రయించిన తర్వాత యోగిగా మారారని, కులభేదం, మూఢనమ్మకాలు, ఆడంబరాలు, అజ్ఞానం వంటి వాటిని ఆయన తీవ్రంగా విమర్శించారన్నారు. వేమన రాసిన పద్యాలు ఎక్కువగా వేమన శతకముగా ప్రసిద్ధి చెందాయని, ఈ పద్యాలు నైతిక విలువలు, సమానత్వం, సత్యం, ఆత్మజ్ఞానం, మానవత్వం వంటి అంశాలను ప్రబోధిస్తాయని, ఆయన చెప్పిన బోధనలు నేటికీ ప్రజల్లో మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. సరళమైన భాష, సామాజిక సంస్కరణలపై దృష్టి, ఆధ్యాత్మిక తత్త్వబోధ, ప్రజల జీవితాలకు అన్వయించుకునే సందేశం వేమన కవిత్వం యొక్క ముఖ్యలక్షణం అన్నారు. యోగి వేమన తెలుగు ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించారని, ఆయన పద్యాలు కాలాతీతంగా నేటికీ సత్యం, ధర్మం, జ్ఞానం గురించి మనకు బోధిస్తున్నాయన్నారు. యోగి వేమన జయంతి తెలుగు సంస్కృతి, సాహిత్యంలో ఒక విశిష్టమైనదిగా నిలిచిందన్నారు.

# సామాజిక రుగ్మతలపై అభ్యుదయ గళం వేమన




ప్రజాభూమి, హిందూపురం టౌన్

చారిత్రక యుగంలో సమాజ చైతన్యం కోసం యోగిగా మారిన ఒక మహానుభావుడు యోగివేమన అని వక్తలు పేర్కొన్నారు. ప్రజాకవి వేమన జయంతి పురస్కరించుకుని స్థానిక పి.కె.ఎస్.ఆర్. మున్సిపల్ ఓరియంటల్ పాఠశాలలో వేమన జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు వేమనకు ఘన నివాళులర్పించారు. ఇందులో భాగంగా అభ్యుదయ రచయితల సంఘం సత్య సాయి జిల్లా అధ్యక్షులు సిద్దగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ, వేమన మాటల్లాంటి పద్యాలతో సామాన్యుడికి జ్ఞానోదయం కలిగించారని, వేమన పద్యం తెలియనివారు, తెలుగు వారే కాదని, సమాజపు లోతుల్లోకి చొచ్చుకునిపోయి ప్రదర్శించిన సామాన్యుడి జీవితమే వేమన పద్యంగా కొనియాడారు. వేమన పద్యాలు నేటి అధునాతన సాంకేతిక యుగంలో కూడా దిక్సూచిలా తోడ్పడుతున్నాయన్నారు. వేమన జయంతిని కేవలం ఒక తంతుగా కాకుండా, ఒక అభ్యుదయ దినంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. వేమన జీవించిన కాలంలో సమాజం కులం, మతం, ఆచారం పేరుతో తీవ్ర అసమానతలతో నిండిపోయి ఉందని, ఆ వ్యవస్థను ప్రశ్నించే ధైర్యం రాజులకు లేదు, పండితులకు లేదు. అయితే ఒక సాధారణ వ్యక్తిగా తన పదునైన పద్య బాణాలతో నాటి సమాజంలోని అసమానతలపై దాడి చేసిన ప్రజాకవి వేమన అన్నారు. ముఖ్యంగా కులం పేరుతో సమాజం ఎదుర్కొంటున్న వివక్షను తొలిగించడానికి ఆయన విశేషంగా శ్రమించారని వేమన కృషిని వివరించారు. ఏ కులమైనా గొప్పదని, తగ్గుదని గొడవలు అనవసరం, ఒకే కూటమి నుంచి ఒకదాని తరువాత మరొకటిగా కులాలు ఏర్పడ్డాయని, కులాల హెచ్చుతగ్గులు తెలుసుకోవడం వీలుకాదని తెలిపారు. కులతత్వ భావనను నీరుగర్చడానికి వేమన ఎంతో ప్రయత్నించిన వ్యక్తి వేమనగా చెప్పారు. మూఢనమ్మకాలతో అచేతనంగా పడిఉన్న సమాజాన్ని ఎలాంటి అధికార బలం లేకుండా ప్రశ్నిస్తూ మేల్కొల్పే ప్రయత్నం చేశారన్నారు. "కులం కంటే గుణము గొప్పది" అనే భావన వేమన తత్వానికి కేంద్రబిందువుగా పేర్కొన్నారు. శతాబ్దాల క్రితమే సమ సమాజ స్థాపనకు నడుం కట్టిన మానవతావాది వేమన, దురాచారాలను రూపుమాపి, సమానత్వాన్ని స్థాపించడమే వేమనకు నిజమైన నివాళి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఓరియంటల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెన్నోబులం, ఉపాధ్యాయులు రామాంజనేయులు, రమేష్ రెడ్డి, నాగప్ప, కిష్టప్ప , అనితావాణి, మాధవి, మంజుల, హేమలత, బాలకృష్ణ, రమాదేవి, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటుపై బలిజ కులస్తులు సమావేశం

- గొట్లూరు గ్రామంలో మారుమోగిన 'జై శ్రీకృష్ణదేవరాయ' నినాదాలు...
- ధర్మవరం నుండి గొట్లూరు వరకు బలిజ కులస్తుల భారీ శాంతియుత బైక్ ర్యాలీ...





ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణం మాధవ నగర్ లో గల బలిజ కళ్యాణమడపం నందు సోమవారం నాడు బలిజ సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎసచవతీతీచ శ్రీరాములు, అచ్యుత లక్ష్మన్న మాట్లాడుతూ.. ధర్మవరం మండలం పరిధిలోగల గొట్లూరు గ్రామంలోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటుపై బలిజ కులస్తులు చర్చించామన్నారు. తమ ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణ రాయల వారి పట్ల గౌరవాన్ని చాటుతూ ధర్మవరంలోని బలిజ కళ్యాణ మండపం వద్ద నుండి శివానగర్, కేశవ నగర్, శాంతినగర్, గొట్లూరు వరకు వందలాది బైక్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గొట్లూరు గ్రామంలోని ఆర్చ్ వద్ద నుండి గొట్లూరు గ్రామ బలిజ కులస్తులతో కలిసి ప్రారంభమైన ఈ ర్యాలీ విగ్రహం వరకు అత్యంత ఉత్సాహంగా సాగింది. ఈ ర్యాలీలో బలిజ కులస్తులు అందరూ కలిసి "జై శ్రీకృష్ణదేవరాయ.. జై జై శ్రీకృష్ణదేవరాయ" ' బలిజల ఐక్యత వర్ధిల్లాలి ' అంటూ చేసిన నినాదాలతో గొట్లూరు గ్రామం మార్మోగిపోయింది. రాయలవారి వారసత్వాన్ని గుర్తుచేస్తూ యువత పెద్ద ఎత్తున ఈ నినాదాలలో పాల్గొన్నారు. గొట్లూరు గ్రామ ఆంజనేయ స్వామిని బలిజ కుటుంబ సభ్యులందరూ కలిసి దర్శించుకుని, దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుండ్లపల్లి రామ్మోహన్ మాట్లాడుతూ.. గొట్లూరు గ్రామంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరించిన బలిజ కులస్తులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అన్నారు. ముఖ్యంగా ధర్మవరం నుండి వచ్చిన బలిజ సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బలిజల ఐక్యతతో గొట్లూరు శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఆవిష్కరణ త్వరలోనే ప్రారంభిస్తామని, ఆ ప్రారంభోత్సవానికి అందరూ కలిసికట్టుగా రావాలని పిలుపునిచ్చారు. తదుపరి బలిజ కులస్తులందరూ కలిసి విగ్రహం వద్దకు చేరుకుని పూలదండలు వేసి నివాళులర్పించేందుకు సిద్ధమవ్వగా, ధర్మవరం రూరల్ ఎస్సై వారితో ప్రస్తుతం అక్కడ పూలదండలు వేయడానికి అనుమతులు లేవని తెలపడంతో, చట్టాన్ని, పోలీసుల సూచనలను గౌరవిస్తూ బలిజ కులస్తులందరూ అక్కడి నుండి వెనుతిరిగారు. కులస్తులందరూ సమావేశమై శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు పై భవిష్యత్ కార్యాచరణ గుర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో అచ్యుత లక్ష్మయ్య , రిటైర్డ్ ఎస్ ఐ శ్రీరాములు, కొండమీద రాయుడు, గుండ్లపల్లి ధనుంజయ్, పసుపులేటి కళ్యాణ్, పద్మరాజ, దాసరి సురేష్, పి. నాగభూషణం, భగవాన్ గొట్లూరు బలిజ సభ్యులు గుండ్లపల్లి రామ్మోహన్, చిరంజీవి, చంద్ర కాంత్, గంగాధర్, అమర, చిన్నంశెట్టి చెన్నకేశవులు బలిజ సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించండి.. మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం నాయకులు.



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణకు మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ విభాగంలో అదరపు కార్మికులుగా 17 మంది, కరోనా కార్మికులుగా 50 మంది మొత్తం 87 మంది పని చేస్తున్నారని, కౌన్సిల్ తీర్మానం మేరకు జీతభత్యులు చెల్లింపులు, ఆప్కాస్ కింద పనిచేస్తూ చనిపోయిన కార్మికుల యొక్క కుటుంబంలోని వారికి ఉద్యోగం ఇవ్వాలని తీర్మానించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ఈ విషయాన్ని కలెక్టర్ కు కూడా తెలియజేయడం జరిగిందని తెలిపారు. వారం రోజుల్లో తగిన చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ఈనెల 27వ తేదీ నుండి మున్సిపల్ కార్యాలయం ముందర దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అయూబ్ ఖాన్, కార్మిక సంఘం నాయకులు బాబు, ముకుంద, శ్రీనివాసులు, వెంకటేష్, చెన్నకేశవులు, సరోజమ్మ ,లక్ష్మీ ,వరలక్ష్మి పాల్గొన్నారు.



## టిడిపితోనే అణగారిన వర్గాలకు గుర్తింపు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

తెలుగుదేశం పార్టీ హయాంలోని దళితుల అభివృద్ధి జరిగిందని, ఈ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు దళితుల ఎదుగుదలకు ఎంతగానో కృషి చేశారని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, కౌన్సిలర్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ గా నియమితులైన ఎన్టీ రామాంజనమ్మ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి విజయవాడకు బయలుదేరుతున్న సందర్భంగా సోమవారం సాయంత్రం టిడిపికి చెందిన దళితుల సమక్షంలో హిందూపురం పట్టణంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.



ఇందులో భాగంగా అంబేద్కర్ అమర్ రహే, సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, జై బాలయ్య, జై జై బాలయ్య అనే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరి గంగాధర్, కౌన్సిలర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధంగా ఎంతో విలువలతో కూడుకున్న ఎస్సీ కమిషన్ మెంబర్ గా సాధారణ దళిత మహిళ అయిన ఎన్టీ రామాంజనమ్మను ఎంపిక చేయడం హర్షించదగ్గ విషయమని, టీడీపీకి మాదిగలు రుణపడి ఉంటారని, ఇందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ కమిషన్ మెంబర్ ఎన్టీ రామాంజనమ్మ మాట్లాడుతూ, టిడిపి నాయకులతోపాటు ఎంపీ బికే.పార్థసారథి ప్రధానంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కృషి ఫలితంగా తనను ఎస్సీ కమిషన్ సభ్యురాలిగా నియమించడం జరిగిందని తెలిపారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు,ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారికి జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వంలోనే ఎస్సీలను గుర్తించి వారిని అన్ని రంగాలలోఎదుగుదల కు ప్రోత్సహించి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా చైతన్యవంతం చేసి వారి అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి దళిత నాయకులు మోద శివ, లేపాక్షి నర్సింహమూర్తి నారాయణ, మద్దిపి అశ్వర్థ, లక్ష్మణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
మంగళవారం 20 జనవరి 2025

# ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

### -కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



ఒకప్పటి యూపీఏ ప్రభుత్వ హయాంలో ప్రవేశ పెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ పులివెం దుల అసెంబ్లీ ఇన్చార్జ్ ధ్రువకుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పులివెందుల పట్టణ అధ్యక్షు డు బోనాల ఖాదరవల్లి, పులివెందుల నియోజక వర్గం కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు విజయ, ఉపాధ్యక్షులు చంద్రబాబు నాతో కలిసి పట్టణంలో ని క్రిస్టియన్ లైన్ లో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకన్ని కొనసాగించాలని ఉపాధి హామీ కూలీలతో సమావేశమై మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయంలో ఆచరణ లోకి వచ్చిన పథకానికి ఇప్పుడు బిజెపి ప్రభుత్వం నీరు కారుస్తుందని అన్నారు. అంతేకాకుండా ఈ పథకాన్ని 2006 ఫిబ్రవరి 2 తేదీన బండ్లపల్లె గ్రామంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ , కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ , వైయస్ రాజశేఖర్ రెడ్డి లు ప్రారంభించారు అన్నారు. పేద ,బడుగు, బలహీ నవర్గాలకు మేలు చేసే విధంగా ఈ పథకాన్ని రూపొందిస్తే ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం లేకుండా చేయాలని చూస్తుంది అన్నారు. అంతేకాకుండా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉంటే కేంద్రం 90% నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10% మాత్రమే నిధులు ఇస్తున్నందువల్ల ఇప్పటి వరకు ఇబ్బంది జరగకుండా ఉపాధి కూలీలకు పని దొరకడమే కాకుండా కూలీల సొమ్ము ఎవరి బ్యాంకు ఖాతాలో వచ్చేవి అన్నారు. అది కాకుండా విబి జీ రామ్ జీ చట్టం అమలు అయితే కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చాలి అందువల్ల రాష్ట్రాలు ఈ రుణాన్ని చెల్లించలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తార న్నారు .ఈ కార్యక్రమంలో శీను, సాయికుమార్, లోకేష్, శ్యామ్ ,తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యలకు పరిష్కార వేదికగా రెవెన్యూ క్లినిక్ సదస్సు

### నిర్ణీత గడువులోపు సమస్యల పరిష్కారం - టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవీంద్రనాథరెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు సంబంధించి రెవెన్యూ సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా రెవెన్యూ క్లినిక్ సదస్సును నిర్వహించడం జరుగు తోందని పులివెందుల నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ( బీటెక్) అన్నారు. సోమ వారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం సమీపంలో పులివెందుల రెవెన్యూ డివిజనల్ అధికారి చిన్న య్య, మండల రెవెన్యూ అధికారి నజీర్ అహ్మద్ ల ఆధ్వర్యంలో రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న భూములు, పట్టాలు, రికార్డులు, ఇతర రెవెన్యూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రెవెన్యూ క్లినిక్ లను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి సోమవారం మండలంలో రెవెన్యూ క్లినిక్ సదస్సులు నిర్వహించి, రైతుల సమస్యలను అక్కడికక్కడే గుర్తించి పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర మంతటా అనేక రెవెన్యూ సమస్యలు ఉన్న విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లామని, ఆయన సూచనల మేరకు ఈ రెవెన్యూ క్లినిక్ విధానాన్ని అమలు చేస్తున్నామ ని ఆయన తెలిపారు. సమస్యను దరఖాస్తు పెట్టిన వెంటనే ఆన్లైన్ లో నమోదు చేసిన వెంటనే నిర్ణీత గడువు లోపల పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయబడతాయని తెలిపారు. గతంలో భూములకు సంబంధించిన చిన్న సమస్య కైనా ప్రజలు జిల్లా కేంద్రంలోని జాయింట్ కలెక్టర్ (జేసీ) కార్యాలయానికి తిరగాల్సి వచ్చేదని, దాంతో అనవసరమైన ఇబ్బందులు ఎదురయ్యేవని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారిందని, సంబంధిత మండల రెవెన్యూ అధికారులు నేరుగా సమస్యను పరిశీలించి పరిష్కారం చూపే విధంగా వ్యవస్థను సులభతరం చేసినట్లు తెలిపారు. అయితే రెవెన్యూ అధికారు లు ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారు లకు సూచించారు. రెవెన్యూ క్లినిక్ ను ప్రజలు పూర్తిగా ఉపయోగించుకోవాలని, తమ సమస్య లను నిర్భయంగా తెలియజేయాలని ఆయన తెలిపారు.ఈ రెవెన్యూ క్లినిక్ సదస్సుతో పులివెం దుల మండల ప్రజలకు భూసంబంధిత సమస్యల పరిష్కారంలో గణనీయమైన ఉపశమనం లభిస్తుం దని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నా రు. అనంతరం రైతుల ఇచ్చిన అర్జీలను అధికారుల స్వీకరించి చిన్న చిన్న సమస్యలు ఉన్నబడని అక్కడే పరిష్కరింపజేశారు. ఈ కార్యక్ర మంలో రెవెన్యూ , సచివాలయ అధికారులు , సిబ్బంది టీడీపీ నాయకులు మాజీ పట్టణ అధ్యక్షులు మద్దూరి వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా,వాణిజ్య విభాగపు కార్యదర్శి నల్లగారి భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి విశ్వనాథ రెడ్డి, నల్లపురెడ్డిపల్లి సింగిల్ విండో చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, పుష్ప నాథ్ రెడ్డి,రైతులు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారత స్వర్ణ పతక విజేతను సన్మానించిన అధ్యాపక బృందం

ప్రజాభూమి, వేంపల్లె



మొట్ట మొదటి అంతర్జాతీయ దక్షిణ ఏషియన్ గోల్ షాట్ బల్ ఛాంపియన్షిప్ గత నెల డిసెంబర్ నెలలో నేపాల్ వేదికగా జరిగిన విషయం విధితమే. ఇందులో భారతదేశం ఘన విజయం సాధించి స్వర్ణ పతకాన్ని సాధించి భారతీయ కీర్తి ప్రతిష్టను ఇనుమడింప చేసిన విషయం పాఠకులకు తెలుసు ఇందులో వైఎసచవతీటీచర్ కడప జిల్లా వేంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గెస్ట్ ఫిజికల్ డైరెక్టర్ రాచవీటి తేజేంద్ర ముఖ్యపాత్ర నిర్వహించి కడప జిల్లా క్రీడా ప్రతిష్టలను అంతర్జాతీయ స్థాయిలో రావడానికి కారణమైంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆ కళాశాల అధ్యాపక బృందం ప్రిన్సిపాల్ నాగేంద్ర నాయకత్వంలో రాచవీటి తేజంద్ర ని సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సాధారణంగా విద్యార్థులు క్రీడా రంగంలో చూపుతారాని ప్రత్యక్షంగా వ్యాయామ శాఖ అధ్యాపకుడే క్రీడల్లో పాల్గొని భారతదేశ కీర్తి ప్రతిష్టలను సంపాదించడం ఎంతో ఆనందాయకమని ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా ఉంటుందని అభిప్రాయపడ్డాడు. కళాశాల అధ్యాపక సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి అధ్యాపక బృంద సంఘ అధ్యక్షులు డాక్టర్ బాలకొండ గంగాధర్, కార్యదర్శి డాక్టర్ సుధాకర్, డాక్టర్ మల్లేశ్వరమ్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యాయామ శాఖ మెంబర్ డాక్టర్ మాధవరావు, డా.ఓబుల్ రెడ్డి, డా.రామకృష్ణ, డా. నాగలక్ష్మి దేవి, కిరణ్ మై , డా. శ్రీకాంత్ రెడ్డి, అరవింద్, షఫీవుద్దీన్, రాజారెడ్డి, ప్రసాద్, గంగాద్రి రెడ్డి మొదలగువారు పాల్గొని హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

# శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి మహా కుంభ నివేదన

### -కరపత్రాలను ఆవిష్కరించిన ఆలయ చైర్మన్ గూడూరు గురుప్రసాద్


ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని స్థానిక తూర్పు ఆంజ నేయ స్వామి ఆలయ సమీపంలో ఉన్న శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో ఈనెల 24వ తేదీ నుండి రెండు రోజులపాటు జరిగే మహా కుంభ నివేదన, స్వామి వారి కళ్యాణం, విశేష పూజలు నిర్వహించారు. సోమవారం స్థానిక శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయంలో స్వామి మహా కుంభ నివేదన కరపత్రాలను ఆలయ చైర్మన్ గూడూరు గురు ప్రసాద్ ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా రథ సప్తమి రెండు రోజుల ముందు వీరభద్రస్వామి కి మహా కుంభ నివేదన, కార్యక్రమాలను నిర్వహిం చడం జరుగుతుందన్నారు. 24వ తేదీన భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కళ్యాణం నిర్వహించి, అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం నిర్వహించ డం జరుగుతుందన్నారు. 25వ తేదీన స్వామివారి కి ప్రత్యేక పూజలతోపాటు మహా కుంభ నివేదనను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులు ఈ పూజ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు బసవరాజు. ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయులు. దర్మిశెట్టి బాబు, వెంకటనారాయణ, సర్వేశ్వరుడు, అల్లం. చిన్న రంగనాయకులు, తోటంశెట్టి హరి, కొంగనపల్లె రవి. సాగర్ బాబు, పెద్ద వీరయ్య, సుబ్రహ్మణ్యం, విజయ్కుమార్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

# మిట్ట మల్లేశ్వరునికి ప్రత్యేక పూజలు

ప్రజాభూమి,పులివెందుల




పులివెందుల పట్టణంలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్కరించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరునికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుండి స్వామి వారికి ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ, అష్టోత్తర శతనామా వళి, భీష్మాభిషేకం, లింగాష్టకం తదితర పూజా కైం కర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర రెడ్డి, నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనంగా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. సోమవారాన్ని పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరుగుతుందన్నా రు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. కార్యక్రమంలో భక్తులు ఎండొ మెంట్ సిబ్బంది ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి

### జిల్లా కోసం కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నిరాహార దీక్షలు

ప్రజాభూమి బీరు అన్నమయ్య జిల్లా

ఎన్నికలకు ముందు రాయచోటిని అన్నమయ్య జిల్లా కేంద్రంగా కొనసాగిస్తా నని, ఇతరుల మాటలు నమ్మొద్దని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు మదనపల్లె ను జిల్లా కేంద్రం చేసి రాయచోటి ప్రజలకు నమ్మకద్రోహం చేశారని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అమీర్ భాష, బాబా సర్దార్, ఖాదర్ ఖాన్, నరేష్, షబ్బీర్, ఇలియాస్ లు అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ని రాయచోటి ప్రజలు జీవితంలో మరిచి పోరని వారు అన్నారు.చంద్రబాబు మదనపల్లి జిల్లా కేంద్రం చేస్తానని మీ అబ్బాయి మంత్రి లోకేష్ ఇచ్చిన హామీని నెరవేర్చడానికి, రాయచోటి ప్రజలకు మీరు ఇచ్చిన హామీ మరిచి, రాయచోటి కేంద్రంగా ఏర్పడిన జిల్లాను ముక్కలు చేసి నామరూపాలు లేకుండా చీకటి జీవో తెచ్చి మాకు అన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల అన్నమయ్య జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుండి మదనపల్లికి తరలించడం వెనుక చిదంబర రహస్యం ఏమిటో, ఆ రహస్యం వెనక ఏ సామాజిక వర్గం దాగి ఉందో చెప్పాలన్నారు. జిల్లాకు సంబంధించిన కీలక నిర్ణయం తీసుకున్నప్పుడు నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలను, ప్రజాసంఘాల నాయకులను సంప్రదించకుండా జిల్లా కేంద్రం మార్చడం రాజ్యాంగ విరుద్ధంగా చంద్రబాబు వ్యవహరించారని వారు ఆరోపించారు.రాజంపేట కు చెందిన సుండుపల్లె వీరబల్లి ప్రజలు కడప జిల్లా కేంద్రానికి రాయచోటి మీదుగా పోవాల్సి ఉంటుంది. రాయచోటి ప్రజలు దగ్గరనున్న కడప ను కాదని కర్ణాటక బార్డర్ లో ఉన్న మదనపల్లె కు పోవాల్సి ఉంటుంది మాకు మదనపల్లి వద్దన్నారు. చంద్రబాబు రాయచోటి ప్రజలకు నమ్మకద్రోహం చేశారు. ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదు. మదనపల్లె ను వేరే జిల్లా చేయండి. అలాగే చక్రా పేట, రామాపురం, లక్కిరెడ్డిపల్లి, వీరబల్లి, నంబర్ పూలు కుంట, గాలివీడు, రాయచోటి, పెద్దమండెం, చిన్నమండెం, సంబేపల్లి, సుండుపల్లి, గుర్రంకొండ, కలకడ, కె.వి. పల్లె మండలాలు కలుపుకొని రాయచోటిని ఒక ప్రత్యేక జిల్లా కేంద్రంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. రాయచోటి ప్రత్యేక జిల్లాగా ప్రకటించక పోతే.. జిల్లా కేంద్రం రాయచోటి మదనపల్లి కు తరలి వెళ్లడానికి సహకరించిన చంద్రబాబు, ఆయన కు సహకరించిన నేతలు చరిత్రహీనులుగా చరిత్ర పుటల్లో నిలిచిపోతారన్నారు. న్యాయ పోరాటం చేయడం కాంగ్రెస్ పార్టీ నేతలకు కొత్త ఏమీ కాదు. కనీస వసతులు లేని ఒక నియోజకవర్గం చోడవరం జిల్లా ఏర్పాటు చేసినట్లు అన్ని వసతులు ఉన్న రాయచోటి ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాయచోటి ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయకపోతే న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని ఆ పార్టీ నేతలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.




# వేమన పద్య పోటీలలో లాలిత్యా రెడ్డి ప్రతిభ



ప్రజాభూమి, పులివెందుల

కడప నగరంలో మహాకవి యోగివేమన జయంతిని పురస్కరించుకొని సోమవారం నిర్వహించిన వేమన పద్య పోటీలలో లాలిత్యా రెడ్డి ప్రతిభ చూపారు. సింహాద్రిపురం శ్రీ మేధా హైస్కూల్లో 6వ తరగతి చదువుతున్న లాలిత్యా రెడ్డి వేమన పద్య పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో లాలిత్యా రెడ్డికి తృతీయ బహుమతి లభించింది.ఈ సంద ర్భంగా ఏర్పాటుచేసిన బహుమతి ప్రధాన ఉత్సవ కార్యక్రమాలలో రెడ్డి సేవా సమితి అధ్యక్షులు లెక్కల కొండారెడ్డి, మల్లికార్జున రెడ్డి, చిన్మయ మిషన్ అధ్యక్షులు స్వామీజీ చేతుల మీదుగా నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం, వేమన జ్ఞాపికను బహుకరించారు. వేమన పద్యాలలో ప్రతిభ కనపరిచిన లాలిత్యా రెడ్డిని శ్రీ మేధా హై స్కూల్ కరస్పాండెంట్ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు అభినందించారు.

# ఏపీసీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాయపాటి రాజా

ప్రజాభూమి,పులివెందుల



ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి చేతుల మీదగా,పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి సమక్షములో ఏపీసీసీ మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిత పత్రాన్ని సోమవారం రాయపాటి రాజాకు వారు అందజేశారు.ఈ సంద ర్భంగా రాజా మాట్లాడుతు నాపై నమ్మకంతోనాకు ఈ పదవి బాధ్యతలు కట్టబెట్టిన గాంధీ కి ఏపీసీసీ రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షులు దాదా గాంధీ కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుకుంటున్నాను అన్నారు,అధే విధముగ ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి , అధ్యక్షతన, ఏపీసిసి మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు దాదా గాంధీ , ఏపీసిసి ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి ,కడప జిల్లా ఇంచార్జి (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)మూసాని శ్రీనివాస్ రెడ్డి, కడప జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి , పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి ఆధ్వర్యం లో మైనారిటీ సమస్యలపై నిరంతరశీ పోరాడుతాన న్నారు.ఈ కార్యక్రమం లో పులివెందుల పట్టణంలో ని అధ్యాక్షులు బోనాల ఖదర్ వల్లి, ఉపాద్యక్షులు చంద్ర బాబు ,నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి, వేమయ్య,రవి,ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# రంగనాథ స్వామి కి 60 లక్షల రూపాయల వ్యయంతో తయారవుతున్న నూతన రథం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని అతి పురాతనమైన రంగనాథ స్వామి దేవస్థానానికి సంబంధించి స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించేందుకు 60 లక్షల రూపాయల వ్యయంతో రథం నూతనముగా తయారు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడం వంశస్థులు ఈ రథం సొంత నిధులతో, ప్రభుత్వ నిధులతో చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు. నాలుగు ఐదు మాసాల కల్లా పులివెందులకు ఈ రథం రానున్నట్లు ఆయన తెలిపారు. అతి పురాతనమైన రథం పాతబడిపో వడంతో దాని స్థానంలో కొత్త రథం తయారు చేయిస్తున్నామని ఆయన తెలిపారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం అర్చనీయం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా లబ్ధిదారుడు డి శ్రీనివాసులు రెడ్డికి ఆరు రోజులు ట్రైనింగ్ ద్వారా 4000 రూపాయలు అకౌంట్ కు జమ చేయడం జరిగింది. 15 వేల రూపాయలు విలువ చేసే వాషింగ్ మిషన్ విశ్వకర్మ యోజన జిల్లా కన్వీనర్ నారోజు రమణాచారి చేతులమీదుగా అందజేయడం జరిగింది విశ్వకర్మ యోజన జిల్లా కన్వీనర్ నారోజు రమణాచారి మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ 18 రకాల చేతివృత్తుల వారికి పరికరాలు పోస్ట్ ఆఫీస్ ద్వారా పంపించడం జరుగుతుంది చేతివృత్తుల వారిని ప్రోత్సహిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల బిజెపి మండల అధ్యక్షుడు నారిసెట్టి నాగేంద్ర. మాజీ అసెంబ్లీ కో కన్వీనర్ పండరి. మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి. మండల ఉపాధ్యక్షులు పోకల బ్రహ్మయ్య. కందుకూరు చెన్నయ్య. మండల కార్యదర్శి మోహన్ రెడ్డి. బిజెపి పోరుమామిళ్ల మండల క్రియాశీలక సభ్యుడు తమ్మిశెట్టి రమణయ్య పాల్గొన్నారు.

# యోగివేమన జన్మ దినమును రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలి.. మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



యోగి వేమన పుట్టినరోజును జనవరి 19. రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా రాష్ట్రమంతటా నిర్వహించాలని. వేమన వ్రాసిన వేలాది. పద్యాలను ఈనాటి సమాజానికి. విద్యార్థులకు. అందుబాటులోకి తేవాలని. ఆయన రచించిన పద్యాల్లో. సమాజంలో జరుగుతున్న విషయాలను. భూత. భవిష్యత్తు. విషయాలను గురించి పద్యాల రూపంలో చెప్పడం జరిగిందనిఅన్నారు. “శైలి”వేమన పద్యాలు అన్ని .ఆట వేలది. చాందస్సులో ఉంటుంది. ఎంతో సరళంగా సామాన్యులకు సైతం అర్థమయ్యేలా ఉంటాయి.” మకుటం”ప్రతి పద్యముచివర. విశ్వదాభిరామ వినురవేమ. అనే మకుటం ఉంటుంది.”తత్వం”విగ్రహ ఆరాధనన్ను. కుల వివక్షను. మరియు సమాజంలోని మూఢనమ్మకాలను వేమన గారు తీవ్రంగా నిరసించారు. “ప్రభావం” బ్రిటిష్ అధికారి .సీ. పి . బ్రౌన్. వేమన పద్యాలను సేకరించి . ఆంగ్లంలోనికి అనువదించి ప్రపంచానికి పరిచయం చేశారు. ఆయన తెలుగు నేర్చుకుని తెలుగులో కూడా ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని .ప్రజా కవి. పూర్వపు విజయనగర సామ్రాజ్యంలోని తమిళనాడు. కర్ణాటక. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో. ఇప్పటికీ. ఆయన భక్తులు అభిమానులు లక్షలాదిమంది ఇప్పటికి ఆయనను అభిమానిస్తూ. పూజిస్తూ ఉంటారు. వేమన ఉమ్మడి కడప జిల్లాలో జన్మించారని. ఆయన కదిరి దగ్గర. కటారిపల్లెలో. జీవ సమాధి కావడం జరిగిందని నాగార్జున రెడ్డి అన్నారు.

# ప్రజాభూమి

## తిరుపతి,చిత్తూరు 8

మంగళవారం 20 జనవరి 2025


# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 251 అర్జీలు

## పిజిఆర్ఎస్ కు వచ్చిన అర్జీల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కారం చూపాలి - జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి -- తిరుపతి కలెక్టరేట్:



ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవ ప్రదంగా కుర్చీలు ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారికి త్రాగునీటి, టీ సౌకర్యం, మెడికల్ క్యాంపు ఏర్పాటు, గ్రామాల నుండి వచ్చే వారికి కావలసిన సదుపాయాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఆర్జీలకు వేగవంతంగా పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం చూపరాదని, అర్జీదారులు సంతృప్తి పొందేలా పరిష్కారం చూపాలని తెలిపారు. ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ గోవిందా రావు, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, సుధారాణి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బందికి రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు రెవెన్యూ-171, పంచాయతీరాజ్-16, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-8, గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ -12, హోమ్ -6, సర్వే శాఖ-10, ఫ్యామిలీ వెల్ఫేర్- 3, హౌసింగ్- 1, విద్యుత్ శాఖ-3, పాఠశాల విద్యాశాఖ-6, సమగ్ర శిక్షా -- 2, ఎండోమెంట్-1, ఏ పి ఎస్ ఆర్ టి సి -- 2, ఆబ్కారీ శాఖ -- 1, గనులు భూ గర్భ గనుల శాఖ -- 1, ఆర్ అండ్ బి -- 1, మెప్మా -- 1, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ -- 4, డిఆర్డిఏ -- 2 మొత్తం 251 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రీవెన్స్ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సూళ్లూరుపేట నందు జిల్లా యంత్రాంగం సమన్వయంతో నిర్వహించిన ఫ్లెమింగో ఫెస్టివల్ -- 2026 వేడుకలు అత్యంత ఘనంగా, క్రమబద్ధంగా నిర్వహించి విజయవంతం చేశారని తెలిపారు. రాష్ట్రంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులను ఆకర్షించే విధంగా పర్యాటక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని పేర్కొన్నారు. సూళ్లూరుపేట నందు నిర్వహించిన ఫ్లెమింగో ఫెస్టివల్-2026 వేడుకలు జిల్లా యంత్రాంగం సమన్వయంతో ఘనంగా నిర్వహించి విజయవంతం చేశారని, జనవరి 12 నుండి 15 వరకు నారావారిపల్లె నందు సంక్రాంతి సంబరాలు, వివిధ ప్రారంబోత్సవాలు, శంకుస్థాపనలు చాలా అద్భుతంగా నిర్వహించారని, స్వర్ణ నారావారి పల్లె అభివృద్ధికి కృషి చేసిన నోడల్ అధికారులకు మరియు సిబ్బందికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలియజేశారన్నారు. తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్గా ఆర్.గోవిందరావు బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, జిల్లా స్థాయి అధికారులు అందరూ సమన్వయంతో పనిచేస్తూ, ఆయనకు పూర్తి సహకారం అందించి ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.



# గండికోట.కస్తూరయ్య కుటుంబానికి మద్దాలి ట్రస్ట్ ఆర్థిక సహాయం

ప్రజాభూమి ప్రతినిధి - కోట



నెల్లూరు జిల్లా మద్దాలి చారిటబుల్ ట్రస్ట్ తరపున కోట శ్యామ సుందర పురంలో మృతి చెందిన గండికోట కస్తూరయ్య కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు మద్దాలి.సర్వోత్తమ రెడ్డి మాట్లాడుతూ..2026 సంవత్సరం జనవరి ఒకటవ తేదీ నుండి తన అధ్యక్షతన కోట గ్రామానికి చెందిన 20 మంది సభ్యులుగా మద్దాలి ఛారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించడం జరిగిందని ఈ ట్రస్ట్ ద్వారా ప్రస్తుతానికి కోట పంచాయతీ పరిధిలో ఎవరైనా పేద కుటుంబాల్లో వ్యక్తి చనిపోతే 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడుతూ సేవా కార్యక్రమాలు చేపట్టే పరిధిని విస్తరిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు మద్దాలి. సర్వోత్తమ రెడ్డి తో పాటు ప్రతినిధులు తీగల సురేష్ బాబు, తూపిలి. రాధాక్రిష్ణారెడ్డి, బండారు.క్రిష్ణయ్య, మద్రి.అనీల్, ఉంటా నీలిమ, నందం మోహన్, ముసునూరు.వంశీ, తిరుపతి సుహాసిని, పంట్రంగం.వసంత్ తదితరులు పాల్గొన్నారు...

# ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయవద్దు

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి రూరల్



ఏఐసీసీ, పీసీసీ పిలుపుమేరకు తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు అధ్యక్షతన, శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి మండలం వేడాం గ్రామం వద్ద ఉపాధి హామీ కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే ఉద్దేశంతో జి రామ్ జి పథకాన్ని కేంద్రం ప్రవేశపెట్టిందని పథకం మార్పు వల్ల కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రాబోవు రోజుల్లో ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసే విధంగా ఈ కొత్త పథకం ఉందని వారు తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చినటువంటి మహనీయుడు మహాత్మా గాంధీని అట్టివారిని అవమానించే విధంగా పథకంలో వారి పేరును తొలగించడం యావత్ భారతదేశాన్ని అవమానించడం అని, గ్రామాల్లో పేదరిక నిర్మూలన, వలసలను ఆపడం కొరకు ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకువస్తే నేడు కేంద్ర ప్రభుత్వం ఆ పథకాన్ని ఎత్తివేసే దిశగా కొత్త చట్టాన్ని తీసుకురావడం అందరికీ సందేహం కలగజేస్తోంది అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లోటు బడ్జెట్లో కలదని నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చినటువంటి జి రాంజీ పథకం వల్ల రాష్ట్రంపై 40% ఆర్థిక భారం పడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, నాగరాజు, మహేష్, అరుణ్, అల్లావుద్దీన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు...




# సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు బలమైన మద్దతు

## రా మెటీరియల్ అసిస్టెన్స్ స్కీమ్ - ఎంపీ గురుమూర్తి

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి




కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న "రా మెటీరియల్ అసిస్టెన్స్ స్కీమ్" ఎంఎసచవతీతీచంఈలకు ఎంతో ప్రయోజనకరమైన పథకమని తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి తెలిపారు. దేశీయంగా లేదా విదేశాల నుంచి ముడి సరుకులు కొనుగోలు చేసేందుకు అవసరమైన నిధుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు ఈ పథకం పెద్ద ఊరటనిస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగ ఆధార్ లేదా ఉద్యమ్ రిజిస్ట్రేషన్ కలిగిన తయారీ, సేవారంగ ఎంఎసచవతీతీచంఈ యూనిట్లు ఈ పథకానికి అర్హులని, ట్రేడింగ్ కార్యకలాపాలకు మాత్రం అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎనచవతీతీచసచవతీతీచసి ద్వారా 90 నుంచి 180 రోజుల వరకు క్రెడిట్ సదుపాయం అందించబడుతుందని తెలిపారు. భారీగా ముడి సరుకులు కొనుగోలు చేయడం వల్ల ధరల్లో లభించే తగ్గింపు ప్రయోజనం అందుతుందని చెప్పారు. దిగుమతి ముడి సరుకుల విషయంలో లెటర్ ఆఫ్ క్రెడిట్ వంటి ప్రక్రియలను ఎనచవతీతీచసచవతీతీచసి నిర్వహించడం వల్ల పరిశ్రమలకు సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా ఎంఎసచవతీతీచంఈలకు నాణ్యమైన ఉత్పత్తుల తయారి పై మరింత దృష్టి సారించే అవకాశం ఉంటుందని అన్నారు. అర్హులైన ఎంఎసచవతీతీచంఇ యూనిట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పరిశ్రమలను అభివృద్ధి పరచుకోవాలని ఎంపీ మద్దిల.గురుమూర్తి పిలుపునిచ్చారు. ఈ పథకం ద్వారా స్థానిక ఉపాధి అవకాశాలు పెరిగి ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు...

# మానవత్వం చాటుకున్న టి.డి.పి. సూళ్లూరుపేట నియోజకవర్గ యువ నాయకులు నెలవల రాజేష్

ప్రజా భూమి ప్రతినిధి- వెంకటగిరి



తిరుపతి జిల్లా,డక్కిలి మండలం, లింగసముద్రం గ్రామానికి చెందిన నావూరు. గౌతమ్ అనే 14 సంవత్సరాల బాలుడు గత 5సంవత్సరాలు గా బ్లడ్ క్యాన్సర్ తో పోరాడుతున్నాడు. ఈ విషయాన్ని స్వయంగా తానే తెలుసుకుని పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా తన స్వంత డబ్బులతో గతంలో నుంచి ప్రస్తుతానికి కూడా వైద్యం చేయించి భవిష్యత్తు ట్రీట్మెంట్ కి భరోసా కల్పించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రెండన్నర లక్షలు ఆర్థికంగా చికిత్స కొరకు విడుదల చేయించి చెక్ ను ఆ అబ్బాయి తండ్రికి అందించడం జరిగింది. చికిత్స మొదలైన అప్పటి నుంచి పూర్తి అయ్యేవరకు బాధ్యత గా అండగా నిలిచినా నెలవల. రాజేష్ కి అబ్బాయి తండ్రి నావూరు. శంకర్ జీవితాంతం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలియజేసారు..!



# మధనంబేడు గ్రామ గిరిజనుల ఇళ్లకు రక్షణ కల్పించండి : సిపిఎం డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి -- సత్యవేడు:



తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మదనంబేడు గ్రామంలోని గిరిజనుల ఇళ్లకు రక్షణ కల్పించాలని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం మండల కార్యదర్శి మెలుగు రమేష్ గిరిజనుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు . ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మెలుగు రమేష్ మాట్లాడుతూ మధనంబేడు గ్రామంలో గిరిజనులు నివాసం ఉంటున్న ఇండ్లను కూల్చివేసి వారిపై దాడికి పాల్పడటానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ గ్రామంలో ఉండడానికి ఇల్లు లేని నిరుపేద గిరిజనులు ఆ గ్రామ రెవెన్యూ పరిధిలోని కొంత ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న నేపథ్యంలో అది ఓర్వలేని ఆ గ్రామానికి చెందిన కొంతమంది అగ్రకుల పెత్తందారులు ఆకతాయిలను పురిగొల్పి గిరిజనుల ఇళ్లను కూల్చివేసి వారిపై దాడికి పాల్పడటం రాజ్యాంగ విరుద్ధమన్నారు.ఈ గ్రామంలో ప్రభుత్వ భూములను యదేచ్ఛగా ఆక్రమించుకుంటూ అమ్ముకుంటున్నటువంటి దుర్మార్గులను ప్రశ్నించని రెవెన్యూ అధికారులు గిరిజనులు వేసుకున్న గుడిసెలను ఖాళీ చేయాలని బెదిరింపులకు పాల్పడటం ఏంటని ప్రశ్నించారు. గత ప్రభుత్వాలు గిరిజనులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంలో పూర్తిగా విఫలమైన నేపథ్యంలో కూటమి ప్రభుత్వమన్న తమకు ఇళ్ల స్థలాలు ఇస్తుందని ఆశించిన గిరిజనులకు నిరాశే మిగిలిందని ఎద్దేవ చేశారు. ప్రభుత్వం తీరు ఇలా ఉంటే మరి నిరుపేదల పక్షాన నిలబడి వారికి ఇళ్ల స్థలాలు ఇప్పించవలసిన నాయకులు గిరిజనుల ఇళ్లను కూల్చడంలో వారు పాములు కదపటం లో కుల వివక్షత తేటతెల్లంగా బహిర్గతం అవుతోందని తెలిపారు.ఇలాంటి చర్యలను సిపిఎం పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.గతంలో తహసిల్దార్ కు,కలెక్టర్ కి అనేకమార్లు వినతులు సమర్పించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు నిరుపేద గిరిజనులకు ఇళ్ల పట్టాలు ఇప్పించి వారికి రక్షణ కల్పించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చొరవు చూపాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.తదనంతరం తహసిల్దార్ రాజశేఖర్ కు గిరిజనులు వినతి పత్రం సమర్పించారు. తాసిల్దార్ ను వివరణ కోరగా సమగ్ర విచారణ చేసి లబ్ధిదారులకు తప్పక ఇళ్లస్థల పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మునస్వామి,తిరుమలరెడ్డి మధనంబేడు గ్రామ గిరిజనులు పాల్గొన్నారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో ఏర్పేడు - తొట్టంబేడులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్




## -వైద్యాధికారులు డాక్టర్ శివప్రియ, డాక్టర్ లహరిణి

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి

టీటీడీకి చెందిన తిరుపతి శ్రీవెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పేడు మండల కేంద్రంలోని పిహెచ్సీలో తొట్టంబేడులోని సచివాలయంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు వైద్యాధికారులు డాక్టర్ శివప్రియ, డాక్టర్ లహరిణి తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యల పై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ లావణ్య, డాక్టర్ సాయిపూజ, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, సర్పంచ్ కె.సుబ్రహ్మణ్యం, సింగిల్ విండో ఛైర్మన్ భాస్కర్, స్థానిక నాయకులు సి.సుబ్రహ్మణ్యం, పిహెచ్ ఎన్ సంపూర్ణ, సూపర్వైజర్లు ధనమ్మ, నాగేంద్ర బాబు, గౌరమ్మ, ఎంఎల్ హెచ్ పిలు, టి.సంధ్యారాణి, వరలక్ష్మీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు...



# గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

## - జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి -- తిరుపతి కలెక్టరేట్:




77 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఘనంగా నిర్వహించుటకు పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫిరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ యల్. సుబ్బారాయుడు, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి మౌర్య, ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, జిల్లా రెవిన్యూ అధికారి జి నరసింహులు తదితర సంబంధిత అధికారులతో కలిసి ఈ నెల 26 న నిర్వహించనున్న 77 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి అధికారులతో సమావేశము నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఈ నెల 26 న పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమాన్ని పూర్తి పర్యవేక్షణ ఆర్డిఓ చేయాలని, గ్రౌండ్ నందు బందోబస్తు, జెండా వందనం, స్టేజ్ డెకరేషన్ ను, కవాతు ఏర్పాట్లను పోలీస్ శాఖ, సీటింగ్ ఏర్పాట్లను అర్బన్ తహశీల్దార్, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమ నిర్వహణ డిఈఓ చూడాలని, ప్రథమ చికిత్స కేంద్రం మరియు అత్యవసర వైద్య సేవల ఏర్పాట్లను డి ఎం అండ్ హెచ్ ఓ, పారిశుద్ధ్యం, త్రాగునీరు ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్, గ్రామీణ నీటి సరఫరా చూడాలన్నారు . ఏపీ ఎస్పీడీసీఎల్ వారు నిరంతర పవర్ సప్లై ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల పై స్టాల్స్ మరియు శకటాలను సంబంధిత శాఖలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని వివిధ శాఖలు సాధించిన ప్రగతి నివేదికను క్రోడీకరించి స్పీచ్ నోట్ రూపొందించడం, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ఏర్పాటను సమాచార పౌర సంబంధాల శాఖ పర్యవేక్షించాలని, వివిధ శాఖలలో పనిచేసిన వారి నైపుణ్యాలను గుర్తించి జాబితాను వెంటనే కలెక్టర్ కార్యాలయమునకు పంపించాలన్నారు. ఎవ్వరికి కేటాయించిన పనులను శాఖల సమన్వయంతో సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశం నందు అడిషనల్ ఎస్. పి రవిమనోహరా చారి, డి. ఎస్. పి లు, తిరుపతి ఆర్. డి. ఓ రామ్మోహన్ , డ్వామా పి. డి శ్రీనివాస ప్రసాద్, తుడా సెక్రటరీ శ్రీకాంత్, డి. ఈ. ఓ కుమార్, డి. ఐ. పి. ఆర్. ఓ గురుస్వామి చెట్టి, సంబందిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి

తిరుపతి ఎస్వి మెడికల్ కాలేజ్ అడిషనల్ డీఎంఈ మరియు ప్రిన్సిపాల్ ద్వారా, నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఫార్మసీ వృత్తి వైద్య, ఆరోగ్యశాఖలో ఎంతో ప్రాధాన్యత కలిగినదని , దానిని ప్రజలకు మరింత చేరువుగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఆఫీస్ మేనేజర్ రేణుక మేడం, సీనియర్ ఆఫీసర్ శాంత కుమార్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మరియు చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ అరుణ్ సెల్వ కుమార్, జిల్లా అధ్యక్షులు ఫార్మసీ ఆఫీసర్ పి నాదముని, మరియు ఫార్మసీ ఆఫీసర్లైన రామకృష్ణ, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# యోగి వేమన జయంతి సందర్భంగా ఘన నివాళులు

## -వేమన ఆశయాలు నేటికీ మార్గదర్శకం - జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్





ప్రజాభూమి ప్రతినిధి -- తిరుపతి కలెక్టరేట్:
ప్రజాకవి, తత్వవేత్త, సామాజిక సంస్కర్త యోగి వేమన జయంతిని ప్రతి సంవత్సరం జనవరి 19 న ఘనంగా నిర్వహించుకుంటామని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు లతో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యోగి వేమన తన పద్యాల ద్వారా కుల, మత, ఆర్థిక భేదాలను తీవ్రంగా ఖండిస్తూ సమానత్వం, మానవత్వం, సత్యం, నైతిక విలువలను ప్రజల్లో నాటేందుకు కృషి చేసిన గొప్ప తత్వవేత్త అని పేర్కొన్నారు. అంధవిశ్వాసాలు, మూఢనమ్మకాలను ఎదిరిస్తూ సామాజిక చైతన్యాన్ని కలిగించిన మహనీయుడు వేమన అని కొనియాడారు. వేమన రచించిన పద్యాలు సరళమైన ప్రజాభాషలో ఉండటంతో సామాన్య ప్రజలకు సైతం సులభంగా అర్థమయ్యాయని, వాటిలోని తాత్విక భావనలు నేటికీ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. మానవుడు నిజాయితీగా, నైతికంగా జీవించాలనే సందేశాన్ని వేమన తన జీవితాంతం ప్రజలకు అందించారని అన్నారు. యోగి వేమన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం కడప జిల్లా నందు "యోగి వేమన విశ్వ విద్యాలయం"ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రత్యేకించి విద్యార్థులు, యువత యోగి వేమన బోధించిన కష్టపడి పని చేయడం, సత్యాన్ని ఆచరించడం, సమాజ హితాన్ని కోరుకోవడం వంటి విలువలను జీవితంలో ఆచరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. వేమన ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాశ్ రెడ్డి సెట్విన్ సీఈవో యశ్వంత్, టూరిజం అధికారి జనార్దన్ రెడ్డి, ల్యాండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణకుమార్, ఏపీఐఐసీ జెడ్ ఎం భరత్ కుమార్ రెడ్డి, సెట్విన్ మేనేజరు మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

## - తుది తీర్పు వచ్చే వరకు ముందస్తు బెయిల్ ఖరారు!



ప్రజాభూమిప్రత్యేకప్రతినిధి - తిరుపతి
ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో నిందితుడిగా ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసు విచారణలో జాప్యం చేస్తున్న ప్రాసిక్యూషన్ తీరుపై అత్యున్నత న్యాయ స్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, గతంలో ఇచ్చిన మధ్యంతర ముందస్తు బెయిల్ ఉత్తర్వులను ఇన్టిమ్ ఆర్డర్ ఖరారు చేసింది కేసులో తగినంత మెరిట్ లేదని, కేవలం విచారణను కాలయాపన చేసేందుకే ప్రాసిక్యూషన్ పదేపదే సమయం కోరుతోందని ధర్మాసనం మండిపడింది. దీంతో ఈ కేసులో తుది తీర్పు వెలువడే వరకు మోహిత్ రెడ్డికి అరెస్ట్ నుండి పూర్తి రక్షణ లభించింది.

**ప్రాసిక్యూషన్ తీరుపై సుప్రీంకోర్టు సీరియస్**

ఈ కేసు విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ తీరును సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఇప్పటికే సమాధానం కౌంటర్ దాఖలు చేయడానికి నెలల తరబడి సమయం తీసుకున్న ప్రాసిక్యూషన్, ఇప్పుడు అదనంగా మరో మూడు నెలల సమయం కోరడంపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. కౌంటర్ దాఖలు చేసిన తర్వాత కూడా "ఇంకా పరిశీలించాల్సిన అంశాలు ఉన్నాయి" అని చెప్పడం విచారణను ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేయడమేనని ధర్మాసనం అభిప్రాయపడింది. "మైదానంలో క్రీడాకారుడు ఎలాగైతే ఆటను సాగదీయాలని చూస్తాడో, ఇక్కడ ప్రాసిక్యూషన్ కూడా అదే పద్ధతిని అవలంబిస్తోంది" అని న్యాయస్థానం ఘాటుగా వ్యాఖ్యానించింది.

**తుది తీర్పు వరకు అరెస్ట్ లేదు**

మోహిత్ రెడ్డి దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. తదుపరి విచారణను రెగ్యులర్ కోర్టులో లిస్ట్ చేయాలని ఆదేశించింది. సాధారణంగా ఇటువంటి కేసులు తుది విచారణకు రావడానికి ఏడాది లేదా అంతకంటే ఎక్కువ సమయం పడుతుంది. అప్పటి వరకు మోహిత్ రెడ్డికి గతంలో మంజూరైన ముందస్తు బెయిల్ నిబంధనలే కొనసాగుతాయి. తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇప్పటికే ఇదే కేసులో విచారణ ఎదుర్కొంటుండగా, కుమారుడు మోహిత్ రెడ్డికి సుప్రీంకోర్టులో లభించిన ఈ ఊరట ఆ కుటుంబానికి మరియు వైసీపీ శ్రేణులకు పెద్ద ఊరటగా మారింది.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

● ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలి ● ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్.పి తుషార్ డూడి





ప్రజాభూమి ప్రతినిధి -- చిత్తూరు:
సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 23 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పి తుషార్ డూడి. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పి తుషార్ డూడి ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్.పి గారిని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు అడ్మిన్ ఇంచార్జ్ ఎస్.ఆర్.రాజశేఖర రాజుని, చిత్తూరు సబ్-డివిజన్ డి.ఎస్పీ టి.సాయినాథ్ ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం అని ఎస్పి అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది, అని ఎస్పి మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 23 ఫిర్యాదులు, వాటి వివరాలు సైబర్ క్రైమ్ -- 1, కుటుంబ తగాదాలు -- 3, వేధింపులు -- 3, భూ తగాదాలు -- 7, డబ్బు తగాదాలు -- 4, ఆస్తి తగాదాలు -- 5 అందాయన్నారు.

# ప్రభుత్వ బడులను అన్నీ విధాలుగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

## - పాఠశాలల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే






ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం
ప్రభుత్వ పాఠశాలను అన్నీ విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు.సోమవారం ఉదయం జిల్లా ఫైనాన్స్ కమిటీ సభ్యులు నారాయణ జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన నారాయణవనం జడ్పీ బాలురు ఉన్నత పాఠశాలకు నూతనంగా నిర్మించిన మినీ ఆడిటోరియం, ఫ్లోరింగ్ పనులను,నారాయణవనం తమిళ మీడియం పాఠశాలకు నూతనంగా నిర్మించిన ఫ్లోరింగ్ పనులను సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పన ద్వారా విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణం తో పాటునాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తామన్నారు.మంత్రి నారాలోకేష్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా ఉంటూ సర్కారు బడుల అభివృద్ధికి అన్నీ విధాలుగా కృషి చేస్తున్నారన్నారు.విద్యార్థులు కూడా చక్కగా చదువుకోవాలని తద్వారా మీ కుటుంబాలు అభివృద్ధి తో పాటు దేశ అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే ఆదిమూలం సూచించారు. అనంతరం జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ మాట్లాడుతూ మండల అభివృద్ధితోపాటు పాఠశాలల అభివృద్ధి తమ లక్ష్యంగా పనిచేస్తామని, పాఠశాల అభివృద్ధి కోసం జడ్పీ నిధులతో విద్యార్థులకు కావలసిన మరింత మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు.అనంతరం స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్లు ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్, మాజీ నెడ్ క్యాప్ చైర్మన్ ఆర్డిఏకాంబరం, ఎంఈఓ లు, ఉపాధ్యాయులు ఎంపీపీలు భక్తవత్సలం, పి గోవింద్ స్వామి, మాజీ సర్పంచ్ కె ఎస్ రవి, సర్పంచ్ రమేష్ బాబు, పట్టణటిడిపి పార్టీ అధ్యక్షులు అచ్చుకట్ల హరి, మాణిక్య రెడ్డి, బాలమురుగన్, గాండ్ల గోవింద శెట్టి, పిజి ముఖేష్,కూటమి నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లసిరిలో ఘనంగా గౌరీదేవి ఉత్సవం నిర్వహించారు

## -ముఖ్య అతిథిగా కాపులూరు చెంచురామయ్య



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు
సంక్రాంతి సందర్భంగా ఏటా ఏడాది పర్వదినాన నిర్వహించే గౌరీదేవి (గొబ్బెమ్మ) ఉత్సవాలను ఆదివారం రాత్రి మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.ఎల్లసిరి దిగువ గిరిజన కాలనీలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన కార్యక్రమానికి స్థానిక తెదేపా నాయకులు,గూడూరు నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాపులూరు చెంచరామయ్య ఆచారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళలు ఆయనను సన్మానించారు. గౌరీ దేవికి మహిళలు ఉపవాసాలతో పండ్లు,పొంగళ్లను నైవేద్యంగా సమర్పించారు.గౌరీ దేవి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చి మండపాల్లో కొలువుదీర్చారు.భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.మావిడాకులతో తోరణాలు కట్టి,ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లైటింగ్ కాంతుల వెలుగులలో మేళతాళాలు,కోలాటాలతో భక్తి పాటలతో విగ్రహాన్ని ఊరేగించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.ఈ కార్యక్రమంలో తెదేపా స్థానిక నాయకులు గుండుబోయిన రామయ్య,వాటంబేటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే విద్యార్థులకు కలర్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు




ప్రజాభూమిప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్
శ్రీకాళహస్తి పట్టణంలోని సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో కరాటే కలర్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. కెనీ షీటో ర్యూ కరాటే దో ఇండియాకి చెందిన ధనుష్ మాస్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓపెన్ కరాటే బెల్ట్ గ్రేడింగ్ పోటీలు నిర్వహించారు. సుమారు 33 మంది విద్యార్థులకు కరాటే మాస్టర్ ధనుష్ కలర్ బెల్టులను అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్ మంగిరెడ్డి సరస్వతీ శిశు మందిర్ స్కూల్ కరస్పాండెంట్. కమిటీ మెంబర్స్ సురేష్, సతీష్, గౌతమ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితుడు కాటయ్యను అన్ని విధాలుగా ఆదుకుంటాం

## -బాధితుడు కాటాయ్య కు ఎమ్మెల్యే పరామర్శ







ప్రజాభూమిప్రతినిధి -కెవిబి పురం
కెవిబి పురం మండలం లోని అంజూరు పాలెం లో అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన బాధితుడు కాటయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. తక్షణ సాయంగా రూ.13 వేలు, 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను బాధితునికి ఎమ్మెల్యే ఆదిమూలం పంపిణీ చేశారు. అక్కడ నుండి జయలక్ష్మి పురం గ్రామానికి ఎమ్మెల్యే చేరుకొని ఉపాధి హామీ పథకం నిధుల తో నిర్మించిన పశువుల నీటి తొట్టె ను ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఆరాధ్యుడు యోగివేమన

● శ్రీకాళహస్తి రెడ్డిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చెంచురెడ్డి

● శ్రీకాళహస్తిలో ఘనంగా యోగివేమన జయంతి వేడుకలు



ప్రజాభూమిప్రతినిధి - శ్రీకాళహస్తిటౌన్
తెలుగు ప్రజల ఆరాధ్యుడు యోగివేమన అని శ్రీకాళహస్తి రెడ్డిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చెంచు రెడ్డి పేర్కొన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో సోమవారం యోగివేమన జయంతి వేడుకలను శ్రీకాళహస్తి రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగివేమన పేరు తెలియని తెలుగువారు ఉండాలని అన్నారు. చరిత్ర ప్రకారం ఆయన వినుకొండలో రెడ్డి రాజుల వంశంలో జన్మించారని చెప్పారు. కదిరి మండలం కటారి పల్లెలో జీవ సమాధి అయినట్లు చరిత్ర చెబుతుందని అన్నారు. జీవితంపై వైరాగ్యం చెంది వేమారెడ్డి వేమనగా మారి కవిత్వం చెప్పారని తెలిపారు. సామాజికవేత్త తత్వవేత్త యోగివేమన సమాజంలో తన పద్యాల ద్వారా సామాజిక పరిస్థితులపై యుద్ధం ప్రకటించి ప్రజల్లో ప్రజా చైతన్యం తీసుకువచ్చారని అన్నారు. యోగి వేమనకు ప్రజా కవిగా బిరుదు ఇచ్చిందని చెప్పారు. ఏపీ రాష్ట్ర ప్రభుత్వం యోగి వేమన జయంతి జనవరి 19న రాష్ట్ర పండుగ గుర్తించి ఆయన ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సునీల్ కుమార్ రెడ్డి, మునిరెడ్డి, రవికుమార్ రెడ్డి, రఘునాథరెడ్డి, భాస్కర్ రెడ్డి, కన్నలి ప్రభాకర్ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, గోపాల్ రెడ్డి, రాజారెడ్డి, చంద్రారెడ్డి, ఆర్.కే ప్రసాద్ రెడ్డి, గురవారెడ్డి, మహేంద్ర నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# వేమన ఆశయాలు నేటికీ మార్గదర్శకం

## -నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

ప్రజాభూమి ప్రతినిధి -- చిత్తూరు:
చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి జిల్లా సాయుధ దళం కార్యాలయంలో యోగివేమన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యోగివేమన తెలుగు సాహితీ, సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసిన మహనీయుడని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి అర్థమయ్యే భాషలో పద్యాలు రాసి ప్రజలను మెప్పించిన మహాకవి అని తెలిపారు. వేమన పద్యాలు వినని, తెలియని వారు లేరనడంలో అతిశయోక్తి లేదన్నారు. యోగివేమన జయంతిని రాష్ట్ర వేడుకగా నిర్వహించడం భావితరాలకు స్ఫూర్తిదాయకమని ఎస్పీ అన్నారు. అనంతరం అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు ఇంచార్జ్ అడ్మిన్ ఎస్.ఆర్.రాజశేఖర రాజు, ఏ.ఆర్.అడిషనల్ ఎస్పీ దేవదాస్, ఏ.ఆర్. డిఎస్పీ మహబూబ్ బాష, ఆర్.ఐ లు సుధాకర్, వీరేష్, చంద్రశేఖర్ తదితరులు నివాళులు అర్పించారు.



# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

మంగళవారం 20 జనవరి 2025


## గుడ్ సమరిటన్ చట్టాల గురించి అవగాహన

### రుయా వైద్యశాల అత్యవసర వైద్యుడు డాక్టర్ గోపీనాథ్ - రష్ ఆసుపత్రి సి ఈ ఓ డాక్టర్ రమణ

ప్రజాభూమి ప్రతినిధి -- తిరుపతి కలెక్టరేట్:

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు జిల్లా రహదారి భద్రతా వైద్యురాలు పూజా వాణి ఉపాధ్యాయ, మోటార్ వాహనాల తనిఖీ అధికారి అతికా నాజ్ రుయా వైద్యశాల అత్యవసర వైద్యుడు డాక్టర్ గోపీనాథ్, రష్ ఆసుపత్రి సి ఈ ఓ డాక్టర్ రమణ గుడ్ సమరిటన్ చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు పూజావాణి ఉపాధ్యాయ మాట్లాడుతూ గోల్డెన్ అవర్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రమాదం జరిగిన మొట్టమొదటి గంటలో ప్రమాదంలో గాయపడ్డ వారికి సరైన చికిత్స అందించిన ఎడల వారి ప్రాణం కాపాడుటకు అవకాశాలు ఎక్కువ ఉంటాయని తెలియజేశారు. ఈ సందర్భంగా మోటార్ వాహనాల తనిఖీ అధికారి మాట్లాడుతూ రహదారి ప్రమాదంలో గాయపడిన వారికి సకాలంలో వైద్య సహాయం అందించి ప్రాణ నష్టం తగ్గించుటకు కేంద్ర ప్రభుత్వం రహవీర్ చట్టం తీసుకొని వచ్చిందని మరియు మోటార్ వాహనాల చట్టం సెక్షన్ 134 ఏ ప్రకారం రహవీర్ ( గుడ్ సమరిటన్) లకు రక్షణ కల్పించబడిందని తెలియజేశారు. రహదారి ప్రమాదంలో గాయపడిన వారిని గోల్డెన్ అవర్ లో హాస్పిటల్ నందు చేర్పించిన రహవీర్ కు నగదు ప్రోత్సాహం కూడా ఉంటుందని తెలియజేశారు. రుయా హాస్పిటల్ వైద్యులు గోపీనాథ్ మాట్లాడుతూ గాయపడిన వ్యక్తిని హాస్పిటల్లో చేర్పించినప్పుడు రహవీర్ యొక్క వ్యక్తిగత వివరాలకై ఒత్తిడి తీసుకురాకూడదని గుడ్ సమ రిటన్ చట్టము రహవీర్లకు భద్రత కల్పించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని రుయా మరియు రష్ ఆసుపత్రి నందు నిర్వహించారు.





## భక్తిశ్రద్ధలతో మణికట్లమ్మా తల్లి గ్రామోత్సవం

### గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రత్యేక పూజలు

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

చిట్టమూరు మండల పరిధిలోని తడిమేడు గ్రామంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. సంక్రాంతి ముగింపు వేడుకల్లో భాగంగా అనాదిగా వస్తున్న సంప్రదాయం ప్రకారం, 'ఏడాది పండుగ' నాడు గ్రామదేవత మణికట్లమ్మా తల్లికి గ్రామోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు.గ్రామ దేవత మణికట్లమ్మా తల్లికి ఉదయం నుంచే భక్తులు విశిష్ట పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.?నయనానందకరంగా మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారిని రంగురంగుల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి, కోలాటం, కీలుగుర్రాలు, డీజే లతో గ్రామోత్సవం నిర్వహించారు. వీధులన్నీ భక్తుల కోలాహలంతో సందడిగా మారాయి. గ్రామస్తులందరూ ఐకమత్యంతో నిర్వహించిన ఈ గ్రామోత్సవం భక్తిభావంతో సాగి, సంక్రాంతి ముగింపు వేడుకలకు ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక శోభను చేకూర్చింది.



## అభిమానులమధ్య నాగ నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి: యర్రావారిపాలెం.

ప్రముఖ పారిశ్రామికవేత్త, సీనియర్ రాజకీయ నాయకుడు నాగ నిరంజన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు మధ్య బోడేవాండ్లపల్లి లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నిరంజన్ రెడ్డి అభిమానులు మాట్లాడుతూ.. నాగ నిరంజన్ రెడ్డి మంచి మనసున్న నాయకుడిగా, కష్టాల్లో ఉన్నవారికి భరోసాగా నిలిచే వ్యక్తిగా పేరుగాంచారని తెలిపారు. సమాజ సేవకు ఆయన చేస్తున్న కృషి అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆయన జన్మదిన వేడుకలు అభిమానులు మధ్య జరగడం ఆనందంగా ఉందని, నాగ నిరంజన్ రెడ్డి మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, కుమార్,బబ్లు భానుప్రకాష్ రెడ్డి, నాగార్జున రెడ్డి,భాస్కర్, మదన చిన్నపరెడ్డి అధికసంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.


## ఎస్పి సుబ్బరాయుడు అధ్వర్యంలో మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### - తిరుపతి ఎస్పి కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పోలీస్ అధికారులు

ప్రజాభూమిప్రతినిధి - తిరుపతిక్రైమ్

తిరువతి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు స్వయంగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల వివిధ ఫిర్యాదులను ఎస్పీ వ్యక్తిగతంగా విని, వాటిపై సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని స్పష్టంగా ఆదేశిస్తూ, వికలాంగులు, వృద్ధులు, మహిళల సమస్యలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 81 ఫిర్యాదులు స్వీకరించబడినవి వాటిని పరిష్కారం నిమిత్తం సంబంధిత శాఖాధికారులకు అప్పగించడం జరిగింది అని పిజిఆరచవతీతీచస్ లో పాల్గొన్న పోలీస్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి సుబ్బరాయుడు మాట్లాడుతూ తిరుపతి ఎస్పీ కార్యాలయం కి రాలేని ఫిర్యాదుదారులు వారికి అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదులు ఇవ్వచ్చని వాటిని కూడా పి జి ఆర్ ఎస్ అర్జీలుగా నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవిమనోహర్ ఆచారి, సంబంధిత సీఐలు నాయుడుపేట రూరల్ సిఐ సంగమేశ్వర రావు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.





## శ్రీ మృత్యుంజయ స్వామికి ప్రత్యేక పూజలు

ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ మృత్యుంజయ స్వామికి ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శాస్త్రోక్తంగా అభిషేకం, హారతులు, నైవేద్యాలను నిర్వహించారు. కార్యక్రమానికి భక్తులు, పుర ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు...



## ఫిబ్రవరి నెలలో శ్రీవారి ఆలయంలో విశేష పర్వదినాలు

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల

ఫిబ్రవరి నెలలో శ్రీవారి ఆలయంలో నిర్వహించే విశేష పర్వదినాల వివరాలు ఇలా ఉన్నాయి. ఫిబ్రవరి 1న శ్రీ రామకృష్ణ తీర్థ ముక్కోటి. మాఘ పౌర్ణమి గరుడ సేవ. ఫిబ్రవరి 3న తిరుమొళి శైయాళ్వార్ వర్ష తిరు నక్షత్రం. ఫిబ్రవరి 6న కూరత్తాళ్వార్ వర్ష తిరు నక్షత్రం. ఫిబ్రవరి 26న శ్రీవారి తెప్పోత్సవాలు ప్రారంభం. ఫిబ్రవరి 28న కుళశేఖరాళ్వార్ వర్ష తిరు నక్షత్రం.



## పెనుబర్తి గ్రామంలో 36 లక్షల రూపాయల వ్యయంతో ప్రభుత్వ విలేజ్ క్లినిక్ బిల్డింగ్ పనులకు శంకుస్థాపన



ప్రజాభూమి ప్రతినిధి - నెల్లూరు రూరల్

నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పెనుబర్తి గ్రామంలో 36 లక్షల రూపాయల వ్యయంతో ప్రభుత్వ విలేజ్ క్లినిక్ బిల్డింగ్ పనులకు శంకుస్థాపన చేసిన నెల్లూరు ఏఎంసీ చైర్మన్ మనుబోలు.శ్రీధర్ రెడ్డి, ఈ కార్యక్రమం లో పాల్గొన్న టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు మరియు యువనేత, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ఆశీస్సులతో శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో వందలకోట్ల రూపాయల నిధులతో అభివృద్ధిపనులు జరుగుతున్నాయి. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ మండలంలో 116 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశాం.టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాటకు కట్టుబడివుండే మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. ప్రజలకు ఏ సమస్య ఉన్నా తోడుగా, అండగా ఉంటాం. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అభివృద్ధి, సంక్షేమం రెండూ రెండు కళ్ళలా భావించి పనిచేస్తున్నాము. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారి సహాయ సహకారాలతో ఎన్నడూ లేని విధంగా రూరల్ శాసనసభ్యులు శ్రీధర్ రెడ్డి గారి సారధ్యంలో అభివృద్ధి జరుగుతుంది. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. పై కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, గుండ్లపాలెం పి.ఎ.సి.ఎస్. సొసైటీ చైర్మన్ పముజుల ప్రదీప్, జెడ్పి కోఆప్షన్ మెంబర్ అల్లాబక్షు, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పల్లంరెడ్డి రవీంద్రారెడ్డి, ఎన్.టి.ఎస్. డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు ఏలూరు శివయ్య నాయుడు, టిడిపి నాయకులు పల్లంరెడ్డి భాస్కర్ రెడ్డి, చిరమణ శ్రీనివాసులు రెడ్డి, కార్న పోలయ్య, జగబత్తిన ప్రసాద్, ప్రభాకర్, మారంరెడ్డి శేఖర్ రెడ్డి, తాంద్ర పెంచలయ్య, తాంద్ర నాగేంద్ర, పల్లంరెడ్డి సుమంత్ రెడ్డి, పల్లంరెడ్డి జస్వంత్ రెడ్డి, ముంగర విష్ణు కుమార్ యాదవ్, చిట్టి శ్రీనివాసులు రెడ్డి, తుమ్మతాట రవి, జాగాబత్తుల రవి, ధనుంజయ, జాగబత్తిన సుబ్రహ్మణ్యం, తాంద్ర నాగేంద్ర, పెంచలయ్య, చిట్టేటి రవీందర్ రెడ్డి, కేతు రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## టిటిడి ఎస్వీ విద్యాదానం ట్రస్ట్ పై టిటిడి ఈవో సమీక్ష

### - డిజిటలైజేషన్ దిశగా టిటిడి విద్యాసంస్థలు - విద్యార్థిని, విద్యార్థులకు అదనంగా 1080 మందికి హాస్టల్ సీట్లు


ప్రజాభూమిప్రతినిధి - తిరుమల (తిరుపతి)

టిటిడి ఎస్వీ విద్యాదానం ట్రస్ట్ పై టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ సమీక్ష నిర్వహించారు. టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, టిటిడి కళాశాలలు, పాఠశాలలలో ఆధునిక వసతులు, అదనపు వసతి, అదనపు తరగతి గదులు, మినీ సమావేశ మందిరం తదితర మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే మౌలిక సదుపాయాలపై టిటిడి పాలక మండలి సబ్ కమిటి 22 రెకమెండేషన్ లను ఇచ్చిందని, వాటిని అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. టిటిడి కళాశాలలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే విడుదలైన నిధులు మినహా మిగిలిన నిధుల అనుమతుల కోసం పాలక మండలి దృష్టికి తీసుకురావాలన్నారు. టిటిడి తాజా మౌలిక సదుపాయాల మూలంగా టిటిడి కళాశాలల్లో బాల బాలికలకు అదనంగా 1080 మందికి వసతి సౌకర్యం కల్పించే అవకాశం ఉంటుందన్నారు. టిటిడి విద్యా సంస్థలలో డిజిటలైజేషన్ , ఇంట్రాక్టివ్ ప్యానల్ బోర్డులు, కంప్యూటర్లు, ప్రింటర్స్, నెట్ వర్కింగ్ మెటిరియల్, సిసి కెమెరాలు, మొబైల్ మెడికల్ యూనిట్ , తరగతి గదులు, మరుగుదొడ్లు, భోజన శాల, వంట గదులు, వేడి నీరు, సివిల్ పనులు, తదితర అంశాలపై ఈవో సమీక్ష నిర్వహించారు. సదరు అంశాలపై టిటిడి జేఈవో, టిటిడి సీఈ ప్రత్యక్షంగా పర్యవేక్షించి నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, ఎఫ్ఏ అండ్ సీఏవో ఓ. బాలాజీ, సీఈ టి.వి. సత్యనారాయణ, డిఈవో వెంకట సునీలు తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## పాడి రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం- మాజీ ఎంపీపీ డి బిందుమాధవి

### - ఆర్ సి పురంలో పశు వైద్య శిబిరాలకు విశేష స్పందన.





ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రాపురం

గ్రామాలలోని పాడి రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎంపీపీ డి బిందు మాధవి, మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి అన్నారు. సోమవారం రామచంద్రపురం మండలంలోని నడవలూరు, అనుపల్లి గ్రామాలలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. కుప్పం బాదూరు, కమ్మపల్లి పశువైద్య శాలల పరిధిలో 300 పశువులకు సాధారణ వైద్య పరీక్షలు,. లేగ దూడలకు, మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులు తాపించారు. 175 పశు వులకు పిడుతుల నివారణ కోసం మందులు పిచికారీ చేశారు. 100 పశువులకు గర్భకోసవ్యాధులకు చికిత్స నిర్వహించినట్లు పశు వైద్యాధికారి డాక్టర్ జయకిషోర్ తెలిపారు. నడవలూరు, అనుపల్లి గ్రామాలలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరానికి రైతులు విశేషంగా పాల్గొని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ పశువైద్య శిబిరంలో ఎంఎసచవతీతీచంఈ డైరెక్టర్ చినబాబు, పశు వైద్య కళాశాల వైద్యాధికారి డాక్టర్ నాగాంజనేయులు, వనజ కుమారి, సురేంద్ర, గౌతమి పాడి రైతులు స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన పురందరదాసు ఆరాధనోత్సవాలు

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల

తిరుమలలో గత మూడురోజులుగా టిటిడి దాససాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న కన్నడ సంగీత పితామహుడు పురందరదాసు ఆరాధన మహోత్సవాలు సోమవారంనాడు ఆస్థాన మండపంలో ఘనంగా ముగిశాయి. దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు మాట్లాడుతూ, మానవ జీవన విధానంలో ఎదురయ్యే సమస్యలకు పూర్వజన్మ కర్మ ఫలమే కారణమన్నారు. దీని నుండి బయట పడటానికి మహాత్ములను సందర్శించి వారి మార్గదర్శకంలో భగవంతుడిని సేవించడం ద్వారా మోక్షం పొందవచ్చని వివరించారు. అదేవిధంగా తన జీవితకాలంలో 4.75 లక్షల సంకీర్తనలు రచించడం సాత్తు నారద స్వరూపులైన శ్రీ పురందరదాసుల వారికే సాధ్యమైందని తెలిపారు. పురందరదాసు కీర్తనలు యావత్తూ లోకోక్తులేనన్నారు. మానవాళికి పురందరదాసు జీవితసారమే ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వేలాది మంది భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.





ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 11
మంగళవారం 20 జనవరి 2025

# అన్ని డివిజన్లలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

## - మేయర్ రూప్ కుమార్ యాదవ్

ప్రజాభూమి ప్రతినిధి – నెల్లూరు టౌన్



నెల్లూరు జిల్లా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ప్రతి రోజూ ఫాగింగ్ ప్రక్రియను అమలు చేస్తూ..ఆయిల్ బాల్స్ పిచికారి డ్రైను కాలువల పూడికతీత తదితర కార్యక్రమాలతో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నామని మేయర్ రూప్ కుమార్ యాదవ్ తెలియజేశారు. కమిషనర్ వైఓ నందన్ నెల్లూరు నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో టిడిపి రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి నాయకులు కోటంరెడ్డి.గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పట్టణ పురపాలక శాఖ మంత్రి నారాయణ, రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు కోటంరెడ్డి.శ్రీధర్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి.ప్రభాకర్ రెడ్డిల ఆలోచనల మేరకు నగర వ్యాప్తంగా దోమల నివారణకు చేపట్టాల్సిన చర్యల పై అందరి అభిప్రాయాలను చర్చించి ప్రణాళికలను రూపొందించేందుకు సమావేశాన్ని నిర్వహించా మని తెలిపారు.



నగర వ్యాప్తంగా దోమల నివారణతో పాటు వీధి కుక్కల నియంత్రణ, రోడ్ల పై పశువుల సంచారం, ప్రజలను ఇబ్బంది పెట్టే కోతుల సంచారం అంశాల పై పటిష్టమైన కార్యాచరణను రూపొందించి స్థానిక కార్పొరేటర్ లను సమన్వయం చేసుకుంటూ అమలు చేయనున్నామని స్పష్టం చేశారు. టిడిపి రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి కోటంరెడ్డి.గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు లోకేష్ నారాయణ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు కోటంరెడ్డి.శ్రీధర్ రెడ్డి ల సహకారంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అత్యంత వేగవంతంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. దోమలతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతూ..రూరల్ కార్యాలయంలో నిర్వహించే ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రధాన సమస్యగా ఈ అంశాన్ని తెలియజేస్తున్నారని వివరించారు. నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో ప్రణాళిక బద్ధంగా దోమల నిర్మూలనకు చర్యలను అత్యంత వేగవంతంగా తీసుకునేలా అధికారులతో సమీక్షించమని తెలిపారు. స్థానిక సమస్యల పై కార్పొరేటర్లకు లేదా రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం వాట్సాప్ నెంబర్ కు సమాచారం అందిస్తే తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కమిషనర్ వై.ఓ.నందన్ మాట్లాడుతూ నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లను 9 జోన్లుగా విభజించి దోమల నిర్మూలనకు శానిటేషన్ సిబ్బంది ద్వారా ప్రత్యేక కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించేందుకు నిర్ణయించామని తెలిపారు. నూతనంగా కొనుగోలు చేసిన 50 ఫాగింగ్ మిషన్ లతోపాటు గతం నుంచి వినియోగిస్తున్న భారీ ఫాగింగ్ మిషన్లు కూడా ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి రోజు డివిజన్ల వారీగా క్షేత్రస్థాయిలో జరిపే డ్రైను కాలువలలో దోమల మందు పిచికారి, ఫాగింగ్ ప్రక్రియ పూర్తి వివరాలను కార్యాలయంలోని ఉన్నతాధికారులు తప్పనిసరిగా పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. అన్ని డివిజన్లలో క్రమం తప్పకుండా డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను చేపట్టాలని ఖాళీ స్థలాలలో చేరిన మురుగునీటిని యజమానులు తొలగించేలా..తడి పొడి వ్యర్థాలను విడివిడిగా సేకరించేలా సిబ్బందిని పర్యవేక్షిస్తామని కమిషనర్ వివరించారు. ఈ సమావేశంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, మలేరియా విభాగం డాక్టర్ జిజియా, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్మోహన్, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు...

# బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులుగా గణేష్ బాబు



### -ప్రధాన కార్యదర్శిగా సునీల్ దత్ - ఏకగ్రీవంగా జిల్లా కార్యవర్గం ఎన్నిక

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి

బీసీ ఉద్యోగుల ఫెడరేషన్ తిరుపతి జిల్లా నూతన అధ్యక్షులుగా ఎం.గణేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా కే.సునీల్ దత్, ట్రెజరర్ గా పి.విజయ్ కుమార్ లతో పాటు జిల్లా కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం తిరుపతిలోని ఒక ప్రైవేటు హోటల్లో బీసీ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్ట భాస్కర్, ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు కోటపాటి.హరిబాబు, గవ్వల ప్రసాద్ పరివేక్షించారు. ఈ నూతన కార్యవర్గం బీసీ ఉద్యోగుల హక్కుల సాధన కోసం వారి సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి పని చేస్తుందని రాష్ట్ర నేతలు పేర్కొన్నారు. జిల్లా బిసి ఉద్యోగుల ఫెడరేషన్ గౌరవాధ్యక్షులుగా డాక్టర్ ప్రొఫెసర్ వీరబ్రహ్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి.కిషోర్, జిల్లా ఉపాధ్యక్షులుగా కే.వాసుదేవయ్య, కే.గోవర్ధన్ యాదవ్, సీ.శ్రీహరి, వై. ముత్యాలయ్య, జే.వాసు, ఆర్ శ్రీనివాసలు. జాయింట్ సెక్రటరీలుగా జే.మోహన్, కే.మురళీధర్, ఆర్.రామ్మోహన్ ఆర్ సోమశేఖర్ ఏ.రమేష్ బాబు ఎం.శ్రీనివాసులు ఎం.రవీంద్ర, డి.కరుణ కుమార్, కే.నాగరాజు, హరికృష్ణ, వై.సెందిల్ కుమార్ లు. మహిళా సెక్రటరీలుగా ఈ.లత, కే.నాగలక్ష్మి, బి.జయలక్ష్మి, ఝాన్సీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మీడియాతో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.గణేష్ బాబు, కె.సునీల్ దత్ లు మాట్లాడుతూ..తిరుపతి జిల్లా ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి సారిగా బీసీ ఉద్యోగుల నూతన కార్యవర్గ సభ్యులుగా తమని ఎన్నుకోవడం పట్ల అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలు బీసీ ఉద్యోగులు ఎక్కడైనా ఎవరికైనా ఎలాంటి సమస్యలు ఉన్న వారి సమస్యల పరిష్కారం కోసం దృష్టి సారించడమే ప్రధాన లక్ష్యమని చెప్పారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలలో పనిచేసే బీసీ ఉద్యోగులందరూ ఐక్యంగా ఏకతాటి పై ఉంటే ఎలాంటి సమస్యలనైనా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో మండల కేంద్రాలలో పర్యటించి బిసి ఉద్యోగుల మండల నియోజకవర్గ కమిటీలను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. మనమంతా ఒక కార్యవర్గంగా ఏర్పడటం మిగిలిన ప్రభుత్వ ఉద్యోగుల కార్యవర్గాలకు కూడా ఒక ఆదర్శంగా నిలవాలని మన బీసీ ఉద్యోగుల ఫెడరేషన్ ఐక్యతే మన లక్ష్యంగా ముందుకు సాగుదాం అని పిలుపునిచ్చారు. జిల్లా బీసీ ఉద్యోగుల ఫెడరేషన్ నూతన కార్యవర్గానికి పలువురు అధికారులు, ఉద్యోగులు అభినందనలు తెలిపారు...

# కోటలో అభివృద్ధి పనులును పరుగులు పెట్టిస్తున్న జలీల్ భాయ్

ప్రజాభూమి ప్రతినిధి – కోట



నెల్లూరు జిల్లా కోట గ్రామ పంచాయతీ అభివృద్ధి పై టీడీపీ నేత జలీల్ అహ్మద్ ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులు పరుగులు పెట్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో కోట మండలం శ్యామసుందరపురం కాలనీలో ప్రజల కోరిక మేరకు రామాలయ స్థలానికి అంగన్వాడీ కేంద్రానికి గ్రావెల్ తోలించారు. కాలనీలోనీ కొందరు తమ వీధులలో సిమెంట్ రోడ్లు లేక వర్షాకాలంలో అనేక ఇబ్బందులుకు గురవుతున్నామని గ్రావెల్ ని తోలించి వీదులను మరమ్మతులు చేయాలని జలీల్ అహమ్మద్ ని కోరారు. వెంటనే స్పందించిన జలీల్ అహ్మద్ కొన్ని గంటల వ్యవధిలోనే రోడ్లకు గ్రావెల్ తోలించి మరమ్మతులు చేయించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జలీల్ అహ్మద్, గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం.సునీల్ కుమార్ సహకారంతో గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రజలకు ఎప్పుడు ఏ అవసరం ఇబ్బంది వచ్చినా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందుబాటులో ఉంటారని సమస్యలను వారికి తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా శ్యామసుందరపురం కాలనీ వాసులు మాట్లాడుతూ.. తమకు ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇస్తూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపిస్తున్న షేక్.జలీల్ అహ్మద్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ షేక్ షంషుద్దీన్, నాయకులు నందం మోహన్, మధు సురేష్, తదితరులు పాల్గొన్నారు...

# పోలేరమ్మ తిరునాళ్ళకు ముఖ్య అతిథిగా టీడీపీ నేత నెల్లూరు.మోహన్ రెడ్డి

### అమ్మవారికి హారతి సమర్పించి ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్న మోహన్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి – కోట



నెల్లూరు జిల్లా కోట మండలం కొత్తపాలెం పెద్ద హరిజనవాడలో అనాదిగా వస్తున్న సాంప్రదాయం మేరకు సంక్రాంతి సంబరాల్లో భాగంగా చివరి పండుగ అయిన ఏడాది పండుగ నాడు గ్రామ దేవత పోలేరమ్మకు విశిష్ట పూజలు నైవేద్యం సమర్పణలతో ఘనంగా గ్రామోత్సవం నిర్వహించబడుతుంది. అందులో భాగంగానే ఈ ఏడాది గ్రామ దేవత పోలేరమ్మకు విశిష్ట పూజలు మేళతాళాలతో నైవేద్య సమర్పణలతో అమ్మవారు విశిష్ట పూజలు అందుకున్నారు. అమ్మ వారికి ఘనంగా పూల అలంకరణలతో గ్రామోత్సవం నిర్వహించారు. అమ్మవారి గ్రామోత్సవానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశంపార్టీ నాయకులు నెల్లూరు.మోహన్ రెడ్డి విచ్చేసి కొబ్బరికాయ కొట్టి అమ్మవారికు హారతి సమర్పించి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నెల్లూరు.మోహన్ రెడ్డి మాట్లాడుతూ..కొత్తపాలెం గ్రామంలో అనాదిగా అనుమతిగా వస్తున్న క్రమంలో గత దశాబ్ద కాలం నుండి అమ్మ వారికి విశేషాలంకరణలతో జరిపిస్తున్నారు. గ్రామ ప్రజలను అమ్మవారు ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో మరింత దీవించి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కట్ట.శంకర్ రెడ్డి. శానంపూడి.గోపాల్ రెడ్డి, కందల.రాధాకృష్ణారెడ్డి, కనుమలు.చంద్రారెడ్డి, పెనుబోలు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# సీని హిరో మోహన బాబును కలిసిన పనబాక గంగ బాబు, డా.ఆర్.కన్నయ్య

ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేట



మోహన్ బాబు యూనివర్సిటీ చైర్మన్,మాజీ రాజ్యసభ సభ్యులు ప్రముఖ సినీ నటులు మంచు మోహన్ బాబు ను తెలుగుదేశం పార్టీ నాయకులు పనబాక గంగబాబు,యువ సెక్యూరిటీ సర్వీసెస్ ఎండి డాక్టర్ ఆర్. కన్నయ్య, యువ సెక్యూరిటీ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. యువరాజు మర్యాద పూర్వకంగా కలిశారు.సోమవారం మోహన్ బాబు యూని వర్సిటీలో ఆయనను వారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, సన్మానించి,సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోట ఆరోగ్య కేంద్రం సిబ్బంది పై దాడి

ప్రజాభూమి ప్రతినిధి – కోట



నెల్లూరు జిల్లా కోట మండలం కోట పట్టణ పరిధిలోని సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పై శనివారం అర్ధరాత్రి కోట మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన కొంత మంది ఆకతాయిల మద్యం సేవించి ఆసుపత్రి సిబ్బంది పై దాడి చేసిన సంగతి తెలిసిందే.. బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నెల్లూరు ఎస్పి అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు నిందితులను గూడూరు రూరల్ ఎస్సై కిషోర్ బాబు, కోట ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో కోట పట్టణంలోని బజారు వీధిలో వారిని నడిపిస్తూ తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా గూడూరు రూరల్ సీఐ కిషోర్ బాబు మాట్లాడుతూ..కోట పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం వచ్చిన వారు చికిత్స చేస్తున్న సమయంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది పై దాడి చేయడం జరిగిందని దాడికి పాల్పడిన ఏడు మందిలో ఇద్దరి పై గతంలో రౌడీషీట్లు ఉన్నాయని తెలిపారు. మిగిలిన వారి పై రౌడీ షీట్లు ఓపెన్ చేస్తామని ఆయన అన్నారు. వారిని రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎవరైనా దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు...

# గ్రామ స్థాయి సంస్థాగత నిర్మాణం మరియు రచ్చబండ కార్యక్రమమునకు అసెంబ్లీ స్థాయి అవగాహన సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి –వెంకటగిరి టౌన్

వెంకటగిరిలో జరగనున్న గ్రామ స్థాయి సంస్థాగత నిర్మాణం మరియు రచ్చబండ కార్యక్రమమునకు అసెంబ్లీ స్థాయి అవగాహన సమావేశంనకు ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్న మేడా రఘునాథ రెడ్డి , మద్దెల గురుమూర్తి , కాకాణి గోవర్ధన్ రెడ్డి. వైయస్సార్సిపి పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 24.01.2026 శనివారం ఉదయం 9:30 వెంకటగిరి లోని ఎన్ జే ఆర్ భవన్ నందు గ్రామ స్థాయి సంస్థాగత నిర్మాణం మరియు రచ్చబండ కార్యక్రమమునకు అసెంబ్లీ స్థాయి అవగాహన సమావేశం నిర్వహించబడును పై కార్యక్రమంకు ముఖ్యఅతిథిలుగా తిరుపతి జిల్లా అబ్జర్వర్ మేడా రఘునాథ రెడ్డి , తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి , నెల్లూరు జిల్లా వైఎసచవతీతీచర్సిపి అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి విచ్చేయనున్నారు కావున నియోజకవర్గంలో వెంకటగిరి మున్సిపాలిటీ, రూరల్ , డక్కిలి, బాలాయపల్లి , రాపూరు , కలువాయి , సైదాపురం మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని ర్యాలీని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాశీ.

# వైఎస్ఆర్సిపి కుటుంబాలను పరామర్శించిన.. నేదురుమల్లి

ప్రజాభూమి ప్రతినిధి– వెంకటగిరి టౌన్





వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఈరోజు వెంకటగిరి మండలం కలవలపూడి గ్రామ పంచాయతీలోని చిన్నప్పరెడ్డి గ్రాశీమ లోనివలువురి వైఎస్ఆ ర్సిపి కుటుంబాలను పరామర్శించారు. ఆ గ్రామానికి చెందిన నాయకులు శేఖర్ రెడ్డి తండ్రి కాపిరెడ్డి సుధాకర్ రెడ్డి , కాపీరెడ్డు ప్రవీణ్ తల్లి రవణమ్మ, తిరుమనాక రాజారెడ్డి సమీప బంధువులు సుధాకర్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డిలు, పాగాల జనార్ధన్ రెడ్డి తండ్రి వెంకటరెడ్డి, అదే గ్రామానికి చెందిన పగాల జయమ్మ, అంకం అంకమ్మలు ఇటీవల మృతి చెందడంపై వారి నివాసానికి వెళ్లి వారి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారియొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. వారి వెంట వెంకటగిరి రూరల్ మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# టిడిపి నాయకుని పై వైసిపి దాష్టీకం




ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి నందమూరి అభిమాన సంఘం రాష్ట్ర నాయకుడు వజ్రం.కిషోర్ పైన శ్రీకాళహస్తి గ్రామీణ మండలానికి చెందిన పెనుబాక గ్రామంలో వైసిపి నాయకుడు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎన్డీయే కూటమి ప్రభుత్వ పాలనలో దాడులు, దౌర్జన్యాలు జరగకుండా చూసేందుకు చంద్రబాబు నాయుడు ఎన్ని చర్యలు తీసుకున్నా.'రప్పా..రప్పా' నినాదంతో వైసిపి మూకలు రెచ్చిపోతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగించే అసాంఘిక శక్తులను కట్టడి చేయడానికి శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి చేస్తున్న కృషిని భగ్నం చేసి అరాచకాలు చేయాలని చూస్తున్న వైసిపి అల్లరి మూకల పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో చికిత్స పొందుతున్న వజ్రం కిషోర్ ను తెలుగుదేశం పార్టీ నాయకులు మిన్నల్.రవి, డా.యం. ఉమేష్ రావు, యం.సుబ్బయ్య, కోట.చంద్రశేఖర్, సంజాకుల మురళీకృష్ణ, ప్రభాకర్ తదితరులు కలిసి పరామర్శించారు...

# చిట్టేడులో ఘనంగా జనసేన నాయకుడు చంద్రగిరి మధు జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి – కోట

నెల్లూరు జిల్లా కోట మండలం చిట్టేడు గ్రామానికి చెందిన కోట మండలం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, చిట్టేడు పిఎసిఎస్ డైరెక్టర్ చంద్రగిరి.మధు జన్మదిన వేడుకలు చిట్టెడు గ్రామంలో జనసేన కార్యకర్తలు, స్నేహితులు నడుమ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో చంద్రగిరి.మధు కేక్ కట్ చేసి అందరికి స్వీట్లు పంచిపెట్టారు. పలువురు జనసైనికులు, జనసేన పార్టీ కార్యకర్తలు చంద్రగిరి.మధుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రగిరి మధు మాట్లాడుతూ..తనపై ప్రేమాభిమానాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు...



# నియోజకవర్గంలో మంత్రి కందుల దుర్గేష్ సుడిగాలి పర్యటన

- రహదారి నిర్మాణ పనుల పరిశీలన - నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని ఆదేశం
- గత పాలకుల నిర్లక్ష్యం వల్లే రోడ్లు ఈ దుస్థితిలో ఉన్నాయని మంత్రి దుర్గేష్ విమర్శ
- సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి బాటలు





ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ సోమవారం నిడదవోలు నియోజక వర్గంలో సుడిగాలి పర్యటన చేపట్టారు. నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను, ముఖ్యంగా రహదారి నిర్మాణాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా తాళ్లపాలెం గ్రామంలో పర్యటించిన మంత్రి, సింగవరం నుండి నందమూరు వరకు నాబార్డు నిధులతో చేపట్టిన 2.5 కి.మీల రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ.. 2019-24 మధ్యకాలంలో గత ప్రభుత్వం రహదారుల నిర్వహణను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. "గత ప్రభుత్వం కనీసం తట్టెడు మట్టి వేసిన పాపాన పోలేదు. ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని రీతిలో రోడ్లు అధ్వాన్నంగా మారాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల కష్టాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో రహదారుల నిర్మాణాన్ని చేపట్టాం" అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలను మంత్రి దుర్గేష్ వివరించారు. పల్లె పండుగ 1 మరియు 2 కార్యక్రమాల ద్వారా నియోజకవర్గంలో ఇప్పటికే 450 గ్రామీణ రహదారుల నిర్మాణం పూర్తి చేశామని స్పష్టం చేశారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మరో రూ.28 కోట్ల నిధులతో కొత్త రోడ్లకు అనుమతులు మంజూరయ్యాయి, వీటి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. కానూరు-ఉసులుమర్రు రోడ్డును పెరవలి-కాపవరం వరకు పొడిగించే యోచనలో ఉన్నామన్నారు. అలాగే చివటం-ఉండ్రాజవరం రహదారుల కోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆర్ అండ్ బీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిలతో చర్చించి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. నిడదవోలు నియోజకవర్గాన్ని 'గుంతలు లేని రహదారుల' ప్రాంతంగా మార్చడమే తమ లక్ష్యమని మంత్రి దుర్గేష్ పునరుద్ఘాటించారు. కేవలం ప్రధాన రహదారులే కాకుండా లింక్ రోడ్లు, పుంత రోడ్లు మరియు డ్రైనేజీల వ్యవస్థను కూడా మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు సంతృప్త స్థాయిలో అందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఈ పర్యటనలో స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగ్గిరెడ్డి వ్యాఖ్యలు రాజకీయ దోపిడీకి నిదర్శనం

## సంక్రాంతి సంబరాల విజయాన్ని తట్టుకోలేక ఆరోపణలు - కూటమి నేతల విమర్శ

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - నియోజకవర్గంలో ఇటీవల విజయవంతంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలు, ఆత్రేయపురం పడవ పందాలు ప్రజాదరణ పొందడంతో తట్టుకోలేక మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారని కూటమి నాయకులు తీవ్రంగా విమర్శించారు. దోపిడీకి పర్యాయపదంగా మారిన వ్యక్తి జగ్గిరెడ్డే" అని వ్యాఖ్యానిస్తూ, కలెక్షన్లు కమిషన్లపై మాట్లాడే నైతిక హక్కు ఆయనకు లేదని అన్నారు. నియోజకవర్గంలో కలెక్షన్లు, కమిషన్లకు 'కింగ్' ఎవరో ప్రజలను అడిగితేనే తెలుస్తుందని వారు వ్యాఖ్యానించారు. ఆత్రేయపురంలో పడవ పందాలు, నియోజకవర్గవ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా జరగడాన్ని జగ్గిరెడ్డి సహించలేక ఆరోపణలకు దిగుతున్నారని పేర్కొన్నారు. సంబరాలను ప్రోత్సహించే సంస్కృతి ఎమ్మెల్యే బండారు సత్యానందరావుదైతే, సంబరాలను అడ్డుకునే సంస్కృతి చిర్ల జగ్గిరెడ్డిదని విమర్శించారు. గతంలో రావులపాలెంలో సంక్రాంతి సంబరాలు జరగకుండా అడ్డుకున్నది ఎవరో ప్రజలకు బాగా తెలుసని వారు తెలిపారు. వాడపల్లి దేవస్థానానికి సంబంధించి చిన్న లోటుపాట్లను గోరంతను కొండంతలు చేసి చూపుతూ, గతంలో తాను చేసిన అవినీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దేవస్థానంలో పనిచేసే నిరుద్యోగులు కోట్లకు పడగలెత్తారని జగ్గిరెడ్డి చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించాలని, ఆ



వ్యక్తులు ఎవరో బహిరంగంగా వెల్లడించాలని కూటమి నేతలు డిమాండ్ చేశారు. జరిగిన ప్రతి సంఘటనకూ కూటమి ప్రభుత్వానిదే బాధ్యత అన్నట్టుగా బురద జల్లడమే ఆయన పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. రాజకీయ ప్రత్యర్థులపై ఆరోపణలు చేస్తూ, స్పందన వచ్చినప్పుడు "చెంచాలు" అంటూ అవమానించడం ఆయనకు అలవాటుగా మారిందని పేర్కొన్నారు. వైయస్సార్ పార్టీలో సజ్జల రామకృష్ణారెడ్డి ఎవరి చెంచానో ముందు స్పష్టం చేయాలని, అలాగే జగ్గిరెడ్డి ఎవరికి చెంచానో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తండ్రి వారసత్వంతో పదవులు పొంది, వారి పేరును కూడా చెడగొట్టే రీతిలో ప్రవర్తిస్తూ నియోజకవర్గానికి తలవంపులు తెస్తున్నారని కూటమి నాయకులు విమర్శించారు. రాజకీయాల్లో ఆరోపణలు చేయడమే కాకుండా ప్రత్యర్థులను గౌరవించడం కూడా ముందుగా నేర్చుకోవాలని వారు సూచించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల బాబ్జి, కొత్తపేట మండల ప్రెసిడెంట్ వీరేశ్, రావులపాలెం మండల ప్రెసిడెంట్ కొప్పిశెట్టి ప్రసాద్, సీనియర్ నాయకులు కంఠం శెట్టి శ్రీనివాస్, కాసా విద్యాసాగర్, బండారు వీరబాబు పాల్గొన్నారు.

## కాకినాడ పట్టణానికి ఆకర్షణీయమైన ముఖ ద్వారాలు ఏర్పాటు...

### కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

కాకినాడ నగరానికి మంచి ముఖద్వారం తీసుకొచ్చే దిశగా చర్యలు చేపడుతున్నామని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు.సోమవారం నగర పాలక సంస్థ అధికారులు, ఆర్అండ్బీ అధికారులతో కలిసి ఆయన కాకినాడ నగరంలోని ఇంద్రపాలెం లాకులు, ప్రతాప్నగర్ బ్రిడ్జి, అన్నమ్మఘాటి సెంటర్, చార్టీస్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ ప్రాంతాల్లో ఆకర్షణీయమైన ముఖద్వారాలు ఏర్పాటు చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేరుకు మాత్రమే కాకినాడ స్మార్ట్ సిటీగా ఉందని, స్మార్ట్ సిటికి తగిన విధంగా నగరం అభివృద్ధి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో గత పాలకుల కారణంగా కాకినాడ స్మార్ట్ సిటీ ప్రతిష్ట దిగజారిందని ఆరోపించారు. కాకినాడ నగరానికి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు చేపడతామని, స్మార్ట్ సిటీకి తగిన మౌలిక సదుపాయాలు, సుందరీకరణ పనులు చేపడతామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్కిటెక్ట్ చంద్రశేఖర్, నగర పాలక సంస్థ ఇన్?చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ, అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, డీసీపీ కృష్ణారావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, ఈఈ ఆదినారాయణ, టీడీపీ నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, ఏఎంసీ చైర్మన్ బచ్చు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశంలో నక్షత్రంలా మెరిసిన వ్యోమగామి జాహ్నవి

## స్వాగతం పలికిన రాయుడు శ్రీ రామచంద్రమూర్తి

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

భారత దేశం గర్వించ దగ్గ అతి పిన్న వయస్కురాలు ,వ్యోమగామి జాహ్నవి వారి భర్త సాఫ్ట్వేర్ అధినేత సతీష్ తో పాటు అమలాపురం లోని సూర్యనగర్కి విచ్చేసారు. ప్రముఖ విద్యావేత్త డాక్టర్ రాయుడు శ్రీ రామ చంద్ర మూర్తి ఆధ్వర్యంలో వారిని ఆహ్వానించి పలువురు సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాయుడు మాట్లా డుతూ అంతరిక్షం లోకి అడుగు పెడుతున్న తొలి భారతీయ మహిళ కావడం మన భారతీ యులకే గర్వ కారణం అని అన్నారు. అమెరికాకు చెందిన టైటాన్ స్పేస్ అనే అంతరిక్ష 7పరిశోధన సంస్థ టైటాన్ స్పేస్ మిషన్ కొరకు వ్యోమగామి గా ఎంపిక కావడం చాలా గొప్ప విషయం అని అన్నారు. చిన్నప్పుడు వాళ్ళ అమ్మమ్మ చెప్పే చందమామ కథలను నిజం చేస్తుంది జాహ్నవి.2029లో 5 గంటల పాటు అంతరిక్ష పరిశోధనలు మానవా ళికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. 2022 లో పోలాండ్ లో 3 సంవత్సరాలు శిక్షణ పొంది అనలాగ్ వ్యోమగామి గా పేరు తెచ్చుకున్నారు. ఇప్పటికే సెస్నా 171 స్కై హాక్ రాకెట్ నడిపి విజయం సాధించిందని కొనియాడారు. ఇప్పటికే ఆమె వ్యోమగామికి కావల్సిన అన్ని అత్యంత కఠిన పరీక్షల లో విజయం సాధించిన మన జాహ్నవిదే అని కొనియాడారు.ఇంటర్నేషనల్ రిగ్ మ్యాన్ విత్తనాల శ్రీనివాస్ మాట్లాడుతూ



స్పేస్ లో జరిగే పరిశోధనలు మానవాళి మనుగడకు బాగా ఉపయోగ పడాలని చెప్పారు. కరాటం ప్రవీణ్ మాట్లాడుతూ జాహ్నవి యువతకి స్ఫూర్తి అన్నారు. అండర్ వాటర్ రాకెట్ లాంచ్ , ఎయిర్ క్రాఫ్ట్ డ్రైవింగ్, జీరో గ్రావిటీ వంటి అనేక అంశాల్లో శిక్షణ పొంది 16 దేశాల వారికి మార్గదర్శి గా వ్యవహ రిస్తున్నారని తెలిపారు. కరాటం ప్రవీణ్,డా.రాయుడు మరియు పలువురు అభిమానులు సత్కరించారు.

### అమలాపురం - రావులపాలెం

# గ్రీన్ ఫీల్డ్ హైవే విస్తరణకు ముహూర్తం ఖరారు

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

భూసేకరణకు నోటిఫికేషన్ జారీ అయింది నూతన హైవే వస్తోంది ఇరుకు రోడ్లతో కష్టాలు తీరుతాయని ఎంతో మంది ఆనందోత్సవాలు వ్యక్తం చేస్తుండగా తమకున్న కొద్దిపాటి పొలాలు స్థలాలు ఇల్లు ఈ హైవేలో పోతున్నాయని బాధితులు ఆందోళన చెందుతున్నారు, డా.బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వాసులకు రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. జిల్లాలో ప్రధాన రహదారి అయిన అమలాపురం - రావులపాలెం ( ఎన్ హెచ్ 216 ఇ ) విస్తరణ పనుల కోసం తాజాగా భూసే కరణ నోటిఫికేషన్ను జారీ చేసింది.విస్తరణ వివరాలు ఈ ప్రాజెక్టులో భాగంగా అమలాపురం నుండి రావులపాలెం జంక్షన్ వరకు (కి.మీ 0.000 నుండి కి.మీ 31.600 వరకు) రోడ్డును విస్తరించనున్నారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ రహదారిని 2 లేన్ల పేవ్డ్ షోల్డర్స్ లేదా 4 లేన్లుగా అభివృద్ధి చేయడంతో పాటు, నిర్వహణ కోసం అవసరమైన భూమిని సేకరించనున్నారు.అభ్యంతరాలకు గడువు ఈ నోటిఫికేషన్పై అభ్యంతరాలు ఉన్న భూయజమానులు లేదా ఆసక్తి ఉన్న వ్యక్తులు స్పందించేందుకు అధికారులు గడువు విధించారు. గెజిట్ నోటిఫికేషన్ వెలువడిన తేదీ (డిసెంబర్ 31, 2025) నుండి 21 రోజుల్లోగా తమ అభ్యంతరాలను తెలియజేయాల్సి ఉంటుంది.ఎవరిని సంప్రదించాలి? అభ్యంత



రాలు ఉన్నవారు వాటినిలిఖితపూర్వకంగా తగిన ఆధారాలతో సహా డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ (కాంపిటెంట్ అథారిటీ) వారికి సమర్పించాలని ప్రకటనలో పేర్కొన్నారు. పేరూరు ఊరిలో నుండి అంటే వై జంక్షన్ నుంచి నాలుగు లైన్ల రోడ్డు ప్రారంభం అవుతోంది.పేరూరులో ఎకరా 15 సెంట్లు ఆరుగురు రైతుల వద్ద నుంచి భూసేకరణ చేస్తోంది.ఆ గ్రామంలో వున్న 65.4 సెంట్లు భూమి ప్రభుత్వ భూమిని హైవే కోసం తీసుకుంటుంది. 312-1 బొడ్డు కృష్ణ మూర్తి పొలం నుంచి ఆయన 17 సెంట్లు భూమితో హైవే ప్రారంభం అవుతోంది 317-2 సర్వే నెంబర్ లో నేదునూరి కస్తూరిబాయికి చెందిన, మోటూరి వరలక్ష్మి, పొనకల సత్యానందం కు చెందిన 36.3 సెంట్ల భూమి ఈ హైవే లోకి వస్తుంది ఇందుపల్లి గ్రామంలో హైవే 129 మంది రైతుల పొలం, ఇళ్ల మధ్య గుండా వెళ్ళిపోతుంది వరద ముంపు ప్రాంతంలో గ్రీన్ ఫీల్డ్ హైవే ఏమిటి.ఇందుపల్లి సర్పంచ్ చొల్లంగి శివాలినీ అప్పాజీ తీవ్ర అభ్యంతరం అమలాపురం రావులపాలెం మధ్య నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే గా చెబుతున్న జాతీయ రహదారి ప్రజామోదం కాదని ఇందుపల్లి సర్పంచ్ చల్లంగి శివాలీనీ అప్పాజీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారులు నిరంకుశంగా వ్యవహరిస్తూ ఎక్కడ భూసేకరణ చేస్తున్నారు ఇందుపల్లి పంచాయతీకి కనీస సమాచారం ఇవ్వటం లేదని ఇక్కడ భూములన్ని వరద ప్రభావిత ప్రాంతాల్లో భూములన్నారు, వర్షాకాలంలో నిలువెత్తు నీరుతో నిండిపోయే భూముల్లో జాతీయ రహదారి నిర్మాణం సముచితం కాదని ఈ వాస్తవాన్ని కాదని స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తో చర్చించకుండా ఏకపక్షంగా హైవే అధికారులు గ్రీన్ బిల్డ్ హైవే ఎలా నిర్మిస్తారని సర్పంచ్ శివాలనీ అప్పాజీ హైవే అధికారులు తీరును దుయ్య బట్టారు, సమస్యను అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగి ఎమ్మెల్యే ఆనందరావు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ల దృష్టికి తీసుకెళ్తున్నామని సర్పంచ్ అప్పాజీ శివాలినీ అప్పాజీ స్పష్టం చేశారు, హైవే కు తాము వ్యతిరేకం కాదని వరద పంపు ప్రాంతం మీదుగా హైవేను మళ్లించేందుకు హైవే అధికారులు తీసుకొని నిర్ణయాన్ని తప్పుపడు తున్నామనీ దీనిపై ప్రజా పోరాటం చేస్తామని ఇందుపల్లి సర్పంచ్ చొల్లంగి శివాలిని అప్పాజీ తెలిపారు,

## జిల్లా ఎస్పీని కలిసిన బీఎస్పీ పార్టీ నేతలు.

### ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో ముద్దాయిలను వెంటనే అరెస్టు చేయాలి. బి.ఎస్.పి డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ అధికారి వారిని కలిసిన బీఎస్పీ నేతలు ఇటీవల అంబేద్కర్ జిల్లా గత నెలలో రాజోలు లో మైనర్ బాలిక మృతి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినప్పటికీ ముద్దాయిలను ఇంకా అరెస్టు చేయకపోవడంపై జిల్లా ఎస్పీ ని కలిసి ముద్దాయిలను కఠినంగా శిక్షించాలని,బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలాగా సహకరించాలని పలు అంశాలపై ఎస్పీ కి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ గెడ్డం సంపత్ రావు రాష్ట్ర కార్యదర్శి బత్తుల లక్ష్మణరావు జిల్లా అధ్యక్షులు భూషి జాన్ మోషే, పట్నాల విజయ్ కుమార్ జిత్తుక సత్యనారాయణ కోణాల ప్రకాష్, కాంగ్రేగుల గంగరాజు, సాకా రాజారావు ,అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరిమోహన్ బాబు, వాకపల్లి హరీష్ కుమార్ ,ఆకుమర్తి భూషణం, జనీపేల్ల నాని తదితరులు పాల్గొన్నారు,

## రమణారావు అధ్వర్యంలో ముద్రగడను కలిసిన వైసీపీ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డా.బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గానికి చెందిన వైసీపీ నాయకులు సోమవారం ముద్రగడ పద్మనాభం ని మరియు ముద్రగడ గిరిబాబు ని మర్యాద పూర్వకంగా అయిన స్వగృహం నందు కలిసి ఘనంగా సన్మానించారు. అమలాపు రం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు కుంచే రమణారావు అధ్వర్యంలో వైసీపీ స్టేట్ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కుడుపూడి భరత్ భూషణ్,వేగిరాజు సాయిరాజు, తోట శ్రీను, బెజ వాడ సత్తిబాబు, భీమనపల్లి గ్రామ సర్పంచ్ పెయ్యిల రాజ్ కుమార్, ఉప్పలగుప్తం మండల వైసీపీ ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్, ఈదరపల్లి మాజీ సర్పంచ్ నక్క సంపత్ కుమార్, అల్లవరం మండల యువజన నాయకులు దేవరపల్లి నరేష్ మరియు నేరేడుమెల్లి శ్రీనివాసరావు, ఎం.వినోద్, పరమట రాజేష్,ముత్తాబత్తుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడను కలిసిన వైసీపీ నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి-కిర్లంపూడి

డా.బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గానికి చెందిన వైఎసచవతీచర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం వైఎసచవతీచర్ కాంగ్రెస్ పార్టీ పిఏసి సభ్యులు మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంని వారి తనయులు ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు ని మర్యాద పూర్వకంగా కిర్లంపూ డి లో స్వగృహం నందు కలిసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లోఅమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు కుంచే రమణారావు అధ్వర్యంలో వైసీపీ స్టేట్ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ కుడుపూడి భరత్ భూషణ్,వేగిరాజు సాయిరాజు, తోట శ్రీను, బెజవాడ సత్తిబాబు, భీమనపల్లి గ్రామ సర్పంచ్ పెయ్యిల రాజ్ కుమార్, ఉప్పలగుప్తం మండల వైసీపీ ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్, ఈదరపల్లి మాజీ సర్పంచ్ నక్క సంపత్ కుమార్, అల్లవరం మండల యువజన నాయకులు దేవరపల్లి నరేష్ నేరేడుమెల్లి శ్రీనివాసరావు, ఎం.వినోద్, పరమట రాజేష్,ముత్తాబత్తుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21 తేది న జడ్పీ సర్వసభ్య సమావేశం స్టాండింగ్ కమిటీ సమావేశాలు

### జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి.వి.ఎస్ లక్ష్మణ్ రావు వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

ఈనెల 21న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జడ్పీ సర్వసభ్య(బడ్జెట్) సమావేశం, స్టాండింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించనున్నట్లు జడ్పీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.వి.వి.ఎస్. లక్ష్మణరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఈనెల 21వ తేదీ ఉదయం 10.30 గంటల నుంచి మ.1.15 వరకు జడ్పీ సర్వసభ్య సమావేశం ( బడ్జెట్ ) జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా మధ్యాహ్నం 2.15 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఒకటి నుంచి ఏడో స్థాయి సంఘాల సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో జడ్పీ 2026-27 సం.బడ్జెట్ పై సమీక్ష,ఆయా శాఖలు అమలు చేయనున్న పథకాలపై సమీక్ష మరియు అధ్యక్షులచే ప్రతిపాదించు ఇతర అంశాలపై సమీక్షించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశాలకు అందరూ ప్రజాప్రతినిధులు(ఎక్స్ అఫిషియో సభ్యులు),గౌరవ సభ్యులు,గౌరవ శాశ్వత ఆహ్వానితులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని జిల్లాల ఆయా శాఖల అధికారులు,సంబంధిత సభ్యులంతా,తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.

ప్రజాభూమి



# పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

## ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై.మేఘా స్వరూప్ ఆదేశాలు

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం


గ్రీవెన్స్ ద్వారా అందిన అర్జీలు మళ్లీ రీ-ఓపెన్ కాకుండా ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సర్వే శాఖకు సంబంధించిన రీ-ఓపెన్ కేసులు అధికంగా ఉన్నాయని పేర్కొంటూ, వాటిని అత్యవసర ప్రాతిపదికన పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్‌తో పాటు ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరై, ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి, వాటిపై తక్షణ పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మేఘా స్వరూప్ మాట్లాడుతూ, అన్ని అర్జీలను నిర్ణీత గడువులో, ఎస్ఎల్ఏ పీరియడ్‌లోపే నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీ పరిష్కారం అనంతరం తప్పనిసరిగా ఎండార్స్మెంట్ జారీ చేయాలని, క్షేత్రస్థాయిలో జారీ చేసే ఎండార్స్మెంట్లు నాణ్యతతో ఉండేలా సంబంధిత హెచ్ఓడీలు పర్యవేక్షించాలని తెలిపారు. పీజీఆర్ఎస్‌లో మొత్తం 147 అర్జీలు దరఖాస్తులు వచ్చాయన్నారు. శాఖల వారీగా పరిశీలిస్తే రెవెన్యూ (రెవెన్యూ క్లినిక్-62), పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి (59), హోం శాఖ (9), వైద్య ఆరోగ్య శాఖ తదితర శాఖల (17), అర్జీలు నమోద య్యాయన్నారు. అదేవిధంగా రెవెన్యూ క్లినిక్‌లో స్వీకరించిన



అర్జీల్లో ప్రధానంగా రెవెన్యూ (62)లో భూ ఆక్రమణ ఫిర్యాదులో , రికార్డ్ ఆఫ్ రైట్స్ - ఆర్ ఓ ఆర్ (14), రీ సర్వే / ఎస్ ఎస్ ఎల్ ఆర్ (11), 22(ఏ) జాబితా నుండి తొలగింపు అభ్యర్థనలు (8), రీ సర్వే సంబంధిత ఫిర్యాదులు (6), అసైన్‌మెంట్లు, జనరల్ సర్వే, మీ సేవ, ఎన్‌క్రోచ్‌మెంట్లు, దేవాదాయ--చౌల్ట్రీ పరిపాలన, ఎఫ్‌లైన్ (సరిహద్దు నిర్ధారణ) తదితర అంశాలకు చెందిన 23 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి కె భాస్కర్ రెడ్డి, ఎస్డీసీ వి. భాగ్యవతి, డీఎస్పీ భవ్య కిషోర్, డి ఎల్ డి వో పి వీణా దేవి, ఏ స్లివా రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీలను సత్కరించిన జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి

-మర్యాదపూర్వకంగా కలిసిన కర్రి గోవింద కృష్ణారెడ్డి, బొక్కా నందిని శివ కళ్యాణి.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గానికి చెందిన కర్రి వెంకట గోవింద కృష్ణారెడ్డి, బొక్కా నందిని శివ కళ్యాణిలు రాష్ట్ర లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీలుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు రావులపాలెం లోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం జగ్గిరెడ్డి నూతనంగా నియమితులైన లీగల్ సెల్ జాయింట్ సెక్రెటరీలకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి లీగల్ సెల్ కీలక పాత్ర పోషిస్తుం దని, రాష్ట్ర స్థాయిలో పార్టీకి న్యాయపరమైన బలం చేకూర్చే బాధ్యతను నూతన జాయింట్ సెక్రెటరీలు సమర్థవంతంగా నిర్వహిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జడ్పీ ఉన్నత పాఠశాల మరమ్మతులకు సొంత ఖర్చులతో చర్యలు చేపట్టిన వైఎస్ ఎంపీపీ దొంతు మంగేశ్వర రావు



ప్రజాభూమి ప్రతినిధి-ఎటపాక

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఉప ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మరో అడుగు ముందుకు వేశారు. మండలంలోని గౌరీదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపారు. పాఠశాల భవనాలు మరమ్మతులు సహా, ఇతరాలు వాటికి సొంత ఖర్చులతో సోమవారం సామగ్రి తరలించారు. మండల పరిషత్ జూనియర్ ఇంజనీర్ రామయ్య పాఠశాలను ఎంపీపీ తో పాటు పరిశీలించారు. ఈ సందర్భంగా మంగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్వాకం వల్ల పాఠశాలలో కనీస వసతులు కరవయ్యాయన్నారు, నాడు నేడు పథకం నామ మాత్రంగా అమలు చేశారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా గౌరీదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. పాఠశాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పనులు త్వరిత గతిని పూర్తి చేయాలని గుత్తేదారు సురేష్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివకనకరాజు, ఉప సర్పంచ్ మడకం నరసింహారావు, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు అమవరపు రాము, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ లో వచ్చిన వెబ్ లింక్‌లను క్లిక్ చేయొద్దు

ఎటపాక సీఐ కన్నప్ప రాజు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి




ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

రోజు రోజుకు పెరిగి పోతున్న సైబర్ నేరాలపై ప్రజలు యువత అప్రమత్తంగా ఉండాలని, సెల్ ఫోన్ లో అపరిచిత వ్యక్తులకు సమాచారం ఇవ్వద్దని, ఫోన్ లో వచ్చినటువంటి వెబ్ లింక్ లను క్లిక్ చేయవద్దని, సిఐ కన్నప్పరాజు అన్నారు. సోమవారం విఆర్ పురం వద్ద సంత జరుగుతున్న ప్రదేశంలో సీఐ సర్ కన్నప్ప రాజు తమ పోలీసు సిబ్బందితో సైబర్ నేరాలపై ఆయన ప్రజలకు అవగగన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్ లైన్ గేమ్ లకు బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని, మోసగాళ్ల బారిన పడకుండా ఆధార్ బ్యాంక్ ఎకౌంట్ వివరాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, సిఐ కన్నప్పరాజు వివరించారు. తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభ ఆశ జూపే వారి వివరాలను పోలిసులకు తెలిజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ పురం ఇన్చార్జి ఎసచవతీతీచ రామకృష్ణ పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో రాయల్స్ టీం గెలుపు

-టీం కెప్టెన్ పసుపులేటి గణేష్



ప్రజాభూమి ప్రతినిధి-వేంపల్లె

సంక్రాంతి సంబరాల్లో భాగంగా వేంపల్లె ప్రీమియర్ లీగ్ సీజన్-5 ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో స్థానిక గాజులపేట ప్రాంతానికి చెందిన రాయల్స్ టీం గెలుపొందినట్లు ఆ టీం కెప్టెన్ పసుపులేటి గణేష్ వెల్లడించారు. సోమవారం హోరాహోరీగా సాగిన ఈ పోటిల్లో రాయల్స్ టీం, ప్రత్యర్థి టీంపై 19 పరుగుల తేడాతో గెలుపొంది సత్తాచాటింది. కెప్టెన్ పసుపులేటి గణేష్ తో పాటు టీం సభ్యులు సాయికుమార్, శివ, అరుణ్, రామయ్య, వినోద్ లను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గాజులపేట గ్రామ పెద్దలు పసుపులేటి బాబు, జయరాములు, నారాయణ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వరుపుల తమ్మయ్య బాబు కౌశ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన

# ప్రతిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ప్రత్తిపాడు నియోజకవర్గ మాజీ జనసేన ఇన్చార్జ్ వరుకుల తమ్మయ్య బాబు ఇటీవల గుండెపోటుతో మరణించగా ఆయన పెద్దకర్మ ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ తమ్మయ్య బాబు ఎంతో మంచి వ్యక్తిని ప్రజలతో ఆయన మమేకమై ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండేవారిని 2024 ఎన్నికలలో తనకు ఎంతో సహాయ సహకారాలు అందించాలని ప్రజల గుండెల్లో తమ్మయ్య బాబు చిరకాలం నిలిచి ఉంటారని ఆమె అన్నారు.



తొలిత ఆమె లింగంపర్తి లోని తమ్మయ్య బాబు స్వగృహానికి చేరుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తనను నమ్ముకున్న వారి కోసం నిలబడే మంచి మనిషి అని ఆయన్ని కోల్పోవడం చాలా విచారణ దగ్గర విషయం అన్నారు. అనంతరం లింగంపర్తి సెంటర్లో ఏర్పాటు చేసిన వరుపుల తమ్మయ్య బాబు కౌస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే సత్య ప్రభ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా డిసిసిబి అధ్యక్షుడు తుమ్మల బాబు ఎమ్మెల్సీ అనంత బాబు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఏలేశ్వరం మండల టిడిపి అధ్యక్షులు జ్యోతుల పెద్దబాబు ఏలేశ్వరం పట్టణ కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపాలకృష్ణ మూదీ నారాయణ స్వామి లింగంపర్తి కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్ ఏలేశ్వరం కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు సూతి బూరయ్య ప్రత్తిపాడు నియోజవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన జనసేన నాయకులు , కార్యకర్తలు , అభిమానులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## అంతిర్వేది లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ ఉత్సవ కమిటీ ప్రమాణస్వీకారానికి హాజరైన ఎంపీ హరీష్ బాలయోగి



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం అంతర్వేదిలో జరిగిన లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణ ఉత్సవ కమిటీ ప్రమాణస్వీకారానికి అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి, స్థానిక ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ , ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, బీజేపీ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ లు కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ హరీష్ మాట్లాడుతూ ఉత్సవ కమిటీ ఛైర్మెన్ గా ప్రమాణస్వీకారం చేసిన దెందుకూరి రమేష్ (రాంబాబు రాజు) కు మరియు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జరగబోయే స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు కృషి చేయాలని కమిటీకి ఎంపీ హరీష్ బాలయోగి సూచించారు.



# ఘనంగా ప్రజాకవి యోగివేమన జయంతి వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

తన రచనల ద్వారా సమాజాన్ని చైతన్యపరిచిన అభ్యుదయ వాది, ప్రజాకవి, సంఘసంస్కర్త వేమన తెలుగు ప్రజల మనసుల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచే ఉంటారని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ పేర్కొన్నారు. సోమవారం ప్రజాకవి యోగివేమన జయంతిని పురస్కరించుకుని జిల్లా యువజన సర్వీసుల శాఖ సెట్రాజ్ ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్, వెంకటరావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి తదితరులు వేమన చిత్ర పటానికి పూలమాలలు అలంకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవులను సన్మార్గంలో నడిచేందుకు వేమన రచించిన పద్యాలు ఎంతగానో దోహదపడతాయన్నారు.



వేమన పద్యాలు తెలుగు సాహిత్య లోకంలో సరికొత్త వరవడిన తీసుకువచ్చాయన్నారు. తన రచనా నైపుణ్యంతో సమాజాన్ని చైతన్య పరిచిన అభ్యుదయవాది, ప్రజాకవి, సంఘసంస్కర్త వేమన తెలుగు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటారన్నారు. మత విశ్వాసాలు, మూఢ నమ్మకాలను నిరసిస్తూ సమానత్వం, నైతిక, మానవత్వ విలువలను తన పద్య రచనల ద్వారా ఎలుగెత్తి చాటిన మహనీయుడు యోగివేమన అని ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెట్రాజ్ సీఈవో కెవిస్వీ.కాశీ విశ్వేశ్వర రావు, కలెక్టరేట్ ఏవో ఎస్. రామ్మోహన్ రావు, సెట్రాజ్ సిబ్బంది గౌతమ్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలిచ్చేలా ఎన్నార్టీలు ఎదగాలి

- రూ. 50 కోట్లతో ఏపీ ఎన్నార్టీ కార్పస్ ఫండ్
- విదేశీ విద్య కోసం ప్రభుత్వ గ్యారెంటీ తో రుణాలు
- జ్యూరిచ్ తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- 20 దేశాల నుంచి కుటుంబాలతో డయాస్పోరాకు హాజరైన తెలుగు ప్రజలు
- తెలుగు కుటుంబాలను ఆత్మీయంగా పలకరించిన సీఎం చంద్రబాబు

జ్యూరిచ్

తెలుగు జాతి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినప్పుడే తనకు సంతృప్తిగా ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. వివిధ దేశాల్లో స్థిరపడ్డ తెలుగు ప్రజలు ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి చేరాలని సీఎం ఆకాంక్షించారు. వినూత్న రీతిలో ఆలోచన చేస్తే... ఉద్యోగాలు చేసే ఎన్నార్టీలు పారిశ్రామిక వేత్తలుగా మారడం పెద్ద కష్టం కాదని అభిప్రాయ పడ్డారు. దావోస్ తొలి రోజు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జ్యూరిచ్ లో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."దావోస్ కు నేను తొలిసారి వచ్చినప్పుడు భారతీయులు తక్కువగా ఉన్నారు... తెలుగు వాళ్లు అసలు లేరు. ప్రస్తుతం ఉన్నది విజయవాడలోనా.. తిరుపతిలోనా అనేలా జ్యూరిచ్ లో పరిస్థితి ఉంది. 20 దేశాల నుంచి తెలుగు వారు ఈ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉంది. 195 దేశాల్లో తెలుగు వారు ఉన్నారు...148 దేశాల్లో ఎన్నార్టీ వ్యవస్థను ఏర్పాటు చేశాం. విదేశాల్లో ఉన్నా తెలుగు సంప్రదాయాలను పాటిస్తూ సంక్రాంతి పండుగ జరుపుకున్నారు. విజన్ 2020, ఐటీ గురించి నేను మాట్లాడిన రోజుల్లో అందరూ విమర్శించారు. కానీ నేను ఆనాడు తీసుకున్న నిర్ణయం వల్ల 195 దేశాలకు తెలుగు వారు వెళ్లడానికి అవకాశం కల్పించింది. తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలను ప్రారంభించడం గర్వకారణం. 2047కు భారత దేశం ప్రపంచంలో నెంబర్ ఎకానమీ దేశంగా అవతరిస్తుంది. భారత దేశానికి అత్యంత బలమైన నాయకత్వం నరేంద్ర మోదీ రూపంలో ఉంది. ఉన్నత విద్యను అభ్యసించిన వారిని... యువకులను పార్టీలో, ప్రభుత్వంలో ప్రోత్సహిస్తున్నాం. అందుకే లోకేష్, రామ్మోహన్ నాయుడు, టీజీ భరత్ వంటి వారికి పదవులు దక్కాయి. రామ్మోహన్ నాయుడు కేంద్రంలో యువ కెబినెట్ మంత్రి."అని ముఖ్యమంత్రి అన్నారు.

**ఎన్నికల్లో ఎన్నార్టీల సహకారం మరవలేం.**

"సవాళ్లను ఎదుర్కోవాలి... ఇబ్బందులను అధిగమించాలి... దీన్ని యువత అందిపుచ్చుకోవాలి. పదవులు వస్తే గ్లామరే కాదు... రాళ్లు కూడా పడతాయి. వీటిని ఎదుర్కొనడం యువత అలవరచుకోవాలి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్నార్టీలు అద్భుతంగా పని చేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని పవన్ కళ్యాణ్ సహకరించారు, బీజేపీ కలిసి వచ్చింది. రాష్ట్రానికి పూర్వ వైభవం తేవాలి... సహకరించమని ఎన్నార్టీలను కోరితే క్షణం కూడా ఆలోచన చేయకుండా తరలి వచ్చారు... కూటమి కోసం పని చేశారు. రాష్ట్రంలోని నేతలు, కార్యకర్తలతో సమానంగా కొందరు ఎన్నార్టీలు కూడా కేసులు పెట్టించుకున్నారు. ప్రజల ఆశీస్సులు, మీ సహకారంతో 93 స్ట్రైక్ రేట్ తో అద్భుత విజయం సాధించాం. విధ్వంసమైన రాష్ట్రాన్ని తిరిగి పునర్ నిర్మించడం సాధ్యమా...? అని అందరూ ఆందోళ చెందారు. కానీ 18 నెలల కాలంలో బ్రాండ్ పునరుద్దరించాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో పని చేస్తున్నాం. అభివృద్ధి విషయంలో మంత్రులు, నేను పోటీ పడ్డాం. పెద్ద ఎత్తున పెట్టుబడులు సాధించాం. దేశంలో వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయి. అలాగే దేశానికి వచ్చిన అతి పెద్ద పెట్టుబడి గూగుల్ రూపంలో ఏపీకే వచ్చింది. ఆర్సెల్లార్ మిట్టల్ రూ. 1 లక్ష కోట్ల పెట్టుబడితో ఉక్కు పరిశ్రమ స్థాపిస్తున్నారు. కాకినాడలో గ్రీన్ అమోనియ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశాను. ఏఎం గ్రీన్ సంస్థ 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. తక్కువ ఖర్చుతో కరెంట్ ఉత్పత్తి చేసేలా పరిశ్రమలు స్థాపిస్తున్నాం. అలాగే తక్కువ ఖర్చుతో విద్యుత్ కొనుగోళ్లు చేపడుతున్నాం. విద్యుత్ విషయంలో సంస్కరణలు చేపట్టడం వల్ల డేటా సెంటర్లు రాష్ట్రానికి వస్తున్నాయి. మొత్తంగా రూ. 22 లక్షల కోట్ల పెట్టుబడులపై కసరత్తు చేస్తున్నాం. ఇది సాకారమైతే 20 లక్షల ఉద్యోగాలు కల్పించగలం. రాష్ట్రంలోని మారుమూల గ్రామాల నుంచి వచ్చి విదేశాల్లో స్థిరపడ్డారు... మీ ఊళ్లల్లో ఉన్న వారిని అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా చేసి అభివృద్ధి చేస్తున్నాం. యూరప్ లో లిచెన్ స్టైన్ చాలా చిన్న దేశం. టెక్నాలజీని అందిపుచ్చుకోవడం వల్లే లిచెన్ స్టైన్ సంపన్న దేశంగా ఎదిగింది. అందుకే క్వాంటం, ఏఐ, స్పేస్, డ్రోన్ టెక్నాలజీ అందిపుచ్చుకుంటున్నాం. డ్రోన్ల ద్వారా ప్రజలకు, వ్యవసాయ, వైద్య రంగాలకు సేవలు అందించేలా చూస్తాం. డ్రోన్ ఆపరేషన్లకు పర్మిషన్లు ఇచ్చే బాధ్యతను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తీసుకోవాలని కోరుతున్నాను. ఎలక్ట్రానిక్స్, హెల్త్ డివైసెస్, ఫార్మా రంగాల అభివృద్ధిపై రాష్ట్రం దృష్టి సారించింది. సంజీవని ప్రాజెక్టు ద్వారా ప్రజారోగ్యం మెరుగయ్యేలా చర్యలు చేపడుతున్నాం. ప్రకృతి సేద్యం ద్వారా నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. నీటి భద్రతకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం ఏపీ రిజర్వాయర్లలో 958 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ఏఐకు చిరునామాగా భారతీయులు, తెలుగు వాళ్లే ఉన్నారు. దీన్ని అందిపుచ్చుకుని మరింత అభివృద్ధి సాధించాలి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఒకరు ఉద్యోగం... మరొకరు వ్యాపారం**

"జన్మభూమిని మరిచిపోతే చరిత్రహీనులవుతారు. అలాగే ఖర్మ భూమికి సేవలు అందించాలి. విదేశాల్లో ఉద్యోగాల కోసం వచ్చే వాళ్లు అక్కడి స్థానిక పరిస్థితులతో కలిసిపోవాలి. ఏ ప్రాంతంలో ఉంటే.. ఆ ప్రాంతంలోని స్థానికులతో మమేకం కావడమనేది తెలుగు వారి ప్రత్యేకత. ఉద్యోగాలు చేసే వాళ్లుగా కాదు, ఉద్యోగాలు ఇచ్చే వాళ్లుగా తెలుగు జాతి ఎదగాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెట్టాం. స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహిస్తాం. ఒన్ ఫ్యామ్లీ-ఒన్ ఎంటర్ ప్రెన్యూయర్ అనేది ప్రభుత్వ విధానం. విదేశాల్లో స్థిరపడ్డ తెలుగు వాళ్లల్లో భార్య-భర్త ఇద్దరూ ఉద్యోగాలు చేస్తుంటే... ఒకరు ఉద్యోగం చేయండి... మరొకరు వ్యాపారం చేయండి. ఏపీలో వ్యాపారాలకు, పరిశ్రమలకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వ్యాపార, వాణిజ్య రంగంలోకి రావాలనుకున్న ఎన్నార్టీలకు సహకరిస్తాం. విదేశాల్లోను వ్యాపారాలు చేసుకుంటామంటే చేయండి.. ఏపీలో పెట్టుబడులు పెడతామన్నా స్వాగతిస్తాం. ఎన్నార్టీలను పారిశ్రామిక వేత్తలుగా చేయడానికి ప్రభుత్వం వైపు నుంచి సహకారం అందిస్తూ రూ. 50 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నాం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ నుంచి ప్రభుత్వం తరపున సహకరిస్తాం.. గైడ్ చేస్తాం. కొంచెం కొత్త తరహాలో ఆలోచన చేస్తే పారిశ్రామిక వేత్తలుగా రాణించగలరు. వివిధ దేశాల్లో ఉన్న తెలుగు వారిని కో-ఆర్డినేట్ చేసి.. వారిని అభివృద్ధి చేసేలా... పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేలా లోకేష్, రామ్మోహన్ నాయుడు, టీజీ భరత్ వంటి వారు బాధ్యత తీసుకోవాలి.